అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 5-6-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 155 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు | వెల : 6.50



హస్తానికి అధికారమిస్తే
ఆగమవుతాం

వస్తే.." రైతు బంధుకు రాం రాం.. దళిత బంధుకు జై భీమ్" అంటుంది

- మరోసారి కిసాన్ సర్కార్ రావాలని అందరి ఆకాంక్ష : ముఖ్యమంత్రి కేసీఆర్
- నిర్మల్ జిల్లాకు నిధుల కేటాయింపు

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే" రైతు బంధుకు రాం రాం.. దళిత బంధుకు జై భీమ్" అంటుందని ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ఆరోపించారు. అధికారం కోసం హస్తం నాయకులు కాసుకొని కూర్చున్నారని, వాళ్లకు అప్పజేప్తే ఆగమవుతామని వ్యాఖ్యానించారు. ధరణిని బంగాళాఖాతంలో కలపాలంటున్న వారినే బంగాళాఖాతంలోకి విసిరేయాలన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన సీఎం కేసీఆర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంతో పాటు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం రూ. కోట్లాది నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం పట్టణానికి సమీపంలోని ఎల్లపెల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాకు వరాలు కురిపించారు. ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.10లక్షలతో పాటు మున్సిపాల్టీలకు రూ.25 కోట్ల చొప్పున, మండల కేంద్రాలకు రూ.20 లక్షల చొప్పున మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే పంటికి అందకుండా మింగేస్తుందని వ్యాఖ్యానించారు. కులాలు, మతాలు అనే తేడా లేకుండా అందరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. రైతు బంధు బ్యాంకులకు వెళ్లగానే వెంటనే వస్తుందని, దరఖాస్తు లేకుండానే బీమా చెక్కు వస్తుందని తెలిపారు. వడ్ల డబ్బులు బ్యాంకులో వేస్తున్నామని తెలిపారు. ధరణిని తీసేస్తే ఇవన్నీ జరుగుతాయా అని ప్రశ్నించారు. ధరణిని చూసి మహారాష్ట్ర వాసులు ఆశ్చర్యపోతున్నారని, మరో సారి కిసాన్ సర్కార్ రావాలని అందరూ కోరుకుంటున్నారని స్పష్టంచేశారు. మరోసారి అధికారంలోకి వస్తే తాలుకాల వారీగా ఫూడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెడతామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం 27, 28 ప్యాకేజీ పనులు త్వరగా పూర్తి చేస్తామని, లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఒకప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలుషిత నీటి కారణంగా రోగాలతో సతమతమయ్యేదని, మిషన్ భగీరథ నీళ్లు రావటంతో రోగాలు లేకుండా పోయాయన్నారు. బాసర క్షేత్రాన్ని కొద్ది రోజుల్లోనే అద్భుత ఆలయంగా నిర్మిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తామని తెలిపారు. గూడేలు, తండాల్లో 'మావనాటే మావరాజ్' పాలన జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్సీ దండే విఠల్, జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, జోగురామన్న, రాథోడ్ బాపురావ్, రేఖనాయక్, దివాకర్‌రావు, దుర్గ చిన్నయ్య ఆత్రం సక్కు తదితరులు పాల్గొన్నారు.

కాగ్ అక్షింతలు వేసినా..
మారని కేంద్రం

మోడీ సర్కార్ వాదనలకు విరుద్ధంగా గతేడాది నివేదిక

- ట్రాక్‌ల నిర్వహణ, బడ్జెట్ కేటాయింపులు, వ్యయం, పోస్టుల ఖాళీలపై కేంద్రానిది తీవ్ర నిర్లక్ష్యం



ఒడిశా బాలసోర్ రైలు ప్రమాదంలో భారీ ప్రాణ నష్టం సంభవించింది. అయితే దీనికి బాధ్యులెవరు? రైల్వేపై కాగ్ తన రిపోర్టులో లోపాలు ప్రస్తావించినా.. మోడీ ప్రభుత్వం మాత్రం గుణపాఠంగా తీసుకోలేదు. దాని వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్పష్టమవుతున్నది. ఇప్పటికీ తమ వారు బతికే ఉన్నారో లేక చనిపోయారో తెలియని ప్రయాణీకుల కుటుంబాల రోదనలు ఒడిశాలోని ఆస్పత్రుల ముందు మిన్నంటుతున్నాయి. కానీ మోడీ ప్రభుత్వం మాత్రం ఈ ప్రమాదాలకు కారణమైన వ్యవస్థాగత లోపాలను గుర్తించకుండా ఉద్యోగుల వ్యక్తిగత చర్యలనే కారణంగా చూపే ప్రయత్నం చేస్తున్నది. ఈ ప్రమాదాలను నివారించే చర్యల గురించి కేంద్రం శ్రద్ధ తీసుకోవటం లేదని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి.



న్యూఢిల్లీ : ఒడిశా రైలు ప్రమాద ఘటన దేశాన్ని తీవ్రంగా కలచి వేసింది. ప్రపంచ దేశాధినేతల నుంచి సైతం విచారం వ్యక్తమైంది. అయితే ఈ ప్రమాదం విషయంలో మోడీ సర్కారు తీరు విమర్శల పాలవుతున్నది. రైల్వేలలో ...2లో

సీబీఐ విచారణకు రైల్వేబోర్డు సిఫారసు

- కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన

2లో..

గుట్టలుగా.. గుర్తుపట్టని విధంగా

- మార్చురీల వద్దే భారీగా మృతదేహాలు

2లో..



రాజద్రోహ చట్టం సమర్థనీయం కాదు



ఈ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలి

- లా కమిషన్ సిఫారసులు ఆక్షేపణీయం
- ప్రజాస్వామ్యానికి ఇదో గొడ్డలిపెట్టు
- ఒడిశా రైలు ప్రమాదానికి మోడీదే నైతిక బాధ్యత : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ఇప్పటికైనా రైల్వే ప్రయివేటీకరణ ఆపాలి: సీపీఐ(ఎం) నేత పి. సుదర్శన్

వివరాలు 5లో..

శాంతి భద్రతల రక్షణలో తెలంగాణ టాప్

- హోం మంత్రి మహమూద్ అలీ, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- ట్యాంక్‌బండ్‌పై పోలీస్ శాఖ సురక్ష దినోత్సవ వేడుకలు
- పోలీసు వాహనాల భారీ ర్యాలీ
- అంబేద్కర్ విగ్రహ ఆవరణలో పోలీస్ విభాగాల స్టాళ్ల ప్రదర్శన

వివరాలు 5లో..



పర్యావరణహితంలో మనమే నెం1

- సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్(సీఎస్ఈ) నివేదికలో మొదటి స్థానంలో తెలంగాణ
- ప్రభుత్వ సమగ్ర, సమతుల్య పర్యావరణ విధానాలకు దక్కిన గుర్తింపు : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచింది. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్న వేళ మరో అరుదైన ఘనతను దక్కించుకుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ సంస్థ సెంటర్ ఫర్ సైన్స్ ...5లో

తెలంగాణలోనూ బీజేపీని తుడిచిపెట్టేస్తాం

- కర్నాటక తరహాలోనే రిజల్ట్స్ ఖాయం : రాహుల్ గాంధీ



న్యూయార్క్: కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తమ పార్టీ ఇతర రాష్ట్రాల్లోనూ ఆ పరంపరను కొనసాగిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ సహా అనేక రాష్ట్రాల్లోనూ బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందని చెప్పారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాదని.. యావత్తు దేశం విద్వేషపూరిత సిద్ధాంతాలను ఓడించేందుకు సిద్ధమైందని బీజేపీపై ఆగ్రహం వ్యక్తంచేశారు."బీజేపీని తుడిచిపెట్టేయగలమని కర్నాటకలో నిరూపించాం. మేం వారిని కేవలం ఓడించలేదు. తుడిచిపెట్టేశాం" అని న్యూయార్క్‌లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్- యూఎస్ఏ నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ అన్నారు. ప్రస్తుతం ...5లో

ఈటల వర్సెస్ బండి

బీజేపీలో రగులుతున్న అంతర్గత పోరు

బీజేపీలో అంతర్గత పోరు రోజురోజుకీ ముదిరిపాకానపడుతున్నది. కొండా..ఈటెల...బండి...ఇలా నేతల బహిరంగ వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోస్తున్నట్టు కనిపిస్తున్నది. పాతోళ్ల పోరుతో కొత్తోళ్లంతా గ్రూపు గట్టి హస్తంపార్టీ వైపు చూస్తున్నట్టు ప్రచారం జోరుగా సాగుతున్నది. నష్టనివారణ కోసం త్రిమూర్తులు (ప్రధాని మోడీ..అమిత్‌షా, జేపీ నడ్డా) రంగంలోకి దిగినా, ఎన్ని ఎత్తులేసినా...బలవంతపు కాపురం ఎక్కువరోజులు సాగదన్నట్టుగా పరిస్థితి తయారైంది. ఎన్నికల నాటికి పార్టీలో ఎవరుంటారో? ఎవరు పోతారో? అర్థంకాని దైన్యస్థితి నెలకొంది.

- అణగదొక్కితే అణిగిపోయే వ్యక్తిని కాదంటూ బండి వ్యాఖ్య
- ఈటల, బండి బహిరంగవ్యాఖ్యలతో వివాదాలకు మరింత ఆజ్యం
- కాంగ్రెస్‌వైపు కొత్తోళ్ల చూపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈటల రాజేందర్, బండి సంజయ్‌కుమార్‌లది ఉమ్మడి కరీంనగర్ జిల్లానే. ఈటల రాజేందర్ బీజేపీలో చేరే సమయంలోనే తన అనుచరుల కోసం తాను అడిగిన అసెంబ్లీ నియోజకవర్గాల సీట్లను ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి అధిష్టానం నుంచి హామీ పొందారు. ఆ తర్వాతే పార్టీలో చేరారు. రాష్ట్ర పార్టీని ఏమాత్రం పట్టించుకోకుండా ఏ సమస్య వచ్చినా నేరుగా జాతీయ నాయకత్వంతోనే చర్చిస్తున్నారు. ఇదే అంశంలో బండి సంజయ్ మొదటి నుంచీ ఈటలను వ్యతిరేకిస్తూనే ఉన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయిన తర్వాత ఢిల్లీకే పరిమితం కావడం, లక్ష్మణ్‌ను ఎంపీగా చేసి రాష్ట్రంలో కీలక బాధ్యతల నుంచి బీజేపీ తప్పించిన తర్వాత అంతా బండి హవానే కొనసాగింది. చివరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చిన్న ప్రెస్‌మీట్ పెట్టాలన్నా అనుమతి తీసుకోవాల్సిందే. ఈటల వచ్చిన తర్వాత పరిస్థితుల్లో క్రమంగా మార్పు మొదలైంది. బండి గ్రూపునకు ఇది అస్సలు నచ్చడం లేదు. పైగా, ఈసారి కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా వేములవాడ నుంచి బరిలో దిగాలని బండి చూస్తుంటే ఆదిలోనే ఈటల దానికి బ్రేకులు ...2లో

నవతెలంగాణ

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ప్రపంచ గమనం

జర్మన్ చాన్సలర్ "యుద్ధ పిపాసి"!




బెర్లిన్ : జర్మన్ చాన్సలర్, ఒలాఫ్ స్కోల్జ్ కు తన పార్టీ మద్దతుదారులతోనే చేదు అనుభవం ఎదురైంది. 'యూరోపియన్ ఫెస్టివల్' పేరుతో తన నాయకత్వంలోని సోషల్ డెమోక్రాటిక్ పార్టీ(ఎస్పీడీ) బెర్లిన్ కు సమీపంలోగల బ్రాండెన్బర్గ్ రాష్ట్రంలోని ఫాల్కెన్సీ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కోల్జ్ కు నిరసన సెగ తగిలింది.రుప్ట్ లై విడియో ఏజన్సీ విడుదల చేసిన విడియోలో ఆహూతులు స్కోల్జ్ ని 'ప్రజాద్రోహి', 'యుద్ధపిపాసి' అని విమర్శించటం కనిపించింది. జర్మన్ చాన్సలర్ కు చాలా తక్కువమంది మద్దతుదారులు స్వాగతం పలికారు. సభికులలోని ఒక సమూహం 'ఆయుధాలు లేని శాంతి' కావాలని నినదిస్తూ స్కోల్జ్ ని 'అబద్దాలకోరు', 'దొంగ' అని గొంతెత్తి అరుస్తూ 'వెళ్ళిపో' అని నినదించటం కనిపించింది. ఒకవైపు నిరసన సెగ తగులుతున్నా స్కోల్జ్ తన ప్రభుత్వ విధానాలను సమర్థించుకుంటూ ఉక్రెయిన్ పైన సైనిక దాడికి పురికొల్పిన రష్యన్ అధ్యక్షుడు, వ్లాడీమీర్ పుతినే 'యుద్ధపిపాసి'అని ఆయన అన్నాడు. విమర్శించాల్సింది రష్యన్ అధ్యక్షుడినేగానీ తనను కాదని ఆయన అన్నారు. అయితే మే నెలలో 'యుగవ్' అనే సంస్థ నిర్వహించిన సర్వేలో మెజారిటీ జర్మన్లు ఉక్రెయిన్, రష్యాల మధ్య శాంతి చర్చలు జరగాలని కోరారు. సర్వేలో స్పందించిన వాళ్ళలో 54శాతం మంది నాటోలో ఉక్రెయిన్ సభ్యత్వాన్ని వ్యతిరేకించారు. ఉక్రెయిన్ యుద్ధంలో జర్మనీ పెద్ద ఎత్తున సైనికంగా ఉక్రెయిన్ కు మద్దతు ఇవ్వటం జర్మన్లకు ఇష్టంలేదు. ఫిబ్రవరి నెలలో జరిగిన సర్వేలో ఉక్రెయిన్ కు యుద్ధ విమానాలను సరఫరా చేయటాన్ని మూడింట రెండు వంతుల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. 2022 డిసెంబర్ లో 'యుగవ్' నిర్వహించిన సర్వేలో జర్మనీ లియోపర్డ్ 2 ట్యాంకులను సరఫరా చేయటాన్ని 45శాతం ప్రజలు వ్యతిరేకించారు. అంతేకాకుండా అనేకమంది జర్మన్ ప్రముఖులు చాన్సలర్ స్కోల్జ్ కు రెండు బహిరంగ లేఖలను పంపారు. ఉక్రెయిన్ కు ఆయుధాల సరఫరా చేయటంమాని కాల్పుల విరమణకు, శాంతి చర్చలు జరపటానికి జర్మనీ ప్రయత్నించాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఆయుధ సరఫరా వార్త అబద్ధం : దక్షిణ కొరియా



సియోల్ : యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధాన అధినేత జోసెప్ బోరైల్ తో ఉక్రెయిన్ కు ఆయుధ సరఫరా అంశం గురించి అసలు చర్చించనే లేదని దక్షిణ కొరియా రక్షణ మంత్రి, లీ జోంగ్-సప్ ఆదివారం మీడియాకు చెప్పారు. అంతకు ముందు సింగపూర్ లో జరిగిన షంగ్రిలా భద్రతా సమావేశం జరిగినప్పుడు బోరైల్ తనకు లీ తో మంచి సమావేశం జరిగిందని తెలిపారు. ఆ సమావేశంలో ఉత్తర కొరియా రెచ్చగొట్టటం గురించి, ఉక్రెయిన్ ఆయుధ సహాయం గురించి చర్చించినట్టు ఆయన పేర్కొన్నారు. దక్షిణ కొరియా రక్షణ మంత్రిత్వశాఖ అటువంటిది ఏమీ జరగలేదని ప్రకటించింది. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ కు కావలసిన ఆయుధాల గురించి బోరైల్ వివరించటం మినహా ఏమీ జరగలేదని దక్షిణ కొరియా ప్రకటించింది. దక్షిణ కొరియా ఎదురు తిరగటంతో బొరైల్ తను పోస్ట్ చేసిన ట్వీట్ ను డిలీట్ చేశారు. ఆ తరువాత పోస్టు చేసిన మరో ట్వీట్ లో "ఉక్రెయిన్ ఆయుధ అవసరాలను నేను వివరించాను" అని పేర్కొన్నారు. 2022 ఫిబ్రవరి నెలలో ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్ప టినుంచీ దక్షిణ కొరియా ఉక్రెయిన్ కు వందల మిలియన్ డాలర్ల ఆర్థిక, మానవతా సహాయం అందించింది తప్ప ఆయుధ సరఫరా చేస్తానని అనలేదు. అయితే ఏప్రిల్ నెలలో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సక్ యెవోల్ తన వైఖరి మారినట్టు సంకేతాలను ఇచ్చారు. ఉక్రెయిన్ కు వందల వేల ఫిరంగి గుండ్లను సరఫరా చెయ్యటానికి అమెరికాతో దక్షిణ కొరియా ఒక రహస్య ఏర్పాటు చేసుకున్నట్టు వాల్ స్ట్రీట్ జర్నల్ పత్రిక రాసింది. ఆ నివేదికపైన స్పందిస్తూ అది వాస్తవాలకనుగుణంగా లేదని దక్షిణ కొరియా అధికారులు అన్నారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కొనసాగించటానికి మాత్రమే ఉపయోగపడే పశ్చిమ దేశాల ఆయుధ సరఫరాను రష్యా పదేపదే ఖండిస్తోంది. దక్షణ కొరియా ఉక్రెయిన్ కు ఆయుధ సరఫరా చేయటాన్ని 'బహిరంగ రష్యా వ్యతిరేక చర్య'గా భావిస్తామని ఏప్రిల్ నెల చివరలో రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా హెచ్చరించింది.

ఇండొనేషియా శాంతి ప్రయత్నాలను తిరస్కరించిన ఉక్రెయిన్



జకార్తా : రష్యాతో శాంతి చర్చలు జరపటానికి ఇండొనేషియా చేసిన ప్రతిపాదనలను రష్యా ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్నాయనే పేరుతో ఉక్రెయిన్ తిరస్కరించింది. రష్యా ఆక్రమించిన భూభాగాల నుంచి రష్యా వెనుదిరగటమే ఏకైక వాస్తవిక ప్రతిపాదన అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సలహాదారు మైఖైల్ పొడొలియాక్ ఒక ట్వీట్ లో రాశాడు. ఉక్రెయిన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఒలెగ్ నికొలెన్కో కూడా రష్యాలో కలుపుకున్న భూభాగాలను స్వాధీనం చెయ్యటం మినహా మరో మార్గం లేదని ఒక ఫేస్ బుక్ పోస్టులో రాశారు.రష్యా, ఉక్రెయిన్ సేనలు తమతమ వర్తమాన స్థితుల నుంచి 15కిలోమీటర్లు వెనక్కు ఉపసంహరించుకుని ఒక నిస్సైనిక ప్రాంతాన్ని సృష్టించాలని, అటువంటి నిస్సైనిక ప్రాంతాన్ని ఐక్యరాజ్య సమితి శాంతి సేనల పర్యవేక్షణలో ఉంచాలని సింగపూర్ లో శనివారం జరిగిన షంగ్రీలా భద్రతా ఫోరమ్ లో మాట్లాడుతూ ఇండొనేషియా రక్షణ మంత్రి, ప్రబోవో సుబియాంటో సూచించారు. అంతేకాకుండా తగాదా పడుతున్న ప్రాంతాలలో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో రిఫరెండం జరిపి సమస్యను పరిష్కరించాలని కూడా ఆయన సూచించారు. ఇప్పటివరకు ఈ శాంతి ప్రతిపాదనలపైన రష్యా స్పందించలేదు. రష్యా, ఉక్రెయిన్ ల మధ్య శాంతి నెలకొనాలంటే ఉక్రెయిన్ నాటోలో చేరాలనే ఆలోచనను మానుకోవాలని, రష్యా తనలో కలుపుకున్న ప్రాంతాలపైన హక్కును వదులుకోవాలని రష్యా పట్టుబడుతోంది.

బ్యాంకుల ప్రయివేటీకరణను తిప్పికొట్టాలి



ప్రజా సహకారంతో సమరశీల పోరాటాలే శరణ్యం

- 'బెఫీ' తెలంగాణ ద్వితీయ మహాసభ ప్రారంభంలో దెబాశిష్ బసు చౌదరి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్రం ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను వేగవంతం చేసిందనీ, ప్రజా భాగస్వామ్యంతో ఈ చర్యల్ని సమర్థవంతంగా సమరశీల పోరాటాలతో తిప్పికొట్టాలని బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ) జాతీయ ప్రధాన కార్యదర్శి దెబాశిష్ బసుచౌదరి పిలుపునిచ్చారు. బెఫీ తెలంగాణ రాష్ట్ర శాఖ ద్వితీయ మహాసభలు ఆదివారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమయ్యాయి. బెఫీ సీనియర్ నాయకులు ప్రకాష్‌పాండే బెఫీ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన దెబాశిష్ బసుచౌదరి మాట్లాడుతూ జాతీయ బ్యాంకుల విలీనంతో ఉద్యోగ సంఘాల బలం పెరిగినా, ప్రయివేటీకరణ ప్రమాదం వెంటాడుతూనే ఉందన్నారు. బీఎస్ఎన్ఎల్‌ను నిర్వీర్యం చేసినట్టే ప్రభుత్వరంగ బ్యాంకుల్నీ కార్పొరేట్లకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తూనే ఉందన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వరంగ బ్యాంకుల్లో క్రమేణా వినియోగదారుల సేవల్ని కుదిస్తున్నారనీ, వారికి విసుగు కలిగించేలా సర్వీసుల్ని ఆలస్యం చేస్తున్నారని వివరించారు. దీనికి కారణం రెండు దశాబ్దాలుగా బ్యాంకుల్లోని ఖాళీ పోస్టుల్ని భర్తీ చేయకపోవడమేనని చెప్పారు. దేశంలోని బ్యాంకుల్లో దాదాపు 20 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనీ, వాటిని భర్తీ చేయకపోవడం వల్ల ఉన్నవారిపై పనిభారం పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం అప్పుడప్పుడు ప్రచారార్భాటం చేస్తున్నదనీ, కానీ ఆ ఉద్యోగాలన్నీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌ల పేరుతో గంటలు, రోజువారీ వేతనాలు ఇచ్చేవేనని స్పష్టం చేశారు.

బ్యాంకుల్లో ఆ ప్రాతిపదికగా తీసుకున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. గ్రామీణ బ్యాంకుల ప్రయివేటీకరణ వేగవంతం అయ్యిందనీ, దాన్ని నిలువరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల్లోని నాబార్డ్ బ్యాంకుల్ని బలోపేతం చేయాలనీ, నియామకాలు చేపట్టి, నిధులు కేటాయించాలని కోరారు. సహకార రంగంలోని బ్యాంకుల్ని సైతం కేంద్ర ప్రభుత్వం వదిలిపెట్టట్లేదనీ, వాటినీ ప్రయివేటుకు అప్పగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్‌కు చెందిన నందిని, అమూల్ వంటి సంస్థల్ని కలిపి, వ్యవస్థల్ని ధ్వంసం చేస్తున్నారంటూ కర్నాటక ఘటనల్ని ఉదహరించారు. బ్యాంకుల్లో సేవల్ని కుదిస్తే, గత్యంతరం లేక ప్రజలు ప్రయివేటుకు మొగ్గుచూపుతారనే దుర్నీతితోనే కేంద్రప్రభుత్వం ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఖాళీ పోస్టుల్లో తాత్కాలిక ప్రాతిపదికన రిటైర్డ్ ఉద్యోగులను నియమిస్తున్నారనీ, 30-35 ఏండ్లకు పైగా సర్వీసు చేసి, ఉద్యోగ విరమణ జీవితాన్ని అనుభవించాల్సిన వయసులో వారితో పనిచేయించుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వరంగ సంస్థలపై జరుగుతున్న దాడుల్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలనీ, ఆ సంస్థలు నష్టపోతే సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో కూడా వివరించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే ప్రయివేటీకరణను తిప్పికొట్టగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. సుందరరామ్ ప్రసన్న అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆలిండియా రీజినల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్ వెంకటేశ్వరరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, బెఫీ తెలంగాణ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి పీ వెంకట్రామయ్య, ఆర్బీఐ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి ఎమ్వీ హరీశ్‌బాబు, గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి



- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలి
- ఈనెలలో బస్సుయాత్ర : ప్రజాసంఘాల ఐక్యవేదిక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గుడిసెవాసులకు ఇండ్ల పట్టాలివ్వాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ఈనెలలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లో ప్రజా సంఘాల ఐక్యవేదిక సమావేశం ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు జి.నాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ..ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన పథకం కింద ఏటా రెండు కోట్ల ఇండ్లు నిర్మాణం చేసి పేదలందరికీ ఇస్తామన్న వాగ్దానాన్ని మోడీ సర్కారు విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో పేదలందరికీ డబుల్ బెడ్ కట్టించి ఇస్తానన్న హామీని కేసీఆర్ నెరవేర్చలేదనీ, కట్టిన ఇండ్లనూ ఎవ్వరికి ఇవ్వాలో అర్థకం కాక తాళాలు వేసి ఉంచిందని చెప్పారు. ఇప్పుడు అందరికీ ఇండ్లు కట్టివ్వలేమనీ, ఇంటి స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారని తెలిపారు. గృహలక్ష్మి పథకం సరే మరి ఇండ్ల స్థలాలు లేని వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చేయడాన్ని తప్పుబట్టారు. పేదలందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇచ్చే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు టి.సాగర్, ఆర్.వెంకట్రాములు, భూపాల్, జె.వెంకటేశ్, వంగూరు రాములు, అరుణజ్యోతి, స్కైలాబ్‌బాబు, వెంకటేశ్, కోటరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో హింసాకాండపై విచారణకు కమిటీ

న్యూఢిల్లీ : మణిపూర్‌లో చెలరేగిన హింసాకాండపై విచారణ చేయడానికి ముగ్గురు సభ్యులతో ఒక కమిషన్‌ను ఆదివారం కేంద్ర ప్రభుత్వం నియమించింది. గౌహతి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి అజై లాంబ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆరు నెలల్లో నివేదిక అందచేయాలని ఆదేశించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. 'వీలైనంత త్వరగా కేంద్ర ప్రభుత్వానికి కమిషన్ నివేదిక ఇవ్వాలి. కమిషన్ మొదటి సిట్టింగ్‌కు ఆరు నెలల లోపు ఈ నివేదిక అందచేయాలి' అని నోటిఫికేషన్‌లో తెలిపింది. కమిషన్ ప్రధానకార్యాలయం ఇంఫాల్‌లో ఉండనుంది. ఈ కమిషన్‌లో మిగిలిన ఇద్దరు సభ్యుల్లో ఒకరు అస్సాం-మేఘాలయ క్యాడర్‌కు చెందిన 1982 బ్యాచ్ ఐఎఎస్ మాజీ అధికారి హిమాన్షు శేఖర్ దాస్, మరొకరు తెలంగాణ క్యాడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపిఎస్ మాజీ అధికారి అలోక ప్రభాకర్. మే 3న మణిపూర్‌లో చెలరేగిన హింసాకాండలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, అనేక మంది గాయపడ్డారని, ఇళ్లు, అస్తులు దగ్ధమయ్యాయని నోటిఫికేషన్ పేర్కొంది. ఈ హింసాకాండకు విచారణ చేసేందుకు జ్యుడిషియల్ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మే 29న మణిపూర్ ప్రభుత్వం సిఫార్సు చేసింది. 'మణిపూర్ ప్రభుత్వం సిఫార్సు మేరకు రాష్ట్రంలో హింసాకాండపై విచారణ జరిపేందుకు ఒక జ్యుడిషియల్ విచారణ కమిషన్ ఏర్పాటు చేయడం అవసరమని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడింది' అని నోటిఫికేషన్‌లో తెలిపారు.ఇంఫాల్-దిమపూర్ జాతీయ రహదారి-2పై దిగ్బంధనాలను తొలగించాలని మణిపూర్ ప్రజలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమిత్ షా ట్వీట్ చేశారు. 'మణిపూర్ ప్రజలకు నా విజ్ఞప్తి ఏమిటంటే.. ఇంఫాల్-దిమాపూర్ జాతీయ రహదారి-2పై దిగ్బంధనాలను ఎత్తివేయండి. దీని ద్వారా ఆహారం, ముందులు, పెట్రోల్-డీజిల్, ఇతర నిత్యావసర వస్తువులు ప్రజలకు చేరతాయి.

ఖమ్మంలో వైద్యవిద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మంలోని ఓ వైద్య కళాశాల విద్యార్థిని ఆదివారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడింది. నగరంలోని మెడికల్ కాలేజీలో నాలుగో సంవత్సరం చదువుతున్న సముద్రాల మానస (22) అదే కళాశాల ఎదురుగా ఉన్న హాస్టల్ గదిలో పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమె మృతి చెందినట్టు ఖమ్మం అర్బన్ పోలీసులు గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె స్వస్థలం మహబూబాబాద్ అని పోలీసులు వెల్లడించారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. తల్లిదండ్రులు వచ్చిన తర్వాతనే వివరాలు వెల్లడిస్తామని పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఎస్ఐ శ్రావణ్ కుమార్ విచారణ చేస్తున్నారు.

ఈటల వర్సెస్ బండి

(మొదటిపేజీ తరువాయి)

వేశారు. కేంద్ర అధిష్టానం వద్ద పట్టుబట్టి మరీ తన ముఖ్య అనుచరురాలైన తుల ఉమకు ఇచ్చేలా హామీ పొందినట్టు సమాచారం. బండికి ఇది ఏమాత్రం గిట్టట్లేదు. పైగా వేములవాడ నియోజకవర్గంపై పట్టుసాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో బీజేపీలో చేరికల కమిటీ చైర్మెన్‌గా ఉన్న ఈటల ఇమేజ్‌ను తగ్గించేందుకు బండి గ్రూపు ఎత్తులు వేస్తూనే ఉంది. అధిష్టానం వద్ద కూడా ఈటల ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేలా చక్రం తిప్పుతున్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఎన్నికల వరకు పార్టీ అధ్యక్షుని మార్పు ఉండబోదని అధిష్టానం స్పష్టంగా సంకేతాలు పంపింది. ఈ పరిణామాలు కొనసాగుతుండగానే ఇటీవల ఈటలతో పాటు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఒకడుగు ముందుకేసి...'రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే ఇప్పుడున్న స్పీడ్ సరిపోదు' అంటూ అధ్యక్షున్ని మార్చాలనే అర్థం వచ్చేలా మాట్లాడారు. వెంటనే తేరుకున్న బండి...'ఎంతటి నాయకులైనా సరే పార్టీ కట్టుబాట్లు, క్రమశిక్షణ తప్పితే వేటేస్తాం' అంటూ కొండాకు కౌంటర్‌గా పరోక్షంగా హెచ్చరికలు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ వివాదం చల్లారకముందే..'పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు బీజేపీలో చేరడం కష్టం. వారే నాకు రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నారు. కమ్యూనిస్టు భావజాలమున్న ఖమ్మం గడ్డ మీద విస్తరణ కష్టం' అంటూ ఈటల బాంబు పేల్చేశారు. ఆయన కావాలనే ఇలా మాట్లాడుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలోనే కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరినవారంతా ఈటల గ్రూపులో చేరుతున్నారు. ఈటల, కొండా, రాజగోపాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, విజయశాంతి, వివేక్ వెంకటస్వామితో సహా పలువురు బండి తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. వీరికి మరికొంత మంది తోడైనట్టు ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే చాలా మందినేతలలో హస్తం పార్టీ అగ్రనేతలు సంప్రదింపులు జరుపున్నట్టు తెలిసింది. తెలంగాణ గడ్డ మీద బీజేపీకి స్కోప్ ఉండదనీ, తమతో పాటు కాంగ్రెస్‌లోకి రావాలని ఈటల, డీకే అరుణపై వారు ఒత్తిడి చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈటల గ్రూపు పోరును ఎదుర్కొనేందుకు బండి కూడా ఢీ అంటే ఢీ అంటున్నాడు. అందులో భాగంగానే ఇటీవల ఓ సమావేశంలో 'నేను బీజేపీలో కార్యకర్త స్థాయి నుంచి ఎదిగివచ్చిన వ్యక్తిని. ఎవరో అణగదొక్కితే ఆగిపోయే వ్యక్తిని ఏమాత్రం కాదు' అంటూ మాట్లాడారు. ఈ వ్యాఖ్య ఈటల గ్రూపును ఉద్దేశించి చేసినదేనన్న ప్రచారం జరుగుతున్నది. అదే సమయంలో బండి యాక్టివ్ రోల్ పోషిస్తుండగా.. బండి గ్రూపు సైలెంట్‌గా ఉంది. ఇది ఎక్కడకు దారితీస్తుందో చూడాలి. తారాస్థాయికి చేరిన ఇంటిపోరుతో బీజేపీలో చేరికలు ఆగిపోయాయి. ఒక్కరు చేరితే నలుగురు బయటకు పోతున్నారనే చందంగా పరిస్థితి తయారైంది.

మావోయిస్టు అగ్రనేత కటకం సుదర్శన్ మృతి

- ప్రకటించిన పార్టీ అధికార ప్రతినిధి

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

సీపీఐ(మావోయిస్టు) పార్టీ అగ్రనేత, ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ మరణించినట్టు ఆ పార్టీ అధికార ప్రతినిధి అభయ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా తీవ్రమైన శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న సుదర్శన్.. మార్చి 31వ తేదీన గుండెపోటుతో మరణించారని ఆయన తెలిపారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన సుదర్శన్ విద్యార్థి దశ నుంచే రాడికల్ విద్యార్థి సంఘం కార్యకలాపాల పట్ల ఆకర్శితులై అందులో చేరారు. 1980లో అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో దళ సభ్యుడిగా చేరిన సుదర్శన్ అంచెలంచెలుగా పార్టీలో ఎదుగుతూ 2004లో కేంద్ర కమిటీ సభ్యుడిగా, దండ కారణ్య స్పెషల్ జోన్ కమిటీ ఇంచార్జీగా బాధ్యతలు చేపట్టారు.

కాగ్ అక్షింతలు వేసినా..మారని కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

కనీస అవసరాలకు ప్రాధాన్యతనివ్వకుండా, సాధారణ ప్రయాణికుడిని విస్మరిస్తూ కేవలం వందే భారత్, బుల్లెట రైళ్ల పైనే శ్రద్ధ కనబర్చటంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. రైలు ప్రమాద ఘటన జరిగిన తర్వాత రైల్వేల పనితీరును మెరుగుపర్చడానికి ప్రభుత్వం చేసిన అన్ని వివరాలను విడుదల చేస్తూ ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే, ప్రభుత్వ వాదనలు దాని స్వంత ఆడిటర్ అయిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) గతేడాది నివేదికలో చెప్పిన దానికి విరుద్ధంగా ఉన్నాయి. రైలు భద్రతపై కాగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ట్రాక్‌ల పునరుద్ధరణకు నిధుల కేటాయింపు తగ్గిందనీ, కేటాయించిన నిధులను కూడా పూర్తిగా వినియోగించడం లేదని పేర్కొన్నది. ఒడిశా ఘోర రైలు ప్రమాద నేపథ్యంలో గతేడాది కాగ్ నివేదిక ప్రస్తుతం చర్చనీయంగా మారింది.



రైల్వే ఆధునీకరణ, భద్రత విషయంలో ప్రభుత్వం చాలా కృషి చేసిందన్న ప్రభుత్వ వాదనను బలపరిచేందుకు పీఎంఓ వర్గాలు శనివారం సమాచారాన్ని పంచుకున్నాయి. విపత్తుకు బాధ్యులైన వారికి "కఠినమైన శిక్ష" విధించబడుతుందని ప్రధాని మోడీ స్వయంగా ప్రకటనా చేశారు. అయితే ఈ ప్రకటన.. రైల్వేలు లేదా తన ప్రభుత్వ ఆర్థిక నిర్ణయాలతో తలెత్తిన వ్యవస్థాగత సమస్యల కంటే వ్యక్తిగత చర్యల ఫలితంగా ప్రమాదం జరిగిందని ప్రజలకు చెప్పే యత్నమని విశ్లేషకులు భావిస్తున్నారు.



గతేడాది కాగ్ నిర్వహించిన రైల్వే పనితీరు ఆడిట్, తర్వాత అందించిన నివేదిక.. ప్రభుత్వ వాదనలకు పూర్తి భిన్నంగా ఉన్నది. 2017-2021 మధ్య జరిగిన రైల్వే ప్రమాదాలపై కాగ్ విశ్లేషణ ప్రకారం.. ఈ కాలంలో మొత్తం 2017 ప్రమాదాలు జరిగాయి. అందులో పట్టాలు తప్పినవి 1392 ప్రమాదాలు(69 శాతం). అంటే పట్టాలు తప్పి ఢీ కొనటం వంటి రైల్వే ప్రమాదాలే అధికంగా ఉండటం గమనార్హం. అయితే ఈ ప్రమాదాలకు కారణం 'మానవ తప్పిదం' అని నిందించటం ఏండ్లుగా ఒక సాధారణ ధోరణిగా మారిందనీ, అయితే కాగ్ నివేదిక ప్రభుత్వ వాదనలు తప్పని నిరూపిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. భారత రైల్వే అనేకానేక ఖాళీలతో, నామ మాత్రపు అవుట్‌సోర్సింగ్‌తో కార్యకలాపాలను నిర్వహించిందని కాగ్ వెల్లడించింది.

2017-18లో ప్రవేశపెట్టిన రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్(ఆర్ఆర్ఎస్‌కే) ప్రసిద్ధి చెందిన రైల్వే భద్రతా నిధి గురించి కాగ్ ఉటంకించింది. 1127 పట్టాలు తప్పగా.. 289 (26 శాతం) మాత్రమే పునరుద్ధరణ పనులకు నోచుకున్నాయని వివరించింది. ఆర్ఆర్ఎస్‌కే నుంచి ప్రాధాన్యత-1 పనులపై మొత్తం వ్యయం 2017-18లో 81.55 శాతం నుంచి 2019-20లో 73.76 శాతానికి తగ్గుదల ధోరణిని చూపించిందని పేర్కొన్నది. ట్రాక్ పునరుద్ధరణ పనులకు 2018-19లో నిధుల కేటాయింపు రూ.9607.65 కోట్ల నుంచి 2019-20లో రూ.7417 కోట్లకు తగ్గింది అని కాగ్ వివరించింది. ముఖ్యంగా ప్రాధాన్యత లేని ప్రాంతాలకు నిధుల వినియోగం అనేక మండలాల్లో 25 శాతం వరకు పెరిగిందని నివేదిక పేర్కొన్నది. అత్యంత రద్దీగా ఉండే పశ్చిమ రైల్వే కోసం 2019-20లో మొత్తం వ్యయంలో ట్రాక్ పునరుద్ధరణ కోసం ఖర్చు చేసినది 3.01 శాతమే కావటం గమనార్హం. భద్రతకు సంబంధించిన పనులకు ఆర్థిక సాయం అందించటానికి ప్రత్యేక నిధిని సృష్టించే ఏకైక ఉద్దేశ్యం విజయం సాధించలేకపోయిందని కాగ్ పేర్కొన్నది. పట్టాలు తప్పడానికి ప్రధాన కారణం ట్రాక్ నిర్వహణ అని వివరించింది.

రైల్వే భద్రతపై నివేదికలు విస్మరించబడుతున్నాయి
మంత్రిత్వ శాఖ అలసత్వం : పార్లమెంటరీ ప్యానెల్ నివేదిక

రైల్వే భద్రత విషయంలో మంత్రిత్వ శాఖ అలసత్వాన్ని పార్లమెంటరీ ప్యానెల్ ఎత్తి చూపింది. రైల్వే భద్రతకు సంబంధించిన నివేదికలు విస్మరించబడుతున్నాయని వివరించింది. ఈ ఏడాది మార్చిలో రైల్వే భద్రతపై సమర్పించిన నివేదికలో పార్లమెంటరీ ప్యానెల్ ఈ విషయాలను వివరించింది. కమిషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ (సీఆర్ఎస్) చేసిన సిఫారసులు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి అత్యంత ప్రాముఖ్యతను పొందవల్సి ఉన్నప్పటికీ అది వాస్తవానికి భిన్నంగా ఉన్నదనీ, తక్కువ శ్రద్ధను కలిగి ఉన్నదని పేర్కొన్నది. రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా ఏటీఆర్‌లను సమర్పించడానికి కాలపరిమితిని నిర్ణయించాలని ప్యానెల్ ఆ నివేదికలో సిఫారసు చేసింది.

సీబీఐ విచారణకు రైల్వేబోర్డు సిఫారసు
కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన

ఒడిశాలో చోటు చేసుకున్న ఘోర రైలు ప్రమాద ఘటనపై దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని రైల్వే బోర్డు నిర్ణయించింది. భువనేశ్వర్‌లో మీడియా సమావేశంలో ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. సహాయక కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు. ఘటనా స్థలిలో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. బాధితులకు ఆస్పత్రుల్లో చికిత్స కొనసాగుతున్నదని చెప్పారు. బాలేశ్వర్, కటక్, భువనేశ్వర్‌లలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కేంద్రం అన్ని విధాలా మద్దతుగా నిలుస్తున్నదని కేంద్ర మంత్రి చెప్పారు. ఆయా ఆస్పత్రుల్లో వారికి అన్ని వసతులూ కల్పించినట్టు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం వైద్య బందాలు పర్యవేక్షిస్తున్నాయని మంత్రి వెల్లడించారు.

రైలు ప్రమాదానికి పూర్తి కారణాలపై ఇంకా స్పష్టత రానప్పటికీ.. డ్రైవర్ తప్పిదం లేకపోవచ్చని రైల్వేశాఖ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన సమయంలో రెండు రైళ్లూ పరిమిత వేగానికి లోబడే వెళ్తున్నట్టు చెబుతున్నారు. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ సరిగ్గానే ఉన్నప్పటికీ.. అందులో ఎవరో ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్న అధికారులు.. విధ్వంసం కోణంలోనూ దర్యాప్తును ముమ్మరం చేశారు. సిగ్నలింగ్‌లో సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్టు ప్రాథమికంగా తేలినట్టు



రైల్వే బోర్డు సభ్యురాలు జయవర్మ సిన్హా ఆదివారం వెల్లడించారు. రైల్వే సేఫ్టీ కమిషనర్ నుంచి పూర్తి స్థాయి నివేదిక రావాల్సి ఉందన్నారు.

గుట్టలుగా.. గుర్తుపట్టని విధంగా మార్చురీల వద్దే భారీగా మృతదేహాలు

ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం దుర్ఘటనలో మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. మార్చురీల వద్దే భారీ సంఖ్యలో మృతదేహాలు కనిపించాయి. ఈ ప్రమాదంలో మతి చెందినవారి కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం శోకసంద్రాన్ని తలపిస్తున్నది. రైలు ప్రమాద తీవ్రతకు అనేక మృతదేహాలు ఛిద్రమైన స్థితిలో గుర్తుపట్టలేనివిగా మారాయి. దీంతో మార్చురీల వద్ద భారీగా పేరుకుపోయిన మృతదేహాలను భద్రపరచడం ఒడిశా అధికార యంత్రాంగానికి పెను సవాల్‌గా తయారైంది. గుర్తు తెలియని మృతదేహాలే భారీ సంఖ్యలో ఉండటంతో అధికారులు బాలేశ్వర్ నుంచి భువనేశ్వర్‌కు 187 మృతదేహాలను తరలించారు. అయితే, వీటిని భద్రపరిచేందుకు శవాగారాల్లో స్థలం లేకపోవడంతో సమస్యగా మారింది. దీంతో మృతుల బంధువులు గుర్తించేలా తగిన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది.

భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు 110 మృతదేహాలు తరలించగా.. మిగతా వాటిని కాపిటల్ ఆస్పత్రి, అమ్రి ఆస్పత్రి, సమ్ ఆస్పత్రి సహా పలు ప్రయివేటు ఆస్పత్రులలో భద్రపరిచారు. అయితే, ఎయిమ్స్‌లో గరిష్ఠంగా 40 మృతదేహాలను మాత్రమే ఉంచేందుకు సౌలభ్యం ఉన్నందున ఇంత భారీ సంఖ్యలో వచ్చిన శవాలను భద్రపరిచడం అత్యంత సవాల్ అని అక్కడి అధికారి ఒకరు తెలిపారు. మృతదేహాలను వారి కుటుంబ సభ్యులు, బంధువులు గుర్తించే వరకు భద్రపరిచేందుకు శవపేటికలు, ఐస్, ఫార్మాలిన్ రసాయనాలను సేకరిస్తున్నారు.

ఆయా వెబ్‌సైట్‌లలో మృతుల ఫొటోలు, వివరాలు : ఒడిశా సీఎస్

మృతదేహాలను బంధువులు, కుటుంబ సభ్యులు గుర్తించేందుకు సులభంగా ఉండేలా మృతుల వివరాలు, ఫొటోలను ఆయా వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచుతామని ఒడిశా సీఎస్ ప్రదీప్ జెనా తెలిపారు. ఫొటోలు చూడటానికి ఇబ్బందికరమైన రీతిలో ఉన్నప్పటికీ ప్రమాదం తీవ్రత, ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాటిని గుర్తించడం కోసమే పోస్ట్ చేస్తున్నామన్నారు. అయితే, ఒడిశా స్పెషల్ రిలీఫ్ కమిషనర్ రాతపూర్వక అనుమతి లేకుండా ఎవరూ ఈ ఫొటోలను ప్రచురించడానికి వీల్లేదని ఉన్నతాధికారులు చెప్పారు. భువనేశ్వర్‌లోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని సంప్రదించి మతదేహాల సమాచారం పొందొచ్చని సూచించారు.

'ప్రమాద తీవ్రతకు అదీ ఓ కారణమే'

ఒడిశాలోని రైలు ప్రమాద ఘటనపై రైల్వే బోర్డు స్పందించింది. సిగ్నలింగ్‌లో సమస్య కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు ప్రాథమికంగా తేలిందని వెల్లడించింది. అయితే, దీనిపై రైల్వే సేఫ్టీ కమిషనర్ నుంచి పూర్తిస్థాయి నివేదిక రావాల్సి ఉన్నదని తెలిపింది. ఈ ఘటనలో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మాత్రమే ప్రమాదానికి గురయినట్టు, ఆ సమయంలో దాని వేగం దాదాపు గంటకు 128 కి.మీలుగా ఉన్నట్టు వివరించింది. గూడ్స్ రైలులో ఇనుప ఖనిజం ఉండటంతో.. ప్రమాద తీవ్రత పెరిగిందని చెప్పింది.

చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

జీవో 111 రద్దు ఫలితంగా జంట నగరాలకు తీవ్ర వరద ప్రమాదం

ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి

- హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో మానవహారం



నవతెలంగాణ-అడిక్ మెట్

హుస్సేన్ సాగర్, ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్ లాంటి చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పర్యావరణవేత్త, ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శి కే వీరయ్య అధ్యక్షతన "సేవ్ హుస్సేన్ సాగర్ - సేవ్ హైదరాబాద్" నినాదంతో ట్యాంక్‌బండ్ పై మానవహారాన్ని నిర్మించారు. కార్యక్రమానికి దొంతి నరసింహారెడ్డి హాజరై మాట్లాడారు. జీఓ నెం 111 రద్దు ఫలితంగా హైదరాబాద్ జంట నగరాలకు తీవ్ర వరద ప్రమాదం ముంచుకొస్తుందని, వెంటనే ఆ జీవోను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. పర్యావరణవేత్త సాగర్ ధారా మాట్లాడుతూ.. గతంలో హుస్సేన్‌సాగర్ శుద్ధికి ప్రభుత్వం నియమించిన కమిటీలో తానూ ఉన్నానని, హుస్సేన్ సాగర్‌లో చేరే కాలుష్యాలను అరికడితే క్రమంగా దాన్ని కాలుష్య రహితంగా మార్చవచ్చని అన్నారు. ఈ సంవత్సరం ఐరాసా అంతర్జాతీయంగా ప్లాస్టిక్ కాలుష్యంపై పోరాడాలని పిలుపునిచ్చిందని, ప్లాస్టిక్‌ను నియంత్రించాలని, అందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, అందుకనుగుణంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. సామాజిక వేత్త చుంచు రాజీవ్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి 'బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్' నినాదాన్ని ఇచ్చిందని, ప్లాస్టిక్ పొల్యూషన్ ప్రపంచ మానవాళికే ముప్పుగా పరిణమించిందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రాలు సైతం కాలుష్యమయ్యే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ.. హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం సదస్సులు, సెమినార్లు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల స్థాయి నుంచి చైతన్యాన్ని పెంచేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. మానవహారంలో.. పి.శ్రీనివాసరావు, నగేష్, రాజమౌళి, మోహన్, మాధవి, మోహన్ నాయుడు, నాగేశ్వరరావు, సైదులు, గోపాల్, సుకుమార్, సంగీత, హస్మిత, సంజీవరెడ్డి, జెకె శ్రీనివాస్, కష్ణమోహన్, మేఘన, నరసింగరావు,అజయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పంచాయతీ సిబ్బంది సమ్మె నోటీసు

- గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగుల జేఏసీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మల్టీపర్పస్ రద్దు, కారోబార్, బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్, జీవో నెంబర్ 60 అమలు, తదితదిర అంశాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు సోమవారం సమ్మె నోటీసు ఇవ్వనున్నట్టు గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎస్.యజ్ఞనారాయణ తెలిపారు. ప్రధానంగా 19 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇవ్వనున్నామని చెప్పారు. దానికి సంబంధించిన వివరాలను వారు మీడియాకు వెల్లడించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పీర్సీలో కనీస వేతనంగా నిర్ణయించిన రూ.19 వేలను వేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేషన్ కల్పించాలనీ, అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌కే.డే ఇన్సూరెన్స్ పథకాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలనీ, అవసరమున్న చోట సిబ్బందిని కొత్త నియమించాలనీ కోరారు. పంచాయతీ కార్మికులు, ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాదబీమా, యూనిఫామ్స్, అలవెన్స్‌లు, తదితర సౌకర్యాలను వర్తింపజేయాలని విన్నవించారు. ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలనీ, దహనసంస్కారాలకు ప్రత్యేకంగా డబ్బులు ఇవ్వాలని కోరారు. జేఏసీ సమావేశంలో కన్వీనర్లు పి.అరుణ్‌కుమార్, పి.శివబాబు, చాగంటి వెంకటయ్య, జయచంద్ర, కోకన్వీనర్లు వెంకటరాజ్యం, ఆర్.మధుసూదన్‌రెడ్డి, పాలడుగు సుధాకర్, ఆర్‌కే.నాయుడు, కోశాధికారి సీహెచ్ సదానందం, జేఏసీ సభ్యులు సామల శ్రీకాంత్, వెంకట్రాములు, డి.యాదయ్య, రాందాసు, తదితరులు పాల్గొన్నారు.

నైజాం అరాచకాలపై గర్జించిన యోధుడు రావి నారాయణరెడ్డి

- సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం అరాచకాలపై గర్జించిన వీర యోధుడు రావి నారాయణరెడ్డి అని సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి తెలిపారు. రావి నారాయణరెడ్డి 116 వ జయంతి ఉత్సవాలను హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరవరం మాట్లాడుతూ చరిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాటంలో నారాయణరెడ్డి అగ్రభాగాన ఉన్నారని తెలిపారు. నైజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థ అంతమొందించే వరకు అలుపెరుగని పోరాటాలు చేసాడని గుర్తు చేసారు. హైదరాబాద్‌స్టేట్‌లో గ్రామగ్రామాన రైతాంగ పోరాటాన్ని పెను తుపానులా హోరెత్తించిన విప్లవ వీరుడు అని చెప్పారు. హైదరాబాదు సంస్థానంలో విధ్వంసకాండతో నరమేధం సృష్టించిన రజాకార్ల ఆకృత్యాలను అరికట్టడ్డడానికి అజ్ఞాతంగాఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటుచేశారని తెలిపారు. 1951-52లో తొలి సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థిగా నల్గొండ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి నాటి ప్రధాని నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు సాధించి పార్లమెంటులో తొలిసారి అడుగుపెట్టారని గుర్తుచేశారు. తన 500 ఎకరాల సొంత భూములను పేదలకు దానం చేసి అణగారిన వర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ కార్యదర్శి కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్‌రావు, సభ్యులు రావి ప్రతిభరెడ్డి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులూ డాక్టర్ బి.వి. విజయలక్ష్మి, సంఘసేవకులు రావి రిషికేష్ రెడ్డి, అప్పారావు, కృష్ణకుమారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు కోసం ఉద్యమం

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్

- 16 గిరిజన సంఘాలతో ఖమ్మం ఐటీడీఏ సాధన కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-ఖమ్మం

ఉమ్మడి ఖమ్మం జిల్లా విభజన తర్వాత ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్ నాయక్ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు కోరుతూ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని బంజారా భవన్‌లో భూక్య వీరభద్రం అధ్యక్షతన జరిగిన గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాల విభజన తర్వాత కొత్త జిల్లాల్లో ఐటీడీఏలను ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.


గిరిజనులు గణనీయంగా ఉన్న మైదాన ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక ఐటీడీఏలను ఏర్పాటు చేస్తామని, ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. గిరిజనులు గణనీయంగా ఉండి, ఐదో షెడ్యూల్ ప్రాంత మండలాలున్న ఖమ్మం జిల్లాలో ఇంతవరకు ఐటీడీఏ ఏర్పాటు చేయకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం, విద్య, ఉపాధి, రుణాలు వంటి సమస్యలపై సుదూర ప్రాంతంలో ఉన్న భద్రాచలం ఐటీడీఏకు వెళ్ళవలసి వస్తోందన్నారు.

సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం మాట్లాడుతూ.. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో 140 తండాలు, గూడాలు ఉండగా మిగిలిన మైదాన ప్రాంతంలో 176 తండాలు ఉన్నాయని, జిల్లాలో మూడు లక్షల మందికి పైగా గిరిజనులు నివసిస్తున్నారని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయకపోవడంతో గిరిజనులకు పరిపాలన పరమైన సమస్యలతో పాటు సంక్షేమ అభివృద్ధి అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఐటీడీఏ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ సాధన కమిటీని ఎనుకున్నారు. సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దారవత్ రాంమూర్తి నాయక్, సేవాలాల్ సేన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ వీరన్న నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కినాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య కృష్ణ నాయక్, మూడు గన్యా నాయక్, గుగులోత్ కుమార్ నాయక్, బాధావత్ శ్రీనివాస్ నాయక్, భూక్య రమేష్, జ్యోతి భూక్య బాలాజీ, అజ్మీరా కిషన్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ముఖ్యం

సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

- జగిత్యాలలో క్రిటికల్ కేర్ హాస్పిటల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ- జగిత్యాలటౌన్

ప్రజలకు ఆరోగ్యపరంగా మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రూ.16 కోట్లతో క్రిటికల్ కేర్ హాస్పిటల్ భవన నిర్మాణం, మరో రూ.3.60 కోట్లతో కేంద్ర ఔషధ గిడ్డంగి భవన నిర్మాణానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా కేంద్రాల్లో అత్యాధునిక సౌకర్యాలతో ఆస్పత్రుల నిర్మాణం చేపడుతోందని చెప్పారు. వాటిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ యాస్మీన్ భాషా, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, మంద మకరంద్, మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చల్లబడినా ఉక్కపోతే

- ఓవైపు ఎండ..మరోవైపు వర్షం
- నాగల్‌గిద్దెలో 6.7 సెంటీమీటర్ల వాన
- మహదేవ్‌పూర్‌లో 45.5 డిగ్రీల ఉష్ణోగ్రత
- నాలుగైదు రోజుల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు పెరిగే అవకాశం




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న ఎఫెక్టేమోగానీ రాష్ట్రంలో విభిన్న వాతావరణం నెలకొంది. ఎండకు ఎండే..వానకు వానే..ఉక్కపోతకు ఉక్కపోతే అన్నట్టుగా పరిస్థితి తయారైంది. ఆదివారం వాతావరణం కూల్‌గా ఉన్నప్పటికీ ఉక్కపోత మాత్రం తీవ్రస్థాయిలో ఉంది. 'హా..ఏం ఉక్కపోత రా? బాబూ' అనకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ఆదివారం రాత్రి పది గంటల వరకు 250కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. అందులో 50 ప్రాంతాల్లో మోస్తం వర్షం పడింది. సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్దెలో 6.7 సెంటీమీటర్ల భారీ వర్షం కురిసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ 45.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలో వచ్చే నాలుగైదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందనీ, అదే సమయంలో పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, కొమ్రం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, మహబూబాబాద్, నల్లగొండ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశముంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. అదే సమయంలో రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయి. అక్కడక్కడా 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయొచ్చు.

వెలుగు జిలుగులు

విద్యుత్‌రంగంలో విశేష ప్రతిభ

- 9 ఏండ్లలో అనేక ఘన విజయాలు
- సాహెూ...సింగరేణి
- నేటి 'దశాబ్ది'లో విద్యుత్, సింగరేణి ఉత్సవాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

స్వరాష్ట్రం వస్తే ఏమొస్తుందని ఉద్యమ సమయంలో సందేహాలు వ్యక్తం చేసిన వారికి గడచిన 9 ఏండ్లలో రాష్ట్రంలో వెదజల్లిన కరెంటు వెలుగులే ప్రత్యక్ష సాక్ష్యాలుగా నిలిచాయి. సమైక్య పాలనలో సాధ్యంకాని మిగులు విద్యుత్‌ను ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత తెలంగాణ సాధించింది. అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఒడిసిపట్టి, కనీవినీ ఎరుగని రీతిలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నది. అన్నిరంగాలకు పుష్కలంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేస్తున్నది. ఈ మొత్తంలో విద్యుత్‌రంగ ఉద్యోగులు, అధికారుల కృషి ప్రధాన కారణమైతే, దానికి తగినట్టే రాష్ట్ర ప్రభుత్వం కూడా సంపూర్ణ సహకారాన్ని అందించి, ఈ విజయాలను సాధించింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కోసం ప్రభుత్వం ఏటా రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. విద్యుదుత్పత్తి స్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్ల నుంచి 18,453 మెగావాట్లకు పెరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో 74 మెగావాట్లు మాత్రమే ఉన్న సోలార్ విద్యుదుత్పత్తి సామర్థ్యం ఇప్పుడు 5,741 మెగావాట్లకు పెరిగింది. కొత్తలైన్ల నిర్మాణం చేపట్టి పొరుగు రాష్ట్రాల నుంచి విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరుచుకుంది. కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) 7వ దశ నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. సింగరేణి ఆధ్వర్యంలో భూపాలపల్లి, జైపూర్ ప్లాంట్ల ద్వారా 1800 మెగావాట్ల విద్యుత్తును సమకూర్చుకుంది. జలవిద్యుదుత్పత్తినీ పెంచుకుంది. 1080 మెగావాట్లతో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్, 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యాదాద్రి అల్ట్రా మెగా పవర్ ప్లాంటు నిర్మాణాలు తుదిదశకు చేరుకున్నాయి. రూ.22,502 కోట్ల వ్యయంతో సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త లైన్ల నిర్మాణం చేపట్టి, పంపిణీ వ్యవస్థను బలోపేతం చేశారు. తలసరి విద్యుత్తు వినియోగం 1,356 యూనిట్ల నుంచి 2,126 యూనిట్లకు పెరిగింది. జాతీయ తలసరి వినియోగం కంటే, తెలంగాణలో తలసరి విద్యుత్తు వినియోగం 69 శాతం ఎక్కువ. అనేక రంగాలకు సబ్సిడీలతో కూడిన కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది.

సింగరేణి అద్భుత ప్రగతి

స్వరాష్ట్ర సాధన తర్వాత సింగరేణి కాలరీస్ సంస్థ అద్భుత ప్రగతిని సాధించింది. లాభాల్లో 421 శాతం వృద్ధిని సాధించింది. బొగ్గు అమ్మకాల్లో 176 శాతం, ఉత్పత్తిలో 33 శాతం, రవాణాలో 39 శాతం అభివృద్ధిని కొనసాగిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు 19 వేలకు పైగా కొత్త నియామకాలు చేపట్టారు. ఈ తొమ్మిదేండ్లలో 14 కొత్త గనులను ప్రారంభించారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియ ద్వారా 15,250 మంది వారసులకు ఉద్యోగాలు ఇచ్చారు. కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోల్ ఇండియా కూడా ఈ స్థాయిలో అభివృద్ధిని సాధించలేకపోయింది.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2014 - 2023

ప్రభుత్వ పెద్దల కోసమే 111 జీవో రద్దు

- సీపీఐ (ఎంఎల్) లిబరేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ పెద్దల కోసమే 111 జీవో రద్దు నిర్ణయాన్ని తీసుకున్నారని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. 84 గ్రామాల పరిధిలో 1,32,000 ఎకరాల భూమి 111 జీవో పరిధిలో ఉన్నదని తెలిపారు. వీటిలో 70 శాతం భూమి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సినీ పెద్దలు, రాజకీయ నాయకుల చేతుల్లో ఉందని పేర్కొన్నారు. బడా బాబులకు మేలు చేసేందుకు 111 జీవోను రద్దు చేశారని తెలిపారు. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆర్డర్‌ను సైతం ప్రభుత్వం ధిక్కరించిందని పేర్కొన్నారు. ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్ రిజర్వాయర్లు రాజధాని ప్రజల తాగునీటి అవసరాలను తీరుస్తున్నాయని గుర్తుచేశారు. భారీ వరదల నుంచి నగరాన్ని కాపాడుతున్నాయని తెలిపారు. వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో జీవవైవిద్యానికి రక్షణ, అనేక రకాల పక్షులు, వన్యప్రాణులు మనుగడ సాగిస్తున్నాయని పేర్కొన్నారు. భావితరాల కోసం, జంట నగరాలను వరదల నుంచి రక్షించుకునేందుకు, జీవవైవిద్యాన్ని కాపాడుకునేందుకు 111 జీవో రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పీడితులకోసం చివరవరకు పోరాడారు..

- కటకం సుదర్శన్‌కు ప్రజాపంథా జోహార్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీపీఐ(మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యులు కటకం సుదర్శన్(ఆనంద్) మరణం పట్ల సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఒక ప్రకటన విడుదల చేశారు.కటకం సుదర్శన్ చివరి శ్వాస వరకు పీడితులకోసం పనిచేశారని తెలిపారు. సింగరేణి కార్మిక కుంటుంబం నుంచి కార్మిక నాయకుడిగా ఎదిగి, భారత విప్లవోద్యమానికి అంకితమై పనిచేశారని పేర్కొన్నారు. ఆదివాసుల, పీడితుల కోసం ఎన్నో పోరాటాలు నిర్మించారని తెలిపారు. ఐదు దశాబ్దాలుగా తాను నమ్మిన రాజకీయాలకోసం దండకారణ్యంలో పనిచేశారని గుర్తు చేశారు. ఆయనకు ప్రజాంపంథా విప్లవ జోహార్లు అర్పిస్తున్నదని తెలిపారు.

రేపు హైదరాబాద్‌కు ప్రభాత్ పట్నాయక్

- 'అరిబండిలక్ష్మీనారాయణ'పై 5వ స్మారకోపన్యాసం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రముఖ ఆర్థికవేత్త, ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ మంగళవారం హైదరాబాద్‌కు రానున్నారు. తెలంగాణ రైతు సంఘం, అరిబండి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. 'మారుతున్న ప్రపంచం- వాతావరణ పరిస్థితులు, జాతీయ వ్యవసాయ విధానం' అనే అంశంపై అరిబండి లక్ష్మీనారాయణపై 5వ స్మారకోపన్యాసం చేయనున్నారు. ఈమేరకు ఆదివారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, అరిబండి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టు డాక్టర్ అరిబండి ప్రసాదరావు ఒక ప్రకటన విడుదల చేశారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకేఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ ప్రసగించనున్నారు. 'వానాకాలం సాగు'పై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అగ్రికల్చర్ మేనేజ్‌మెంటు డైరెక్టర్ జువ్వాడి దేవీప్రసాద్, అగ్రికల్చర్ యూనివర్శిటీ ప్రొఫెసర్ అల్టాఫ్ జానయ్య, ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతారు. 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు -వ్యవసాయ రంగంలో తీసుకొస్తున్న సంస్కరణల అంశంపై ప్రముఖంగా చర్చిస్తామని తెలిపారు. వ్యవసాయ రంగంపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ వెల్లడిస్తామని పేర్కొన్నారు. సెమినార్‌ను జయప్రదం చేయాలంటూ రైతాంగానికి పిలుపునిచ్చారు.

నైపుణ్యంతోనే సమర్థవంతమైన విధులు

- యువత ఆశలు సఫలమయ్యేలా కార్యక్రమాలు : కౌశల్ మహోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నైపుణ్యంతోనే సమర్థవంతమైన విధులు నిర్వర్తించడం సాధ్యమవుతుందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య ప్రాంత అభివద్ధి శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లో జరిగిన కౌశల్ మహోత్సవంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ముగింపు కార్యక్రమం సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో పెరుగుతున్న అవకాశాలను భర్తీ చేయడానికి నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరమని అన్నారు. అందుకోసం వివిధ రంగాలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. యువత ఆశలు సఫలం అయ్యేలా చూడాలన్న లక్ష్యంతో ప్రముఖ సంస్థల సహకారంతో కౌశల్ మహోత్సవం కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. యువతకు ఉద్యోగాలు లభించేలా చూసేందుకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో కేంద్ర నైపుణ్యాభివద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగ మేళాలు నిర్వహిస్తుందన్నారు. నియామక పత్రాలు పొందిన వారిని అభినందించిన కేంద్ర మంత్రి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ఎస్‌డిఐ, ఎన్ఐపీయూఎన్ఏ, ఎన్ఎస్టీఐ సిబ్బందిని, వాలంటీర్లను మంత్రి అభినందించారు. ఎన్ఎస్‌డీసీ జనరల్ మేనేజర్ పంగ్‌ఖురి బోర్గోహైన్ మాట్లాడుతూ సరైన ఉద్యోగాలు, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు, కౌన్సెలింగ్ నిర్వహించి అభ్యర్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకునేందుకు ఉద్యోగ మేళా నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలు అందించి వాటి ద్వారా ప్రయోజనం పొందేలా చూసేందుకు, పీఎంకేవై, ఐటీ కోర్సులు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఉద్యోగ మేళాకు దాదాపు 5000 మంది హాజరయ్యారని, 1500 ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్టీఐ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతీయ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎన్ఎస్టీఐ చైర్మెన్ సూర్యరాజ్ కూడా పాల్గొన్నారు.

నేడే టీఎస్ఐసెట్ ప్రిలిమినరీ 'కీ'

- ఈనెల 20న ఫైనల్ 'కీ', ఫలితాలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఐసెట్ ప్రిలిమినరీ 'కీ'ని సోమవారం విడుదల చేయనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ పి.వరలక్ష్మి తెలిపారు. దీనికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 8వ తేది సాయంత్రం 5గంటల లోపు convener.icet@tsche.ac.in మెయిల్ ద్వారా పంపించాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20న ఫైనల్ 'కీ'తోపాటు ఫలితాలను కూడా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అయితే టీఎస్ఐసెట్-2023కు ప్రవేశ పరీక్ష మే 26,27 తేదీల్లో నిర్వహించిన విషయం తెలిసిందే. 80అబ్జర్వర్ల సమక్షంలో 72 టెస్ట్ సెంటర్లలో పరీక్ష నిర్వహిం చారు.75,925 మంది దరఖాస్తు చేసుకుంటే 70,900 మంది పరీక్ష రాశారు.

ఆచూకీ కానొస్తలే



నిశబ్దాన్ని పటాపంచలు చేసిన
ఆ పసిబిడ్డ ఏడుపే
నేను విన్న చివరాకరిది.

ఈ మధ్య కాలంలో నువ్వేపుడైన
బిగపట్టిన పిడికిలిని చూశావా ?
కాసిన్ని వేడి వేడి నినాదాలను

ఆ దోపిడిదారుల గుండెలపై
విసిరేయడం
కనీసం కళ్ళారా చూశావా ?
నిద్రలేకుండా చేసేటి ఆ ప్రశ్నలేవి
విడమరిచి వివరించే వేధికలేవి
మొద్దుబారిన మెదళ్ళను
సానబెట్టిన ఆ మాటలేవి?

వేట మొదలైన అడవిలోనే
నాటకం షురూ అయినట్టు

దొంగలు దొరతనం మోస్తుంటే
పొదల సాటున సప్పిడి మాటలతో
సగ ప్రాణాలతో సాగుతున్న
పిరికి పందల వత్తాసు పాటలే
రాజ్యతంత్రమయినట్టుంది.

భగ భగ రగిలే
నిప్పుల జ్వాలలు
యుద్ధభూమిపై పారిన
ఎర్రఎర్రని రక్తపు అలలు

కన్నతల్లుల త్యాగాల కన్నీళ్లు
నిన్ను నన్ను నిలదీస్తుంటే
తల లేని మొండెం వోలె
తప్పించుకోకు!

నిశబ్దాన్ని నిలువునా చీల్చి
నింగిని తగిలేలా కొత్త దరువు మొదలెట్టు
గతకాలపు గొంతుల ఆచూకీ పట్టుకొని
సైన్యమై కదులు...

- రామ్ పెరుమాండ్ల

సాహితీ వార్తలు

11న రుంజ విశ్వకర్మల
ఆత్మీయ సమ్మేళనం

ఈ నెల 11న రుంజ విశ్వకర్మల కవులు, రచయితలు, జర్నలిస్టుల ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళనం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నల్లూరి రాంప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీరబ్రహ్మేంద్రస్వామి తాత్విక భూమికతో పాటు సాహిత్య పరిచయాలు, మాటా, ముచ్చట, బంధుమిత్రుల పాత కొత్త తరాల ఆలోచనలు, పుస్తక పరిచయం, భవిష్యత్తు కార్యాచరణ వంటి అంశాలపై ప్రణాళిక రూపొందించనున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. వివరాలకు 9550630949 నెంబర్ నందు సంప్రదించవచ్చు.

అత్తివిల్లి శిరీష కథల పోటీ

అత్తివిల్లి శిరీష జ్ఞాపకార్థం అత్తివిల్లి బాలసుబ్రహ్మణ్యం సహకారంతో 'పాలపిట్ట' కథల పోటీ నిర్వహిస్తున్నది. మొదటి, రెండో, మూడో బహుమతులుగా రూ. 5000/-, రూ. 3000/-, రూ. 2000/-లతో పాటు ఐదు కథలకు ప్రత్యేక బహుమతులుగా ఒక్కొక్క కథకి రూ. 1000/- చొప్పున అందించనున్నారు. ఆసక్తి కలిగిన వారు 30 జూన్ లోగా ఎడిటర్, పాలపిట్ట, ఫ్లాట్ నెం: 2, బ్లాక్-6, ఏపిహెచ్‌బి, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500044 చిరునామాకు లేదా palapittamag@gmail.com మెయిల్ ఐడీకి పంపించాలి. వివరాలకు 94900 99327 నంబరు నందు సంప్రదించవచ్చు.

తెలుగు భాషా వికాస పరిషత్
కథల పోటీ ఫలితాలు

తెలుగు భాషా వికాస పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీ ఫలితాలు వెలువరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు - ఒక రోజు (పి.రామ చంద్రకీర్తి), రాతి బొమ్మలు (సముద్రాల శ్రీనివాస్), సడి చేయకే (లలిత రావుల)లు ఎంపికైనట్లు నిర్వాహకులు ఎమ్.వి సూర్య నారాయణ మూర్తి పేర్కొన్నారు.

అక్షర సేద్యం కవితల పోటీ

అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేల్పుల బాలయ్య స్మారకార్థం కవితల పోటీకి కవితలను ఆహ్వానిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.2000/-, రూ.1500/-రూ.1000/- లతో పాటు ఐదు ప్రోత్సాహక బహుమతులు ఒక్కొక్కటికి రూ.500/- చొప్పున అందివ్వనున్నారు. ఆసక్తి కలిగిన వారు జూన్ 20 లోగా కన్వీనర్, కవితల పోటీ, అక్షర సేద్యం ఫౌండేషన్ రామునిపట్ల, సిద్దిపేట జిల్లా - 502267. చిరునామాకు లేదా మెయిల్ : aksharasedyam@gmail.com పంపవచ్చు. వివరాలకు 9701933704 నంబరు నందు సంప్రదించవచ్చు.

పాటల ప్రవాహానికి జేజేలు

వనపర్తి కలలకు కాణాచి. కళాకారులకు కల్పతరువు. సాహిత్య వేత్తలకు నిలయం. అభ్యుదయ, ప్రగతి కాముకులతో విలసిల్లిన, జానపద, రంగస్థల కళామా తల్లులతో పరిఢవిల్లుతున్నది విద్యాపర్తి. ఎంతో చారిత్రిక ప్రాశస్త్యం కలిగిన వనపర్తి జిల్లా పాటకు స్వాగతం పలికింది. ఈ పిలుపును అందుకున్న పాట పరవళ్ళు తొక్కింది. అలరింపజేసింది. అంత్యంత వైభవంగా పాటకు పట్టాభిషేకం కట్టింది. తెలంగాణ సాహితి ప్రజానాట్య మండలి, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం వనపర్తి జిల్లా కమిటీలు సంయుక్తంగా పట్టణంలో మే 27, 28 తేదీలలో తెలంగాణ సాహితీ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా 27న పాటకు పట్టాభిషేకం, 28న కవికి పట్టాభిషేకం అనే రెండు బృహత్తరమైన సాహిత్య సమ్మేళనాలు జరిగాయి.ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వందమందికి పైగా గాయకులు తమ మధురమైన గాత్రాన్ని వినిపించారు. ఎనబైమంది కవులు తమ కవితాగానం చేశారు.



ప్రజలు పొద్దస్తమానం పని చేస్తూ తమ శ్రమను ధార పోసేటప్పుడు వెలుపల చెమట చుక్కల నుండి అసువుగా పాట వచ్చిందని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఆనందచారి అన్నారు. శ్రామికులు, కార్మికులు, మహిళలు ఫ్యాక్టరీలలో, వ్యవసాయ పనుల్లో పనిచేస్తూ అలసి సొలసిపోతుంటారని, ఈ సందర్భంగా అలసినప్పుడు పాటను పాడుకుంటూ సేద తీరుతారన్నారు. ప్రస్తుతము పాట వరస మారుతుందని, పట్టు తప్పుతుందని, ప్రజల కోసం ప్రజలను చైతన్య పరచడం కోసమే పాట పాడాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ప్రజలను విభజించ డానికి, కన్న ప్రజల పేగు బంధాన్ని విడదీయడానికి పాలకులు కుయుక్తి పన్నుతున్నారని వీటిని ఎండగట్టాలని కవులకు, గాయకులకు ఆయన పిలుపునిచ్చారు.

ప్రకృతియే కమ్యూనిజం..!

ప్రకృతి ఒక కమ్యూనిస్టు వ్యవస్థని, గాలి, నీరు, వాయువు, ప్రతిప్రానికి అందిస్తుందని, అదేవిధంగా ప్రజలకు, జంతువులకు, పక్షులకు బతికేందుకు, సమాన అవకాశాలు సమానంగా కావాలని కోరడము కమ్యూ నిజమని ప్రముఖ కవి, గాయకుడు, ప్రకృతి తత్వవేత్త జయరాజు అన్నారు. జన హితం కోసం పాటను, కలాలను ఆయుధంగా ఉపయోగించుకోవాలన్నారు. పాటను బతికిం చుకోవాలని పాట ద్వారానే ప్రజల కష్టసుఖాలను వెతికి తీసి వెన్ను దన్నుగా ఉండాలని కోరారు.

జనహితం కోసం పాటే ఆయుధం..!

జనహితం కోసమే పాటను ఆయుధంగా ఉపయో గించుకోవాలని తెలంగాణ రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి అన్నారు. పాట ప్రభుత్వాలను కదిలిస్తుందని, ప్రభుత్వాలను మారుస్తుందని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెడుతుందని అన్నారు. ధూమ్ ధామ్ కార్యక్రమాల ద్వారా ప్రజలలో పెద్దఎత్తున చైతన్యాన్ని తెచ్చిం దన్నారు. పాట ప్రజల చైతన్య పరచడమే కాకుండా వారిలో ఉన్న నిద్రాణమైన వ్యవస్థను పురికొలుపుతుందన్నారు.

సామాజిక రుగ్మతలకు పాటే మంత్రం..!

సమాజంలో నెలకొన్న అవిద్య, నిరక్షరాస్యత, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పాట మంత్రంగా ఉపయోగ పడిందని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల ఆనంద్, కట్టా నరసింహ, నవ తెలంగాణ న్యూస్ ఎడిటర్ ఆర్.రమేష్ అన్నారు. పాటలు, కవిత్వాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ఆనాడు అక్షరాస్య ఉద్యమంలో పదునైన ఆయుధంగా ఉపయోగ పడింది అన్నారు. ఉమ్మడి ఆంధ్రాలో తమ సమస్యల ద్వారా లక్షలాదిమంది చదువు రాని వారిని, అంధకార బతుకల నుంచి వెలుగు దీపాలు నందివడం జరిగిందన్నారు. పాట కవిత్వం ద్వారా ప్రజలకు ఉపయోగపడే విధంగా గాయకులు రచయితలు పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన, ఉపాధ్యక్షులు మోహనకృష్ణ, సహయ కార్యదర్శి సలీమా, వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్, సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, తెలంగాణ ప్రజల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ గుప్తా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్‌తో పాటు ఈ కార్యక్రమం నిర్వహణకు సాయపడ్డ స్థానిక ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్, మోడల తిరుపతయ్య సాగర్‌తో, పాటు నిర్వాహక కమిటీ గౌరవ అధ్యక్షుడు అధ్యక్షులు గంధం నాగరాజు, అధ్యక్షుడు డి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రాజారావు ప్రకాష్, ప్రచార కార్యదర్శి శీర్లనాగేంద్రం సాగర్, కార్యదర్శులు కాకం ఆంజన్న, భూరోజు గిరిరాజాచారి, తెలంగాణ సావితి నాయకులు ఖాజామైనోద్దీన్, మహీద్ ఖాన్, జెవివి, నాయకుడు నరేందర్, ఎన్.రాములు, జానపద కళాకారుల సంఘం నాయకులు డప్పు స్వామి, మిస్టేక్, దండు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి ఒక కమ్యూనిస్టు వ్యవస్థని, గాలి, నీరు, వాయువు, ప్రతిప్రానికి అందిస్తుందని, అదేవిధంగా ప్రజలకు, జంతువులకు, పక్షులకు బతికేందుకు, సమాన అవకాశాలు సమానంగా కావాలని కోరడము కమ్యూ నిజమని ప్రముఖ కవి, గాయకుడు, ప్రకృతి తత్వవేత్త జయరాజు అన్నారు. జన హితం కోసం పాటను, కలాలను ఆయుధంగా ఉపయోగించుకోవాలన్నారు.

ఘనంగా సన్మానం..

ఈసందర్భంగా రెండు రోజులు కార్యక్రమంలో పాల్గొన్న కవులు, గాయకులకు శాలువా, మెమొంటో, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించడం ఘనంగా సన్మానించడం జరిగింది. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ కవితలు,పాటలు వినిపించినందుకు వారిని నిర్వాహకులు అభినందించారు

- డి.కృష్ణయ్య, 9490206137
తెలంగాణ సాహితి, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి



నదులలాగానే కొన్ని పనులు చిన్నగా... పాయగా ప్రారంభమై మహా నదులుగా విస్తరించి జీవనాడులుగా నిలుస్తాయి. ఇది ఒక నదులకే కాదు, నదుల లాంటి అనేక జీవనిధులకు వర్తిస్తుంది. అటువంటిదే నిన్నమొన్న హైదరాబాద్‌లో తెలుగు బాల సాహిత్యం విషయంలో జరిగింది. భవిష్యత్తులో జరిగే అనేక ఆవిష్కరణలకు ఈ సదస్సు దారులు వేయడమే కాక జాతీయ స్థాయిలో తెలుగు బాల సాహితీవేత్తలను ఒకచోట చేర్చి నేటి తెలుగు బాల సాహిత్య తీరుతెన్నులు, బాలల సాహిత్య మంచి చెడులు, ఆలోచనలు, ఆవిర్భావాల వంటి అనేక అంశాలపైన చర్చకు అవకాశం యివ్వడమే కాదు కొత్త ఆలోచనలకు, ఆధునిక బాల సాహిత్య తీరుతెన్నులకు, ఆలోచనలకు అద్దం పట్టింది.

ఆలోచనలను వికసింపజేసిన
'తెలుగు బాల సాహిత్య సమ్మేళనం'

- డా. మురహరిరావు ఉమాగాంధి

మే 24,25 తేదీల్లో హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా శాంతా బయోటెక్నిక్స్ అధినేత పద్మభూషణ్ డా.కె.ఐ.వరప్రసాదరెడ్డి సౌజన్యంతో వారి తల్లి శ్రీమతి కోడూరి శాంతమ్మ స్మృత్యర్థం రెండు రోజులు అత్యంత వైభంగా జరిగిన ఈ సదస్సు బుధవారం ప్రారంభమైంది. సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభకు విశిష్ట అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా.కె.వి. రమణాచారి హాజరుకాగా, పద్మభూషణ్ వరప్రసాదరెడ్డి సదస్సును ప్రారంభించారు. శాసనమండలి సభ్యులు, కవి, గాయకులు దేశపతి శ్రీనివాస్ గౌరవ అతిథిగా పరిషత్తు ప్రచురించిన 'బాల కథా కదంబం'ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డా.భూపాల్, సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత కన్నెగంటి అనసూయ అతి థులుగా పాల్గొన్నారు. తొలుత పరిషత్తు కార్యదర్శి డా.జె. చెన్నయ్య స్వాగతం పలికి సదస్సు నేపథ్యాన్ని వివరించగా, కేంద్ర సాహిత్య అకాడమి బాల సాహిత్య పురస్కార గ్రహీత, పరిషత్తు సభ్యులు డా.పత్తిపాక మోహన్ సభకు సమన్వయకర్తగా వ్యవహరించారు.

రెండు రోజుల సదస్సులో వివిధ అంశాలపై నిష్ణాతులు ప్రసంగించారు. మొదటి సదస్సు 'బాల సాహిత్యం మౌలిక అంశాలు' గురించి జరిగింది. దీనికి సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డా. దాసరి వెంకట రమణ అధ్యక్షత వహించారు. మొలక సంపాదకులు తిరునగరి వేదాంతసూరి ఆత్మీయ అతిథిగా పాల్గొని, చెప్పడం కంటే ఆచరణలో చూపాలని అన్నారు. తొలుత బాల్యం గురించి, బాల సాహిత్యం గురించి ముంజులూరి కృష్ణకుమారి మాట్లా డుతూ భాష వస్తువు శైలి ఏ విధంగా ఉండాలి? పదబంధాలు తీసుకునే వస్తువు ఎలా ఉండాలి? భాష ఎలా ఉపయోగిస్తే పిల్లవాడికి నచ్చు తుంది? పిల్లలకి ఇష్టపడే భాష, కష్టపడే భాష సైన్స్ కథా వస్తువుకి భాష ఎలా ఉండాలి, వారి మనసుకి ఆకట్టుకునేలా కథలు ఎలా రాయాలి? నేపథ్యం వర్ణన ఎలా సులభ తరం చేయాలి? కొత్త కథావస్తువు పిల్లలకి ఇవ్వగలమా, లేదా వంటి అంశాలతో పాటు సైన్స్ కథలు ఎందుకు రావడం లేదనే అనేక ప్రశ్నలను చర్చకు తెచ్చారు. డా.ఎం.హరికిషన్ నైతిక విలువలు మానవ సంబంధాలు కథా వస్తువులు ఉండేలా చూడాలని, చక్కని కథా వస్తువుని, చిక్కని కథని అందిం చాలని, బాల సాహిత్యంలో సమాజాన్ని సంస్కరించే ఏ విషయమైనా సరే నీతి కథలు అవుతుందని అన్నారు. బాల సాహిత్యం వైజ్ఞానికత, హేతువు గురించి అందులో విశేషంగా పని చేసిన శాంతారావు మాట్లాడుతూ పిల్లల ప్రేమికులుగా మనం చెప్తున్న విజ్ఞానం విద్యార్థులకు ఎంతవరకు చేరుతుంది అనేది మనం తెలుసుకోవాలని, రాముడు కావ్య పురుషుడు, కృష్ణుడు పురాణ పురుషుడు బుద్ధుడు, చరిత్ర పురుషుడు అని చెప్తూ వివేచన కలిగిన ఉపాధ్యా యులు ఇందులో అంతరార్థం గ్రహించి చరిత్రలో ఉన్న కార్య కారణ సంబంధాలు తెలుసు కుంటూ విద్యార్థులకు తెలియ జేయాలన్నారు. సదస్సుకు సమన్వయకర్తగా కూకట్ల తిరు పతి వ్యవహరించారు.

మధ్యాహ్నం జరిగిన 'బాల సాహిత్యం నాడు-నేడు' చర్చా గోష్ఠి మూడు తరాల బాల సాహితీవేత్తల ఆలోచన పూలను కురిపించింది. డా. అమరవాది నీరజ అధ్యక్షతన జరిగిన ఈ చర్చా కార్యక్రమానికి డా.అమ్మిన శ్రీనివాస రావు సమన్వయకర్తగా ఉన్నారు. సీనియర్ రచయితలు పాల్గొని అనేక అంశాలను చర్చకు పెట్టడమే కాక ఆలోచనాత్మక దిశగా సాగింది. 'బాలల కోసం వివిధ నైపుణ్యాలు' అంశంపై వి.శాంతి ప్రబోధ అధ్యక్షతన వక్తలు జి.వి.ఎన్.రాజు ఉపన్యాస కళ గురించి మాట్లాడుతూ ఉపన్యాసం ఉప్పెన లాంటిదని ప్రసంగం ప్రవాహం లాంటిదని చెబుతూ పాఠశాలల్లో విద్యార్థులను ఉపన్యాస కళలో నిష్ణాతులను చేయడానికి అనేక మెళకువలను సూచించారు. చొక్కాపు వెంకటరమణ కథలు చెప్పే కళ గురించి చక్కగా వివరించారు. ఈ సదస్సుకు పులి జమున సమన్వయ వ్యవహరించారు. 'బాలల కథా రచన మెళకు వలు' సదస్సుకు డా.వి.ఆర్ శర్మ అధ్యక్షత వహించారు. కథా రచన విషయంలో కుండ బద్దలు కొట్టినట్టు అనుక విషయాల నిగ్గు తేలుస్తూనే, చక్కని మెలకువలతో కథా రచన చేయడం గురించి మాట్లాడారు. కథా రచనకు భాష శైలి ప్రధాన మని కథలు కొత్తదనం తీసుకువచ్చేలా ఆవశ్యకత గుర్తించాలని తెలియజేశారు. బాల వికాసకారులు సి.ఎ. ప్రసాద్ బాలసాహిత్యంలోని వస్తువు, శిల్పాల గురించి విశేషంగా ప్రసంగించడమే కాక, అనేకాంశాలను చర్చకు పెట్టారు. ఈ సదస్సుకు బాల సాహితీవేత్త పైడిమర్రి రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.

రెండవ రోజు 'లలిత కళా పరిచయం' పై జరిగింది. బాల సాహిత్య సదస్సుల్లో ఇటువంటి అంశంపై బాలలు, ఉపాధ్యాయుల గురించి జరగడం ఇదే మొదటిసారి కావచ్చు. సదస్సుకు సినీకవి డా.వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షత వహించి, లలిత సంగీతం గురించి, సంప్రదాయ జానపద శృంగార గీతిక జావళిల గురించి మాట్లాడారు. సంగీత దర్శకులు, ఆకాశవాణి విశ్రాంత కార్యనిర్వహణ అధికారి కలగ కృష్ణ మోహన్ సంగీత మూలాలను పరిచయం చేస్తూ, శాస్త్రీయ కర్ణాటక హిందుస్థాని సంగీతాలు అత్యంత ప్రాచుర్యం పొందాయని, ఏ భాషలో అయినా ప్రాంతంలో వారికైనా శ్రుతిలయ అవసరమ న్నారు. ఆరవ సదస్సులో పాఠశాలలు వికాస కేంద్రాలు ఉపాధ్యాయుల చర్చా గోష్ఠి జరిగింది. కార్యక్రమానికి స్తంభంకాడి గంగాధర్ సమన్వయకర్తగా వ్యవహరిం చారు. ముఖ్యంగా బాలల కోసం మాస, వార పత్రికలు రావాలని, బాల సాహిత్యం పాఠశాలలో ప్రతిరోజు పీరియడ్ ఉండాలని తెలుగు గ్రంథాలయాలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చూడాలని కోరారు. తదుపరి ఏడవ సదస్సులో బాల రచయితల ఇష్టాగోష్ఠి కార్యక్రమం జరిగింది. మంచి పుస్తకం సురేష్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు బాలవికాసోధ్యమ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

ముగింపులో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా బాల చెలిమి, దక్కన్‌ల్యాండ్ సంపాదకులు మణికొండ వేదకుమార్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా పరిషత్తు ట్రస్టు సభ్యులు డా.సి. వసుంధర, పరిషత్తు కార్యవర్గ సభ్యులు డా.సురవరం కృష్ణ వర్ధన్‌రెడ్డి, తురగా ఫౌండేషన్ నుండి తురగా ఉషా రమణి, పరిషత్తు కార్యదర్శి డా.జె.చెన్నయ్యలు పాల్గొన్నారు. గరిపెల్లి అశోక్ సదస్సు లక్ష్యం నెరవేరిన విధాన్ని తన నివేధిక ద్వారా తెలిపారు. ఈ సదస్సులో బాల చెలిమి ప్రచురించిన 'విద్యార్థుల పర్యావరణ కథలు' పుస్తకాన్ని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ఆవిష్కరించారు.

ఈ సదస్సు నాలుగు ప్రత్యేక తీర్మానాలను ఆమో దించింది. వాటిలో పాఠశాలల్లో విద్యార్థులకు తెలుగు భాష, కళా సంస్కృతులపట్ల అవగాహన కొరకు చర్యలు తీసుకోవాలని, ఆయా ప్రాంతాల కవి రచయితలను ఆహ్వానించి పాఠశాల విద్యార్థులకు వారితో పరిచయాలు ఏర్పాటు చేయించాలని, పిల్లలకు సంగీతం, నృత్యం నేర్పి స్తున్నట్లే కవి పండితుల ద్వారా భాషా సాహిత్యాల అవగా హన కలిగించాలని, పాఠశాలలను కళా సాంస్కృతిక నిల యాలుగా మలిచే విషయంలో భాషోపాధ్యా యుల అంకి తభావం, కృషిదిశగా పనులు జరగాలని ఈ సదస్సు తీర్మానాలు చేసింది.



బాల సాహిత్య సదస్సుల్లో ఇటువంటి అంశంపై బాలలు, ఉపాధ్యాయుల గురించి జరగడం ఇదే మొదటిసారి కావచ్చు. సదస్సుకు సినీకవి డా.వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షత వహించి, లలిత సంగీతం గురించి, సంప్రదాయ జానపద శృంగార గీతిక జావళిల గురించి మాట్లాడారు. సంగీత దర్శకులు, ఆకాశవాణి విశ్రాంత కార్యనిర్వహణ అధికారి కలగ కృష్ణ మోహన్ సంగీత మూలాలను పరిచయం చేస్తూ, శాస్త్రీయ కర్ణాటక హిందుస్థాని సంగీతాలు అత్యంత ప్రాచుర్యం పొందాయని, ఏ భాషలో అయినా ప్రాంతంలో వారికైనా శ్రుతిలయ అవసరమన్నారు.

చల్లబడని కల



రక్తం తాగీ తాగీ ఈ రాతిరి
మృత్యుశిలగా మారింది
కట్టేసిన కాళ్ళూ చేతులూ
విముక్తి గీతాలు పాడుకుంటూ ఉంటే
కళ్ల రేపటి కోసం వేసిన తాళం కప్పకి
ఏ కలలను అనుమతించాలో
ఉత్తరం రాస్తున్నాయి

రెండు ముక్కలుగా తెగిన నాలుక జోలికి
ఏ గోడా చేయి చాపటం లేదు.
గోడలకు మొలిచిన చెవులకు
పవిత్ర శ్లోకాలు తప్ప
ఆర్తనాదాలు ఎందుకు వినిపిస్తాయి?

దేహం చల్లబడిందని గడియారం వంక
శ్వాస పాకుతూ పోతోంది
ఒక్కో బొట్టు కన్నీటిమేకులై
దేహాన్నే నలగగొడుతుంటే
యే చిరకా నాలుకకి దాహం తీర్చలేదు

ఇక్కడ కపాలం పగలలేదు
చివరి నీటి చుక్క
దేహం నుంచి ఆవిరవగానే
పక్కలో బల్లెం దిగి
నన్ను మనిషిని కూడా కానివ్వలేదు
చీకటి గర్భంలో పిండంలా తిరుగాడుతూ
యే అమ్మ పాటని విన్నానో
ఆమె పక్కగా వచ్చి కూచోలేదు

అనంత అక్షరాల కింద
నన్ను కప్పిపెట్టిన ఈ దినం సాక్షిగా
ఒక్క కవితా నా కడుపున కాయలేదు
నా నోటిని మన్నుతో నింపిన
చేతులకు అమృతం అప్పగించిన
మథనం గురించి
వార్త గడపదాటలేదు
కనురెప్పల కింద కాలిన శవాల వాసన
కలల్ని యెత్తుకెళ్ళిన వాడు
ఏ రాజదండం నీడన గద్దెనెక్కాడో
చరిత్ర మాయ ముంత దాచేయలేదు

ఈ రాతిరి
రక్తం గడ్డకట్టి పారటం లేదు
ఓ వెలుగురవ్వ పిడికిలైలేస్తుందనీ
దేహం తన వెచ్చదనాన్ని వదులుకునే
సాహసం చేయటం లేదు
తన అణువణువునీ
తానే దహించటం మానలేదు.

- మెర్సీ మార్గరెట్, 9052809952

పండ్ల మొక్కలు పెంచండిలా...



ఆరోగ్యకరమైన ఆహారంలో పండ్లు చాలా ముఖ్యమైనవి. ఆ పండ్లను పక్వానికి తెచ్చేందుకు ఈ రోజుల్లో లెక్కలేనన్ని రసాయనాలు కలుపుతున్నారని, అవి తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీస్తాయని వింటూనే ఉన్నాం. ఆ భయంతోనే సగం మంది పండ్లు తినడం మానేశారు. అలాంటి సమస్యను అధిగమించాలటే ఇంట్లోనే పండ్లను పండించుకుంటే.. వాటిని తినడానికి ఇష్టపడకుండా ఉండరు కదా. అయితే వాటిని ఎలా పెంచగలమనేది ప్రశ్న.. ఇందుకు సంబంధించి కొన్ని చిట్కాలు తెలుసుకుందాం...

కుండీ పరిమాణం : సాధారణంగా మొక్కల పెంపకానికి కుండల ఎంపిక చాలా ముఖ్యం. పెంచే మొక్కలు ఎంత ఎత్తు వరకు పెరుగుతాయి.. మొక్క బరువు ఎంత వరకు ఉంటుందనేది కూడా చాలా ముఖ్యం. మొక్కలను సాధారణంగా 8 అంగుళాల కుండీలలో పెంచుతారు. కాస్త పొడవైన మొక్కలు 36-37 అంగుళాల వరకు ఉండే కుండీలను ఉపయోగిస్తారు.

నీటి పారుదల : కుండీలలో పండించే పండ్లు అధిక నీటిని ఉపయోగించాల్సి ఉంటుంది. కుండలలోని రంధ్రాల ద్వారా నీరు వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలి. నీరు కుండీల నుంచి బయటకు వస్తుంటే మొక్కలకు సరైన నీరు అందకపోవచ్చు. మొక్క పెరిగే కొద్ది వేర్లు పెరుగుతుంటాయి.



వేర్ల సంరక్షణ : రంధ్రాలున్న కుండీల వల్ల వేర్లు బయటకు వస్తాయి. ఇలా రాకుండా జాగ్రత్త వహించాలి. వేర్లు బయటకు రాకపోతే లోపలే ఉండి బలంగా, గట్టిగా తయారవుతాయి. ఇలా ఉంటే పండ్ల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. కొన్ని మొక్కలకు వేర్లు కత్తిరించాల్సి ఉంటుంది. వేర్లు కత్తిరించేపుడు మొక్క బరువును పరిగణలోకి తీసుకోవాలి. వేర్ల కత్తిరింపు మొక్కల పెరుగుదల సమయంలోనే చేసుకోవాలి. మొక్కను జాగ్రత్తగా బయటకు తీసి వేర్లు కత్తిరించి తిరిగి కుండీలో సర్దుబాటు చేయాలి. ఇలా చేస్తేనే ఇంటి లోపల మొక్కలను పెంచగలం.

ఎరువుల వాడకం : పండించే పండ్ల రకాల మీద వాడే ఎరువులు ఆధారపడి ఉంటాయి. ఎరువులు సిద్ధం చేసేప్పుడు, అవి సరైన నిష్పత్తిలో ఉండాలి. అలాగే మంచి వెంటిలేషన్, డ్రైనేజీ వ్యవస్థను కలిగి ఉండాలి. సాధారణంగా ఉపయోగించే పాటింగ్ మట్టిలో నిజమైన మట్టి ఉండదు, కానీ కంపోస్ట్ చేసిన నేలలా కనిపిస్తుంది. అందువల్ల స్వంత కంపోస్ట్ తయారు చేసుకోవడం ఉత్తమం.

ఎప్పుడు, ఎక్కడ : పండ్ల మొక్కలను సూర్యరశ్మి అందుబాటులో ఉన్నపుడు ఆరుబయట, చలికాలంలో ఇంటి లోపల ఉంచాలి. చలికాలంలో పండ్ల మొక్కలను బయట ఉంచాల్సి వస్తే వాటికి అవసరమైన సూర్యరశ్మి అందేలా చూసుకోవాలి. మొక్కలను లోపలకు బయటకు మార్చే సమయంలో ఓర్పుగా జాగ్రత్తగా మార్పు చేయాలి. మొక్కలను ఇంట్లోకి తీసుకురావడానికి ముందు ఆకులపై ఉండే దుమ్ము ధూళి, ఇతరత్రాలేవీ లేకుండా చూసుకోవాలి. అవసరాన్ని బట్టి పురుగుమందుతో పిచికారీ చేసుకోవాలి. పండ్ల మొక్కలు లేదా పండ్ల చెట్లకు ఇంటి లోపల ఉన్నపుడు ఎక్కువ నీరు అవసరం లేదు. అయితే పొడిగానూ ఉంచొద్దు.

ఇలాంటి చిన్న పాటి జాగ్రత్తలు పాటించి ఇంట్లోనే మొక్కలు పెంచుకోవచ్చు.



ఇట్లా చేద్దాం

దంచిన పసుపు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే డబ్బాలో కొద్దిగా ఎండు మిరపకాయలు, కొంచెం రాళ్ళ ఉప్పు వేసి ఉంచాలి.

మయాంక గోయెల్... అల్ఫ్రెడ్ పి. స్లోన్ ఫౌండేషన్ రైటింగ్ అవార్డు విజేత. ఆమె రాసిన "ఎట్ ది హార్ట్ ఆఫ్ ఎవ్రీథింగ్" అనే స్క్రీన్‌ప్లేకు రైటింగ్ అవార్డును గెలుచుకుంది. బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమతో అనుబంధం ఉన్న కుటుంబంలో పెరిగిన ఆమెకు ఈ అవార్డు ఒక సరైన దిశను చూపించింది. అంతే కాదు స్లోన్ అవార్డు పరిశ్రమలో కొనసాగేందుకు ఓ భరోసా ఇచ్చింది. నష్టాల కంటే ఎక్కువ తిరస్కరణలు ఉండే రంగంలో సాధించిన ఈ విజయం తన కష్టానికి ప్రతిఫలంగా భావిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

ప్రతిభకు దక్కిన గౌరవం



ముంబైలో జన్మించిన మయాంక బాల్యమంతా తన తల్లిదండ్రులు రాసిన కథలు చదువుతూ గడిపింది. పుస్తకాలు, ప్రదర్శనలు, చలనచిత్రాలు ఆమె జీవితంలో భాగమయ్యాయి. 18 ఏండ్ల వయసులో తల్లి, అన్నయ్యను కోల్పోయింది. ఇది ఆమె జీవితంలో అత్యంత విషాద సంఘటన. ఆ దుఃఖం నుండి బయటకు వచ్చేందుకు రచనలను చేయడం మొదలు పెట్టింది. 'ఎట్ ది హార్ట్ ఆఫ్ ఎవ్రీథింగ్' అనే ఓ నాటకాన్ని రాసింది. ఇది తన జీవిత ఆధారంగా రాసిన నాటకం. ఎన్ని రచనలు చేసినా మనం ఎంతో ప్రేమించే వ్యక్తులను వదులుకోవడం అంత సులభం కాదు అనే విషయాన్ని ఆమె అర్థం చేసుకుంది.



లోతైన అధ్యయనం ఉంటేనే

అవార్డు గురించి అడిగినప్పుడు మయాంక "సైన్స్ అనేది మనం సినిమా, టీవీలో తరచుగా చూసే విషయం కాదు. మనం రాసేది ఏదైనా రీసెర్చ్ ఆధారిత కథగా ఉండాలి. అది లోతైన అధ్యయనం చేసినప్పుడు సాధ్యం. ఈ కథను రాయడం కోసం సైన్స్ నిపుణులతో ఎన్నో సమావేశాలు జరిపాను. అనేక చిత్తుప్రతులు ఎంతో శ్రమించాను. నా కష్టానికి ఇలా గుర్తింపు పొందడం ఆనందంగా ఉంది" అన్నది.

ప్రతిష్టాత్మక పోటీలలో...

మయాంకా టిస్చ్ ఫ్యూచర్ స్క్రీన్ రైటర్స్ ఫెలోషిప్ కూడా అందుకుంది. వారి గ్రాడ్యుయేట్ డ్రమాటిక్ రైటింగ్ ప్రోగ్రాం కోసం NYU టిస్చ్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ స్కాలర్‌షిప్‌ను అందజేసింది. ఆమె 1497 ఫీచర్స్ ల్యాబ్, స్క్రీన్‌క్రాఫ్ట్ స్క్రీన్ రైటింగ్ ఫెలోషిం౦ంప్, ఫిల్మ్‌మాటిక్ స్క్రీన్‌ప్లే అవార్డ్స్ వంటి అనేక ప్రతిష్టాత్మక పోటీలలో స్థానం సంపాదించింది. ఆమె రికా x సౌత్ ఏషియన్ రైటర్స్ కమిటీ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లో కూడా పాల్గొంటుంది. దానితో పాటు రైటర్స్ గిల్డ్ ఆఫ్ అమెరికా నుండి స్క్రీన్ రైటర్స్ మార్గదర్శకత్వంలో తన పనిని మెరుగు పరుచుకుంటుంది. ప్రస్తుతం ఆమె భారతీయ టెలివిజన్‌లో చాలా అరుదుగా కనిపించే టీనేజ్ సిట్‌కామ్ కోసం పైలట్‌గా చేస్తుంది.

సీనియర్ క్రియేటివ్ లీడ్‌గా...

టెలివిజన్‌లోకి రాకముందు ఆమె డిజిటల్ అడ్వర్టైజింగ్ ఏజెన్సీ Schbang డిజిటల్ సొల్యూషన్స్‌లో సీనియర్ క్రియేటివ్ లీడ్‌గా మూడేండ్లు పనిచేసింది. అక్కడ ఉన్నప్పుడు మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ఒక చలన చిత్రానికి స్క్రిప్ట్ రాసింది. ఇందులో తన్మయ్ భట్ (భారతదేశపు అత్యుత్తమ స్టాండప్ కామిక్స్‌లో ఒకటి), తనయ్ ఛేడా (ఆస్కార్ విజేత చిత్రం స్లమ్‌డాగ్ మిలియనీర్) నటించారు. ఆమె ఫెవికాల్ కోసం ప్రకటనలు కూడా చేశారు. ఇది భారతదేశంలోని అతిపెద్ద పురాతన బ్రాండ్‌లలో ఒకటి. ఈ ప్రకటనలకు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు కూడా అందుకుంది. డిజిటల్ పోస్ట్‌లు, యాడ్ ఫిల్మ్‌లతో సహా ఫెవికాల్ కోసం 60 ఏండ్ల ప్రచారానికి 80,000 డాలర్లు అందుకుంది.



గొప్ప అనుభవం ఉంది

30 లక్షలకు పైగా ఆన్‌లైన్ ఫాలోవర్లతో ఫొటోబ్లాగ్ హ్యూమన్స్ ఆఫ్ బాంబే కోసం మొట్టమొదటి షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించడానికి కూడా ఆమె రైటింగ్ స్కిల్స్ ఉపయోగించారు. పిల్లలు వీటిని జంబుల్స్ అని పిలుస్తారు. ఆమె దాని కోసం ఒక యానిమేటెడ్ జింగిల్ రాసింది. దీని కంటెంట్ నుండి పోస్ట్-ప్రొడక్షన్ వరకు ప్రతిదీ పర్యవేక్షించింది. మయాంకకు వినోద రచనా రంగంలో గొప్ప అనుభవం ఉంది. ఆమె ఒక అద్భుతమైన రచయిత్రి. కష్టపడి పనిచేస్తోంది. ఆమె ఏది రాయాలనుకుంటే అదే రాస్తుంది. దాన్ని గడువులోగా పూర్తి చేస్తుంది. మయాంక విజయానికి అసలు కారణం ఇదే.

ఫీచర్లు రాసింది

మయాంక ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజ్ నుండి ఇంగ్లీష్ డిగ్రీ పూర్తి చేసింది. సోఫియా పాలిటెక్నిక్ నుండి జర్నలిజం, అడ్వర్టైజింగ్‌లో పీజీ డిప్లొమా పూర్తి చేస్తున్నప్పుడు ది హిందూ పత్రికలో 'లైవ్స్ ఆఫ్ ది ఉమెన్ వాల్యూం 3' కోసం అప్పుడప్పుడు ఫీచర్లు రాసింది. తర్వాత ఎరిన్, ఆరోన్ షోకు మొదటి సీజన్‌లో నికెలోడియన్‌లో షోరన్నర్ అసిస్టెంట్‌గా పనిచేసింది. స్లోన్ ఫౌండేషన్ 'ది ఇమిటేషన్ గేమ్', 'ది మ్యాన్ హూ నో ఇన్ఫినిటీ' వంటి పెద్ద ఉపన్యాసాలు, పరిశోధనలు, చిత్రాలకు మద్దతునిచ్చే ఒక అమెరికన్ ఎన్‌జీఓ.

శాంతి భద్రతల రక్షణలో తెలంగాణ టాప్

నవతెలంగాణ-అడిక్‌మెట్

దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ శాంతి భద్రతల పరిరక్షణలో మొదటి స్థానంలో ఉందని హౌం మంత్రి మహమూద్ అలీ, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ నుంచి లిబర్టీ, అబిడ్స్, చార్మినార్, ఎంజే మార్కెట్, రవీంద్ర భారతి, తెలుగు తల్లి విగ్రహం మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని రాష్ట్ర హౌం మంత్రి ప్రారంభించారు. ఈ ర్యాలీలో బ్లూ కోట్స్, పెట్రో కార్స్, ఇంటర్ సెక్టర్ వెహికల్స్, కెమెరా, క్లూస్ టీం వాహనాలు, వజ్రవాహనాలు, వాటర్ క్యానెల్ వాహనాలు పాల్గొన్నాయి. అలాగే ర్యాలీలో అగ్నిమాపక శకటాలను కూడా ప్రదర్శించారు. ఈ సందర్భంగా హౌంమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ శాఖ ఎంతో పురోగతి సాధించిందన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ మొదటి స్థానంలో ఉందని, శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ నెంబర్ వన్ అని తెలిపారు. సీఎం కేసీఆర్ పోలీస్ శాఖకు మొదటి ప్రాధాన్యత కల్పించి అనేక మార్పులు తెచ్చారని చెప్పారు. సీసీ కెమెరాలు, నూతన పోలీస్ భవనాలు, నూతన టెక్నాలజీ, పోలీస్ వాహనాలు ఇలాంటి అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, తెలంగాణ పోలీసులకు దేశంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, డీజీపీ అంజనీ కుమార్, మూడు కమిషనరేట్ల సీపీలు సీవీ ఆనంద్ స్టీఫెన్, రవీంద్ర, డీఎస్ చౌహాన్, సినీ హీరో నిఖిల్ పాల్గొన్నారు.

పోలీస్ విభాగాల స్టాళ్ల ప్రదర్శన

సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుని ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీస్ విభాగాలు, జైళ్లు, అగ్నిమాపక శాఖలకు చెందిన స్టాళ్ల ప్రదర్శనను మంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పౌరుల భద్రతపై పోలీస్ శాఖ చేపట్టిన పలు అంశాలను తెలియజేసే ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అలాగే సైబర్ సెక్యూరిటీ, రోడ్ సేఫ్టీలపై పోలీస్ శాఖ టాస్కల మధ్య ఎం.ఓ.యూ కుదిరింది. ఈ మేరకు టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా , ఐజీ రమేష్ రెడ్డి, విశ్వజిత్ ఎం.ఓ.యూపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో డీజీపీ అంజనీ కుమార్, హౌం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, ఫైర్ శాఖ డీజీ నాగిరెడ్డి, అడిషనల్ డీజీలు మహేష్ భగవత్, విజయ్ కుమార్, షికా గోయల్, అభిలాష బిస్త్, స్వాతి లక్రా, సంజీవ్ కుమార్ జైన్, సందీప్ శాండిల్య, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ సీపీ డీ.ఎస్.చౌహాన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లైంగికదాడి బాధితురాలికి కుజ దోషం ఉందా?

- ఈ తరహా పరిశీలన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమే : హైకోర్టు ఆదేశాలకు సుప్రీం బ్రేక్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లైంగికదాడి బాధితురాలి జాతకంలో కుజ దోషం ఉన్నదో, లేదో పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు నిలిపేసింది. జ్యోతిష్యం సైన్స్ ఔనా? కాదా? అనే అంశం జోలికి వెళ్లడం లేదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నిందితుని బెయిలు దరఖాస్తుపై విచారణ జరిపేటపుడు ఇటువంటి ఆదేశాలు ఇచ్చి ఉండకూడదని తెలిపింది. ఇది పూర్తిగా సందర్భరహితమైన చర్య అని, వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. అసలు విషయాన్ని దీనితో ముడిపెట్టడాన్ని మాత్రమే తాము పరిశీలిస్తున్నామని తెలిపింది. లైంగికదాడి బాధితురాలికి కుజ దోషం ఉన్నదని నిందితుని తరపు న్యాయవాది అలహాబాద్ హైకోర్టు లక్నో ధర్మాసనంలో వాదించారు. జాతకంలో కొన్ని గ్రహాలు కలవడం వల్ల కుజ దోషం ఏర్పడుతుందని, ఇది సంతోషకరమైన జీవితానికి అడ్డంకిగా నిలుస్తుందని చెప్పారు. ఆమెను పెండ్లి చేసుకోవాలనే ఉద్దేశం నిందితునికి లేదని చెప్పారు. అయితే బాధితురాలి తరపు న్యాయవాది మాట్లాడుతూ, తన క్లయింట్‌కు కుజ దోషం లేదన్నారు. ఈ వాదనలపై హైకోర్టు స్పందిస్తూ, నిందితుడు, బాధితురాలు తమ పుట్టిన తేదీ, సమయంతో కూడిన బర్త్ చార్టులను 10 రోజుల్లోగా లక్నో విశ్వవిద్యాలయంలోని జ్యోతిష్య విభాగం అధిపతికి అందజేయాలని ఆదేశించింది. ఈ ఇద్దరి జాతకాల వివరాలను మూడు వారాల్లోగా సీల్డ్ కవర్లో సమర్పించాలని జ్యోతిష్య విభాగాధిపతిని ఆదేశించింది.

రాజద్రోహ చట్టం సమర్థనీయం కాదు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాజద్రోహం చట్టం రూపంలోకి తీసుకురావాలని, దానికి మరిన్ని కోరలు పెట్టి దండనీయ నేరంగా కఠిన శిక్షలు అమలు చేయాలని లా కమిషన్ చేసిన సిఫారసులను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం, ప్రభుత్వ ఆలోచనలతో విభేదించడాన్ని రాజద్రోహంగా పరిగణించడమనే సంప్రదాయం మధ్యయుగాల నాటి క్రూరమైన అణచివేతకు నిదర్శనమన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 22వ లా కమిషన్ సిఫారసు చేసిన సెడిషన్ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐపీసీ 124 ఏ సెక్షన్ రద్దు చేస్తూ గతేడాది ఇచ్చిన ఉత్తర్వులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. లా కమిషన్ చేసిన ఈ సిఫారసుల సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు పూర్తి భిన్నమైనదన్నారు. బ్రిటీష్ వలస పాలకులు భారతీయులను అణచివేయడం కోసం, వారి ప్రజాస్వామ్య ఆకాంక్షలను అణగదొక్కడం కోసం తెచ్చిన రాజద్రోహం చట్టాన్ని లా కమిషన్ ఏ విధంగా సమర్థిస్తుందని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలోని 19వ అధికరణ ప్రకారం దేశ ప్రజలకు వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కులను ఈ విధమైన సిఫారుసులు హరించి వేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదానికి ప్రధాని మోడీ నైతిక బాధ్యత వహించాలని, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుదర్శన్ మాట్లాడుతూ.. రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఇటీవల భారత రైల్వేలో కవచ్ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాలను అరికట్టనున్నామని ఘనంగా ప్రకటించిన మోడీ, ఇప్పుడు ఈ ప్రమాదానికి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కవచ్ పరిజ్ఞానాన్ని రైల్వే స్టేషన్లు, రైల్వేల్లో ఎందుకు అమలు చేయలేదన్నారు. ప్రయివేటీకరణ పెరిగితే ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, ప్రయివేటు వ్యక్తులు ఆర్థిక విషయాలతో ముడిపెట్టి ఉద్యోగుల సంఖ్యను క్రమేపీ తగ్గించడంతో పని ఒత్తిడి పెరిగి విశ్రాంతి తగ్గుతుందన్నారు. దాంతోపాటు నిరంతరం పర్యవేక్షణ కరువవుతుందని తెలిపారు.

దశాబ్ద కాలంలో ఇంతటి ఘోర ప్రమాదం జరగలేదని అన్నారు. రైల్వే శాఖ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం.. వందలాది మంది ప్రాణాలను బలిగొందన్నారు. దీన్ని ఒక హెచ్చరికలా భావించి ఇప్పటికైనా రైల్వే ప్రయివేటీకరణను కేంద్రం నిలుపుదల చేయాలని సూచించారు. మృతి చెందిన వారికి రూ.కోటి, గాయపడిన వారికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

- సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు
- సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, ఆలిండియా రెజ్లింగ్ ఫెడరేషన అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెజ్లర్లపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. మహిళా రెజ్లర్లకు అండగా నిలుద్దాం..అండగా నిలుద్దాం.., రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై పోక్సో యాక్టు కింద కేసు పెట్టాలి..కేసు పెట్టాలి.., బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి...అరెస్టు చేయాలి... రేపిస్టులకు అండనా?..బాధితులపై కేసులా? సిగ్గుసిగ్గు...' అంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ దహనం చేశారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.సాయిబాబు మాట్లాడుతూ..లైంగిక దాడి ఆరోపణలు వస్తున్నా సొంత పార్టీ ఎంపీ కాబట్టే బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడం లేదని విమర్శించారు. రోజురోజుకీ రెజ్లర్లకు పౌరసమాజం మద్దతు పెరుగుతుం డటం, మరోవైపు కేసు నమోదు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశాలతో అనివార్యంగా బ్రిజ్‌భూషణ్‌పై కేసు నమోదు చేశారన్నారు. ఇప్పటికీ బీజేపీ అతన్ని వెనుకేసుకుని రావడం దుర్మార్గమన్నారు. లైంగిక దాడుల కేసుల్లో అరెస్టులు నివారించడానికి పోక్సో యాక్టును సవరించాలని బ్రిజ్‌భూషణ్ డిమాండ్ చేయడం దారుణమన్నారు. ఆర్ఎస్ఎస్‌కు మహిళలంటే చులకనభావమనీ, మహిళలు ఉన్నతస్థాయికి ఎదగడం బీజేపీ ఏమాత్రం ఇష్టముండదనీ విమర్శించారు. బీజేపీ భావజాలమే అదన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దళితులపైనా, మహిళలపైనా దాడులు తీవ్రమైపోయాయని చెబుతూ పలు ఉదహరణలు చెప్పారు. మూడు నల్ల చట్టాల కోసం ఢిల్లీలో చేసిన పోరాట స్ఫూర్తినే నేడు రెజ్లర్లు ప్రదర్శిస్తున్నారనీ, వారికి న్యాయం జరిగే వరకూ వారి పోరాటానికి సీఐటీయూ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు మాట్లాడుతూ..ఒలింపిక్స్‌లో దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన రెజ్లర్లు చివరకు తమ పతకాలను గంగపాలు చేసే స్థితిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. నెలన్నర నుంచి ఢిల్లీలో రెజ్లర్లు అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. వారి పోరాటానికి రోజురోజుకీ ప్రజామద్దతు పెరుగుతున్నదన్నారు. క్రీడాకారులు కూడా ఒక్కతాటిపైకి వచ్చి మద్దతునిస్తుండటం మంచి పరిణామం అన్నారు. బ్రిజ్‌భూషణ్ అరెస్టు చేసేదాకా ఈ పోరాటం ఆగబోదన్నారు. పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ..జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల ధర్నా శిబిరాలను తొలగించడం దారుణమన్నారు. ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు అనుమతినివ్వ కుండా కేంద్ర ప్రభుత్వం నిర్బంధ కాండను ప్రయోగిస్తున్నదని విమర్శించారు. అయినా రెజ్లర్లు తమ పోరాటాన్ని పట్టుదలతో కొనసాగిస్తున్నారన్నారు. బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆ యూనియన్ ఉపాధ్యక్షులు జయలక్ష్మి మాట్లాడుతూ..ఢిల్లీలో రెజ్లర్లు మహా పంచాయతీ నిర్వహించేందుకు యత్నించగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ప్రపంచ పోటీల్లో గాయపడ్డ క్రీడాకారిణిని పట్టుకుని తనతో సన్నిహితంగా ఉంటే వైద్య ఖర్చులన్నీ భరిస్తానని బ్రిజ్‌భూషణ్ సింగ్ మాట్లాడటం దుర్మార్గమని విమర్శించారు. బేటీ పడావో..బేటీ బచావో అంటూ మహిళలపట్ల ఇలా వ్యవహరించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కోశాధికారి వంగూరు రాములు, కనీస వేతనాల బోర్డు సల హామండలి సభ్యులు జె.మల్లిఖార్జున్, సీఐటీయూ ఆఫీస్ బేరర్లు ఎస్.వీరయ్య, జె.వెంకటేష్, భూపాల్, బి.మధు, జె.మల్లిఖార్జున్, కె.ఈశ్వర్‌రావు, జె.చంద్రశేఖర్, రాజారెడ్డి, ముత్యంరావు, కళ్యాణం వెంకటేశ్వర్లు, వీఎస్.రావు, ఏజే రమేష్, బీరం మల్లేశ్, గోపాలస్వామి, కూరపాటి రమేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.కోటంరాజు, యాటల సోమన్న, పి.సుధాకర్, మందా నర్సింహారావు, కుమారస్వామి, ఆర్.వాణి, ఎం.చంద్రమోహన్, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంలో మనమే నెం1

(మొదటిపేజీ తరువాయి)

అండ్ ఎన్విరాన్‌మెంట్(సీఎస్ఈ) విడుదల చేసిన నివేదికలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. ప్రభుత్వం చేపట్టిన అడవుల పెంపకం, మున్సిపల్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ వంటి అనేక పర్యావరణహిత కార్యక్రమాలను పరిగణలోకి తీసుకున్న సంస్థ, రాష్ట్రానికి అగ్రస్థానాన్ని కట్టబెట్టింది. జాతీయస్థాయిలో పర్యావరణ రంగంలో ఈ గొప్ప గుర్తింపు లభించడం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. పచ్చదనంతో పరిఢవిల్లాలన్న బృహత్ సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రారంభించిన తన మానస పుత్రిక హరితహారం కార్యక్రమంతో పాటు అనేక పర్యావణహితమైన కార్యక్రమాలకు ఈ అరుదైన ఘనత దక్కడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరితహారంతోపాటు ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమయ్యేలా భాగస్వాములైన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం తనదైన విధానాలతో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని, పర్యావరణం విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాల ఫలితమే తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచేందుకు కారణమని అన్నారు. పర్యావరణ విధ్వంసం నుంచి తెలంగాణ ప్రాంతం కోలుకునేలా తొలినాళ్లలోనే కేసీఆర్ దీర్ఘదష్టితో ఈ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి, దాని అమలుకి చూపిన చంచలమైన కషి వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. భవిష్యత్తు తరాల కోసం హరించుకుపోయిన అడవులను పునరుద్ధరించి, రాష్ట్రంలో పచ్చదనాన్ని 22 శాతం నుంచి 33 శాతానికి పెంచడం లక్ష్యంగా హరితహారం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, ప్రజల సహకారంతో ఇది ఒక ఉద్యమ రూపంలో కొనసాగిందన్నారు. అనేక సానుకూల ఫలితాలు అందుతున్న విషయాన్ని అనేక సంస్థలు పలుమార్లు గుర్తించిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు.

హరితహారంతో పాటు ప్రభుత్వం పర్యావరణహితమైన అనేక కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పర్యావరణానికి అత్యంత సవాలుగా నిలిచే పారిశుద్ధ్య నిర్వహణ విషయంలోనూ అద్భుతమైన ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ కార్పొరేషన్లతోపాటు పలు పురపాలికల్లో పేరుకుపోయిన చెత్తను బయో మైనింగ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. హైదరాబాద్ నగరంలో వేస్ట్ టు ఎనర్జీ రంగంలో 24 మెగావాట్ల విద్యుత్తుని ఉత్పత్తి చేస్తూ దేశంలోనే రెండోస్థానంలో నిలిచిందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ద్వారా విద్యుదుత్పత్తి చేయడంలోనూ తెలంగాణ అగ్రగామిగా నిలుస్తున్నదన్నారు.

ప్రభుత్వ ప్రయత్నాలకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, అవార్డులు, ప్రశంసలు రావడం మరింత తమకు స్ఫూర్తిని ఇస్తుందని కేటీఆర్ అన్నారు. ఈ మధ్యనే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బృహత్ ప్రకతి వనాలు, దేశానికే ఆదర్శం అంటూ నిటి అయోగ్ ప్రత్యేక ప్రశంసలు ఇవ్వడాన్ని కూడా కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. భవిష్యత్తు తరాలకు పర్యావరణహిత రాష్ట్రాన్ని అందించాలన్న లక్ష్యం కోసం తమ తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు.

తెలంగాణలోనూ బీజేపీని తుడిచిపెట్టేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అమెరికా పర్యటనలో ఉన్న ఆయన న్యూయార్క్, వాషింగ్టన్, శాన్‌ఫ్రాన్సిస్కోలో కార్యక్రమాలను ముగించుకొని మాన్‌హాటన్ చేరుకోనున్నారు.

కర్ణాటకలో బీజేపీ అన్ని శక్తులను ఒడ్డి పోరాడిందని రాహుల్ చెప్పారు. అయినప్పటికీ.. కాంగ్రెస్ ఆ పార్టీని తుడిచిపెట్టేసిందని వ్యాఖ్యానించారు. తెలంగాణలోనూ అదే జరగబోతోందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల తర్వాత తెలంగాణలో బీజేపీని గుర్తించడం కష్టమని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. అలాగే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లోనూ బీజేపీ కనిపించకుండా పోతుందని వ్యాఖ్యానించారు. బీజేపీ చేస్తున్న విద్వేష రాజకీయాలతో ముందుకెళ్లలేమని దేశ ప్రజలు గుర్తించడమే అందుకు కారణమన్నారు.

2024 ఎన్నికల్లోనూ బీజేపీని ఓడిస్తామని రాహుల్ అన్నారు. ప్రతిపక్షాలు ఏకమయ్యాయని చెప్పారు. అన్ని పార్టీలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఓవైపు బీజేపీ విద్వేషపూరిత సిద్ధాంతం.. మరోవైపు కాంగ్రెస్ ప్రేమపూర్వక సిద్ధాంతం ప్రజల ముందున్నాయని వ్యాఖ్యానించారు.

'గాయత్రీ నగర్' సంక్షేమ సంఘం లే అవుట్ బోర్డు ప్రారంభం



నవతెలంగాణ-వనస్థలిపురం

గాయత్రీ నగర్ ఫేస్ 4 సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన లేఔట్ బోర్డును బీఎన్‌రెడ్డి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. తర్వాత కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యలపై చర్చించి ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులు కృష్ణా వాటర్ పైప్ లైన్ 15 రోజుల్లో ప్రారంభం అవుతుందని అరవింద్ రెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ నగర్ ఫేస్ 4 సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌరిశెట్టి మనోజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు, పార్టీ నాయకులు కొత్త భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

'సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం'



నవతెలంగాణ -నాగోల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని మక్తల్ గ్రామానికి చెందిన నర్సింహాకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.30,000 మంజూరయ్యాయి. ఆదివారం హైదరాబాద్, నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో ఆయన లబ్దిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో కార్పొరేట్ వైద్యం చేయించుకున్న బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వి. కార్యదర్శి మహేష్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌లో
స్వయంగా సమస్యలు తెలుసుకుంటా

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ -వనస్థలిపురం

మార్నింగ్ వాక్ ప్రోగ్రాం పెట్టుకొని స్వయంగా సమస్యలు తెలుసుకుంటానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. వనస్థలిపురం తూర్పు 21 కాలనీలు అన్నీ కలిసి ఒక వెల్ఫేర్ అసోసియేషన్‌గా ఏర్పాటయ్యారు. దీనిలో భాగంగా 21 కాలనీ వాసులకు సంబంధించిన పలువురు సభ్యులు పలు సమస్యల పరిష్కారం కోసం ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలపై కొన్ని రోజుల్లో మార్నింగ్ ప్రోగ్రాం పెట్టుకొని మరి సమస్యలు తెలుసుకుంటానని భరోసా కల్పించారు. దీంతో వారు హర్షం వ్యక్తం చేశారు. అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ రెడ్డి, కోశాధికారి బాదం శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కేవీఎల్ నరసింహారావు, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భారత్ సింగ్, జాయింట్ సెక్రటరీ సుధీర్ రెడ్డి, దీపావళి శ్రీకాంత్, జలంధర్, ప్రవీణ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, సునీల్ కుమార్, మాధవారెడ్డి, అడ్వైజర్లు, ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ కార్పొరేషన్ సమగ్రాభివృద్ధికి బాటలు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- రూ 3.20లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మీర్ పేట్ కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్ల విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఆర్సీఐ రోడ్డు నుండి డీఎస్ఆర్ కాలనీ, లలిత నగర్ మీదుగా నందనవనం వరకు రూ 1.20 లక్షలతో రోడ్డు వెడల్పు పనులకు, రాఘవేంద్ర నగర్ నుండి న్యూ గాయత్రీ నగర్ వరకు రూ. 65 లక్షలతో రోడ్డు విస్తరణ పనులకు, అంబేద్కర్ విగ్రహం నుండి న్యూ గాయత్రీ నగర్ వరకు రూ. 60 లక్షలతో రోడ్డు వెడల్పు పనులకు, ఆటో స్టాండ్ నుండి క్రికెట్ గ్రౌండ్ లైబ్రరీ వద్ద పోస్ట్ బాక్స్ వరకు రూ. 85 లక్షలతో చేపట్టే రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసినట్లు వివరించారు. సీఎం కేసీఆర్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్‌ల సహకారంతో రూ.కోట్లాది నిధులతో మీర్‌పేట్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ లాంటి కనీస సౌకర్యాలతో పాటు పట్టణ ప్రగతిలో భాగంగా సమీకృత మార్కెట్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

గొలుసుకట్టు చెరువులవ అభివృద్ధికి కృషి..

కార్పొరేషన్ పరిధిలోని గొలుసుకట్టు చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే చందనం చెరువును అభివృద్ధి చేశామని, మిగతా రెండు చెరువులు (మంత్రాల చెరువు, పెద్ద చెరువు) కూడా సుందరీకరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, పార్టీ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వివిధ కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

జల్‌పల్లి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అర్జున్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యంజాల అర్జున్ నియమితులయ్యారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అర్జున్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమ కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేసి అధికారంలోకి తీసుక రావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ యువతను ఏకతాటిపై తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. మంత్రి నామీద ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నెతెస్తూ..నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ పార్టీ అధికారంలోకి తీసుకురావటం కోసం శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి, మాజీ ఆర్మీ మెన్ వాసుబాబు, పార్టీ నాయకులు చంద్రంచారి, పరమేశం, బాలరాజు, ఆర్. యాదయ్య, జగన్ రాజ్, సిద్ధు, యూత్ నాయకులు సయ్యద్ ఇద్రిస్, అను, సందీప్, అశ్విన్ కుమార్, అక్బర్, సామ్ ఖాన్, మేరాజ్ పటేల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సాహెబ్ నగర్ బస్తీ సమస్యలు పరిష్కరిస్తా

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్ రెడ్డి రామ్ రెడ్డి



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి డివిజన్ సాహెబ్ నగర్ బస్తీలోని సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి అన్నారు. బస్తీలోని డ్రైనేజీ, కమిటీ హాల్‌ను ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. బస్తీలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం సాహెబ్ నగర్‌కు చెందిన పారందా చెన్నమ్మ మరణించిన విషయం తెలుసుకొని ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. తర్వాత చెన్నమ్మ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డి డివిజన్ అధ్యక్షుడు మకుటం శివ, ఎల్బీనగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ రాజశేఖర్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు కొంగరి నవీన్ కుమార్, బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంగరి నరసింహ, బీఎన్‌రెడ్డి డివిజన్ ఉపాధ్యక్షుడు ప్రారంభ శ్రీనివాస్, కొంగరి మానయ్య, పారంద దర్శన్, పారంద సహదేవ్, కొంగర నర్సింగరావు, కొంగర భిక్షపతి, భూమిగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాప్‌లకు ఉచిత విద్యుత్ అందించాలి



నవతెలంగాణ- చైతన్యపురి

మెడికల్ షాప్‌లకు ఉచిత విద్యుత్‌ను అందించాలని రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రచయిత, సోషల్ వర్కర్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ పెండెం కృష్ణకుమార్ అన్నారు. ఆదివారం బాలాపూర్‌లో శ్రీ సాయి వికాస్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కరోన సమయంలో మెడికల్ షాపుల వారు ప్రాణాలకు తెగించి సేవలందించారు. సెలవు దినాలు లేకుండా నిరంతరం సేవలు అందిస్తున్న మెడికల్ షాపులకు విద్యుత్‌ను ఉచితంగా అందించాలని కోరారు. సెలవు దినాలు లేకుండా నిరంతరం సేవలు అందిస్తున్న మెడికల్ షాపులకు డొమెస్టిక్ స్లాబ్ లో అందించాలన్నారు. కెమిస్ట్‌లకు, ఫార్మసిస్ట్‌లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటుట సంరక్షణ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుట, నీటిని పొదుపుగా వాడి భావితరాలకు అందించడం వంటి కొటేషన్‌తో ఉన్న క్లాత్ సంచులను పలువురికి అందజేశారు.

ప్రజల సంరక్షణే పోలీసుల ధ్యేయం : సీఐ

- వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

ప్రజల సంరక్షణే పోలీసుల ధ్యేయం అని వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం సురక్ష దినోత్సవం భాగంగా వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జలంధర్ రెడ్డి పర్యవేక్షణలో హయత్ నగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ మారుతి దయాకర్‌తో కలిసి సాహెబ్ నగర్‌లోని కమ్యూనిటీ హాల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ దశాబ్ది కాలంలో పోలీస్ డిపార్ట్మెంట్ సాధించిన విజయాలు నెమరు వేసుకొని, సాధించాల్సిన వాటి గురించి చర్చించుకున్నట్లు తెలిపారు. క్రైమ్ ప్రివెన్షన్, క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ సరిగా ఉండే విధంగా సమాజంలో జరుగుతున్నటువంటి సవాళ్లను స్వీకరిస్తూ ముందుకు సాగే విధంగా పోలీస్ వ్యవస్థ చేపడుతున్నటువంటి చర్యలను వివరించారు.

నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- ఘట్కేసర్

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ నీలిమ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం సంస్కృతి టౌన్షిప్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం మాట్లా డుతూ టౌన్షిప్ అందులో పనిచేస్తున్న 300 పైగా సిబ్బం దికి వైద్యం చేసినట్లు తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే వారికి డిస్కౌంట్ కార్డును అందజేసినట్లు తెలిపారు.ఈ కార్డు ఉన్నవారికి సంవత్సరం వరకు ఆసుపత్రిలోని అన్ని సేవలకూ 50% రాయితీ లభిస్తుందని వివరించారు. ప్రతినెలా '9'వ తారీఖున నీలిమ హాస్పిటల్ నందు గర్భిణులకు ఉచితంగా పరీక్షలు, మందులను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరం నిర్వహించడంలో టౌన్షిప్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ సహకారం ఎంతో ఉందన్నారు. అనంతరం సొసైటీ సభ్యులందరికీ ఆసుపత్రి యాజమాన్యం కృతజ్ఞలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్ పాల్గొన్నారు.

సొంత ప్రయోజనాలకే పాధాన్యత ఇస్తున్న మంత్రి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభివృద్ధి కంటే సొంత ప్రయోజనాలకే ఎక్కువ పాధాన్యత ఇస్తుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్థానిక నాయకులు మాజీ వార్డు మెంబర్ దర్గయ్య, నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బీఆర్ఎస్ పార్టీ యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పట్ల పేద ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి సొంత ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ.. ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ మెంబర్ ఎల్మేటి అమరేందర్ రెడ్డి, సాధిక్, అహ్మద్ బామ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

10 న జాతీయ లోక్ అదాలత్

జూన్ 10 వ తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు సంస్థ చైర్మెన్, ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్.మధుసూదన్ రావు. సెక్రటరీ కిరణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు సుమారు 4500 రాజీపడదగిన కేసులు గుర్తుంచినట్లు పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్,రాజీపడదగిన క్రిమినల్,వాహన ప్రమాద, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, భూ వివాదాలు, వినియోగదారుల కేసులు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమన్యాయం, సత్వర న్యాయం పొంది సమయాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు

నవతెలంగాణ-సిటీబ్యూరో

'త్వరలోనే డివిజన్ సమస్యలు పరిష్కరిస్తాం'



నవతెలంగాణ -హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ సుజాతా నాయక్ అన్నారు. డివిజన్‌లోని హనుమాన్ నగర్ కాలనీలో ఆదివారం కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారంతో కాలనీని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు.డివిజన్ మౌలిక సమస్యల పరిష్కారంతో పాటు ఇతర వసతులను కూడా ఏర్పాటు చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఆమె వెంట కాలనీ అధ్యక్షురాలు కల్పనా రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా హస్తినాపురం ఇంచార్జి గంధం శ్రీనివాస్, నాగయ్య, మైకేల్ తదితరులు ఉన్నారు.

యువత ఆదర్శ భావాలు పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

దేశం కోసం యువత ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ సూచించారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీల నుండి యువత బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బడంగ్‌పేట కార్పోరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకుడు నడికుడి యాదగిరి, బీజేవైఎం అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో యువత కాషాయం కండువాలు కప్పుకున్నారు. యువకులు సోషల్ మీడియాలో బీజేపీపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. అనంతరం పార్టీ కోసం నిరంతరం పని చేస్తున్న యువకులకు బీజేవైఎంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ గాయకుడు శంకర్ మహదేవన్‌కు సన్మానం



నవతెలంగాన-సిటీ బ్యూరో

ప్రముఖ గాయకుడు శంకర్ మహదేవన్‌ను కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదివారం సన్మానించారు. స్వర్ ధరోహర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశంలోని ఐదు రాష్ట్రాల్లో స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్‌ను భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ జరుపుతోంది. ఈ సందర్భంగా స్వర్ ధరోహర్ ఫౌండేషన్ అధ్యక్షుడు గులాం మహ్మద్ ఖాన్ మాట్లాడుతూ 'భారతదేశం మొత్తం ప్రపంచానికి భిన్నత్వంలో ఏకత్వానికి ఉదాహరణ.. ఇది నిజం.. మన వారసత్వాన్ని కాపాడుకోవడం బాధ్యత కాదు, వారసత్వాన్ని అనుసరించడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని అన్నారు. స్వర్ ధరోహర్ ఫౌండేషన్ దేశంలోని ఐదు రాష్ట్రాలలో సంగీత ప్రియులు, బహుభాషావేత్తల సంగమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. దీనిని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, స్వర్ ధరోహర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్నాయన్నారు. గోల్కొండ కోటలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ సంగీత కళాకారులు, కవులకు చోటు కల్పించినట్లు తెలిపారు. దేశంలోని ఐదు రాష్ట్రాల సంస్కృతిని ఈ పండుగ చాటి చెబుతోందన్నారు. స్వర్ విరాసత్ మహోత్సవ్, మ్యూజిక్స్ ఫన్ రైటర్, మెజారిటీ లిటరరీ ఫెస్టివల్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని వివరించారు. మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో, ఉత్సవంలో మొదటి రోజు ప్రముఖ గాయకుడు, స్వరకర్త శంకర్ మహదేవన్, రెండవ రోజు దేశంలోని ప్రసిద్ధ కవులు, ముషాయిరాలు నోమన్ షౌక్, డా. తారిఖ్ కమర్, నుస్రత్ మెహదీ, విజయ్ తివారీ, జావేద్ ముసిరి, షాదాబ్, శ్రీ నివాస్ రావ్, జియా టోంకీ, భుసావలి, హైదర్ అమన్ హైదర్, అస్రార్ చందర్వి, రషీద్, అబ్ది, సట్లేజ్ రాహత్, షాహిద్ అంజుమ్, అస్బీ, కోకబ్ జాకీ పాల్గొన్నట్లు తెలిపారు.


స్టార్ క్యాన్సర్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాన-సిటీ బ్యూరో

క్యాన్సర్ వ్యాధిగ్రస్థుల కోసం అనేక క్యాంపులు నిర్వహించడం ద్వారా వ్యాధిని ముందే గుర్తించి, మెరుగైన చికిత్సలను అందించి, వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చూసుకోవాల్సిన అవసరం ఉందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. హైదరాబాద్ ఫైనాన్సిల్ డిస్ట్రిక్ట్ లో స్టార్ హాస్పిటల్స్ వారి అత్యాధునిక క్యాన్సర్ సెంటర్‌ను ఆదివారం చిరంజీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాల్లో మరెక్కడా లేని విధంగా ఇంత ఆధునిక ఉత్తమ పరికరాలు, రోగ నిర్ధారణ విధానాలతో కూడిన ఆధునాతనమైన క్యాన్సర్ చికిత్స కేంద్రాన్ని నెలకొల్పినందుకు స్టార్ హాస్పిటల్ యజమాన్యాని చిరంజీవి అభినందించారు. తర్వాత చిరంజీవి మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో ఉన్న 'చిరంజీవి బ్లడ్ బ్యాంక్' వారిని కూడా కలుపుకొని క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను రెండు రాష్ట్రాల్లో నిర్వహించాలని సూచించారు. అనంతరం డాక్టరు మన్నం గోపిచంద్ మాట్లాడుతూ చిరంజీవి సూచన తమకెంతో స్ఫూర్తిని కలిగిస్తుందని, ఆ కోణంలో తగిన ఏర్పాట్లలో తాము నిమగ్నమై ఉంటామని స్టార్ క్యాన్సర్ కేంద్రం తరపున తమ స్పందన, సమ్మతిని తెలియజేశారు. ఈ క్యాన్సర్ కేంద్రాల్లో గుర్తించబడిన వ్యాధి పీడితులకు ఆ పై సత్వర చికిత్స కు తగిన అవకాశాలను స్టార్ క్యాన్సర్ సెంటర్ సూచిస్తోందని చెప్పారు. అనంతరం క్యాన్సర్‌తో వీరోచిత పోరాటం చేసి, విజయం సాధించిన పలువురు క్యాన్సర్ సర్వైవర్‌లను మెగాస్టార్ చిరంజీవి, స్టార్ క్యాన్సర్ సెంటర్ వైద్య బృందం అభినందనలు తెలియజేసి, ఘనంగా సన్మానించారు. వారి పోరాటాలు, పలువురికి స్ఫూర్తి దాయకం కావాలని ఆకాంక్షించారు.

కమాండ్ కంట్రోల్ భవనం దేశానికి తలమానికం



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణలో కమాండ్ కంట్రోల్ భవనం దేశానికి తలమానికం అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవం పురస్కరించుకుని ఎల్బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డితో పాటు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్‌లు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. తర్వాత పోలీసుల కవాతుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల పరి రక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని, రాష్ట్ర పోలీసు శాఖ సమర్థవంతమైన సేవలను అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో..ఆ ప్రాంతం బాగుపడుతుందని భావించిన ముఖ్యమంత్రి పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు చేశారని గుర్తు చేశారు. అందులో భాగంగా విప్లవాత్మక మార్పులు తేవడంతోపాటు పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారనే అపవాదును తొలగించేందుకు 'ఫ్రెండ్లీ పోలీసింగ్'కు శ్రీకారం చుట్టారన్నారు. 24 గంటలూ విధులు నిర్వర్తించే పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి కూడాకృషి చేశారని తెలిపారు. ప్రతి ఠాణాకు కావాల్సినంత సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ఆధునిక వాహనాలను సమకూర్చడమే కాకుండా, మహిళల భద్రతకు షీ టీంలను రంగంలోకి దించారని గుర్తుచేశారు. అన్ని జిల్లాల్లోనూ మహిళా ఠాణాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి భరోసా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి'




నవతెలంగాణ- నాగోల్

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల్ ఫౌండేషన్ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవర్ధన్ బ్యాట్మింటన్ అకాడమీలో జరిగిన రంగారెడ్డి జిల్లా బ్యాట్మింటన్ ఛాంపియన్ షిప్స్- 2023 తెలంగాణ స్టేట్ జూనియర్, సబ్ జూనియర్ మెన్స్ ఉమెన్స్ వేరేరన్ స్టేట్ సెలక్షన్ ఎంపిక కార్యక్రమానికి శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. ఈ బ్యాట్మింటన్ ఛాంపియన్ షిప్స్ -2023 పోటీలు జూన్ 2 నుండి జూన్ 4 వరకు నిర్వహించిన పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు విన్నర్స్, రన్నర్స్ అండర్-13, అండర్-15, అండర్-17, అండర్-19 జూనియర్స్ అండ్ సీనియర్స్ మరియు 35 ప్లస్, 45ప్లస్, 55ప్లస్, 65ప్లస్, మెన్స్ అండ్ ఉమెన్స్ మొత్తం 650 పోటీ పడ్డారు. అందులో 64 మంది స్టేట్ టీమ్ కు రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసి యేషన్ ఆర్ (ఆర్.డి.బి.ఏ) ప్రెసిడెంట్‌గా పుల్లెంల గోపి చంద్, వైస్ చైర్మన్ గా రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొ రేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త వ్యవహరిస్తు న్నారు. ఈ సందర్భంగా టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తను శాలువతో సన్మానించారు.

ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ విజేతలుగా ఎంపిక అయిన క్రీడాకారులు విన్నర్స్, రన్నర్స్‌కి అభినందనలను తెలియజేశారు. గెలుపు ఓటములు ముఖ్యం కాదన్నారు. ఆటల పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంచుతాయని, ఈ మూడు రోజులు జరిగే పోటీల్లో గెలుపొందిన వారిని, రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయి పోటలకు పంపిస్తారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ , క్రీడాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాలలో స్పోర్ట్స్ స్టేడియంలు కూడా నిర్మిస్తున్నట్లు చెప్పారు. పుల్లెల గోపీచంద్, పీవీ సింధుల లాగా బ్యాడ్మింటన్ లో రాణించి, మన తెలంగాణకు, సీఎం కేసీఆర్‌కు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాసరావు, కోశాధికారి బాబు, ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, సత్య, సామ ప్రభాకర్ రెడ్డి, ఆనంద్, సతీష్, సూర్య గోవర్ధన్, కోచ్‌లు, పిల్లల తల్లీదండ్రులు, రంగారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన విద్యార్థికీ సీటు కేటాయించాలి'



నవతెలంగాణ-తుర్కయాంజల్

కాలేజీలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన విద్యా ర్థికీ సీటు కేటాయించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్ డిమాండ్ చేశారు. తుర్కయాంజల్ మున్సిపాలిటీ రాగన్నగూడలోని గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివానం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం వెంకటేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ధర్మానాయక్ హాజరై మాట్లాడారు. ప్రైవేటు కాలేజీలలో అధిక ఫీజులు పెంచడంతో గిరిజన పేద విద్యార్థులు ఆ ఫీజులు కట్టలేక అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేటు కళాశాలలో పెంచినటువంటి ఫీజులను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికీ కాలేజీలలో సీట్లు ఇవ్వాలని..లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆర్ పాండు నాయక్, ఉపాధ్యక్షులు ఎం. గోపి నాయక్, నేనావత్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

15 లోగా ఉపకార వేతనాల దరఖాస్తులకు అవకాశం

- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోస్టుమెట్రిక్ విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తులకు సర్కారు మరో అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. 2022-23 విద్యా సంవత్సరంలో ఎస్సీ విద్యార్థులు ఫ్రెష్, రెన్యూవల్ స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్టు ఎస్సీ డీడీ వి. యాదయ్య తెలిపారు. ఈనెల 15వ తేదీలోపు అర్హత గల విద్యార్థులు ఈపాస్ వెబ్‌సైట్ (www.telanganaepass.cgg.gov.in) ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ విషయంలో ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల యాజమాన్యం , ప్రిన్సిపల్స్ విద్యార్థులను ప్రోత్సహించి తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నింపే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కార్ఖానా పోలీస్ స్టేషన్‌లో అవగాహన సదస్సు



నవతెలంగాణ కంటోన్మెంట్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పరిష్కరించుకొని ఆదివారం కార్ఖానా పోలీస్ స్టేషన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సుధీర్, సీఐ రవికుమార్, సిబ్బంది పోలీసుల గురించి, పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆయుధాలు గురించి కార్యక్రమానికి వచ్చిన అతిథులకు వివరించారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు, పాఠశాల విద్యార్థులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పోలీసుల సేవలు భేష్..

- మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీ-టీంలు
- పోలీస్ సురక్షా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ, స్నేహపూర్వక విధానం, సమర్థవంతమైన సేవలతో ప్రజలకు మంచి ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తూ ముందుకు సాగుతున్నారని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను శామీర్‌పేట కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు 24 గంటల పాటు పోలీసులు చేస్తున్న కృషి ఎంతో ఉందని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు ఉన్నతాధికారుల నుంచి మొదలుకొని చిన్నస్థాయిలో ఉన్న వారు మంచి వాతావరణంలో ప్రజలు జీవించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇదే తీరున వారి సేవలు ఉండాలని కోరారు. ప్రస్తుతం ఆయా పోలీస్‌స్టేషన్లకు వచ్చే వారికి ఎంతో మర్యాదనిస్తూ ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థను అమలు పర్చడం జరుగుతుందని వివరించారు. తెలంగాణలో పటిష్టమైన వ్యవస్థతో కూడిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం యావత్ దేశంలోనే అగ్ర స్థానంలో నిలుస్తోందని కలెక్టర్ అభినందించారు. షీ టీమ్స్, ప్రతి చోటా పెట్రోలింగ్ కార్స్, బ్లూ కోట్స్, ఫైర్ వెహికిల్స్ తదితరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఫోన్ చేసిన మరుక్షణమే సమస్య పరిష్కార దిశగా పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అలాగే హరితహారం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల్లో పోలీసులు క్రియాశీలకంగా మమేకం అవుతున్నారని, అనేక సామాజిక కార్యక్రమాల్లోనూ భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. అనునిత్యం 24 గంటల పాటు విధి నిర్వహణలో నిమగ్నమై ఉంటూ పోలీసులు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు.

పోలీసు వాహనాలతో భారీ ర్యాలీ

ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి నేరాల నియంత్రణ, మెరుగైన పోలీసింగ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖకు సమకూర్చిన పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీస్ సిబ్బంది నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ ఇతర అతిథులు జెండా ఊపి హెడ్ క్వార్టర్స్ నుంచి ఈ ర్యాలీని ప్రారంభించారు పోలీసులు వాహనాలతో పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, డీసీపీ సందీప్ , ఏసీపీ రామలింగ రాజు పోలీస్ సిబ్బంది, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

బన్సిలాల్‌పేట్ డివిజన్‌లో సమస్యలను పరిష్కరిస్తాం

- మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్
- అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ-బేగంపేట్

బన్సిలాల్‌పేట్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఆదివారం బన్సీలాల్ పేట్ డివిజన్ డీ క్లాస్‌లో మంత్రి సొంత నిధులతో నిర్మించిన ఆర్చి, రూ. 71 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ముందుగా మంత్రికి స్థానికులు బోనాలు, డప్పు చప్పుళ్ళ తో ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా సీసీ నగర్‌లో రూ. 96.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. బండ మైసమ్మ నగర్‌లోని అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం డీ క్లాస్‌లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీవరేజ్, వాటర్ లైన్ సమస్యలను పరిష్కరించాలని కోరగా, పనులు మంజూరైనాయని, త్వరలోనే పైప్ లైన్ పనులను పూర్తి చేసి సీసీ రోడ్లను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెలలో జరిగే సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల నాటికి డీ క్లాస్‌లో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డీ క్లాస్ కమ్యూనిటీ హాల్ పై కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరో ఫ్లోర్ నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. పక్కనే ఉన్న బండ మైసమ్మ నగర్ డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరగా, వారం రోజులలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా త్వరలోనే అర్హులైన వారిని గుర్తించి కేటాయిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత లక్ష్మీపతి, బీఆర్ఎస్ పద్మారావు నగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ అధికారి శశాంక్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు అబ్బాస్
- ప్ల కార్డులతో నిరసన ర్యాలీ



నవతెలంగాణ-ధూల్ పేట్

దేశానికి గోల్డ్ మెడల్స్ తీసుకొచ్చిన మహిళా రెజ్లర్లు పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆలిండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బీజేపీ ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.డి అబ్బాస్ డిమాండ్ చేశారు. రెజ్లర్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ అధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం ఐ.ఎస్ సదన్ సంతోష్ నగర్ చౌరస్తా వద్ద నిర్వహించారు. ప్లకార్డులు, ఎర్ర జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ జిల్లా సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి ఐ.ఎస్ సదన్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 రోజులకు పైగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద తమకు న్యాయం చేయమని దేశానికే పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన రెజ్లర్లు చేస్తున్న పోరాటం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివరించడం తగదన్నారు. వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన బీజేపీ ఎంపీ పై చర్యలు తీసుకోకుండా రెజ్లర్లపై పోలీసుల దాడులను చేయించడాన్ని ఖండించారు. ప్రజా సంక్షేమం అంటూ, ప్రజలను మభ్య పెడుతూ మోసం చేస్తుందన్నారు. కేంద్రం తమ వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. వీరి న్యాయమైన పోరాటానికి రాష్ట్ర ప్రజలు అందరూ అండగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. రెజ్లర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో అన్ని రంగాల ప్రజలు పాల్గొనాలని కోరారు . పార్టీ మహిళా నాయకురాలు పి. శశికళ మాట్లాడుతూ నిత్యం బేటి బచావో - బేటి పడావ్ అని ఉపన్యాసాలను ఇచ్చే మోడీ సర్కార్ మహిళలు, మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ పై చర్యలు తీసుకోకపోవడం ద్వారా పాలకులు తమ మనువాద వైఖరిని బట్టబయలు చేసినట్టు దుమ్మెత్తి పోశారు . తక్షణం చార్జి షీట్ ఓపెన్ చేసి ఎంపీని రిమాండ్ కు పంపాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. నాగేశ్వర్, ఎల్. కోటయ్య, జిల్లా కమిటి నాయకులు అబ్దుల్ సత్తార్, బాలు నాయక్, శశికళ, లతీఫ్, కిషన్, కృష్ణ, జంగయ్య, కార్యకర్తలు నాగమణి, కవిత, శ్రీను, ఆంజనేయులు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

- నేరేడ్‌మెట్ సీఐ నాగరాజ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాలనీలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకారం అవసరమని నేరేడ్‌మెట్ సీఐ నాగరాజ్ కోరారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ రోడ్ నెంబర్ 1లో శనివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు కొన్ని కార్ల అద్దాలు ధ్వంసం చేశారు.కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ వెంటనే స్పందించి నేరేడ్‌మెట్ సీఐకు సమాచారం అందించారు. అందుకు స్పందించిన పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో స్ట్రీట్ లైట్స్, డ్రయినేజీ తదితర సమస్యలను పరిష్కారం చేస్తానని చెప్పారు. సెక్టర్ 3 సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఉపాధ్యక్షులు సాయి సురేష్, రమేష్,శివ , కాలనీ వాసులు సాయి గౌడ్, విజయలక్ష్మి, రమేష్,రాజీ రెడ్డి,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థతోనే నేరాలు నియంత్రణ

- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థతోనే నేరాల నియంత్రణ సాధ్యమైందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం గహ సముదాయంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన పోలీస్ సురక్ష దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనితీరు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసులు సఫలీకృతమయ్యారని అన్నారు. ప్రతి కాలనీలో, ప్రధాన రహదారు లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలను నియంత్రిం చుటలో పోలీసు వ్యవస్థ పనితీరు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జోన్ ఏసిపి నరేష్ రెడ్డి, కాప్రా డిప్యూటీ కమిషనర్ ఎన్ శంకర్, నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, వెం కటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, కాటిపల్లి రవీందర్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, తండా వాసుదేవ్ గౌడ్ పాల్గొన్నారు.

SUMMON/NOTICE

IN THE COURT OF THE HONOURABLE ADDL. DISTRICT JUDGE AT GODAVARIKHANI

M. V. O. P. No. 34 OF 2021

Between:-
MD. SHARIFUDDIN, ... Petitioner

//And//

1] Mohd. Isamuddin @ Isam,
2] BHUPATHI VENKATA SWAMY SAI RAJU,
3] National Insurance Company Ltd. ...Respondents

To,

R-1] Mohd. Isamuddin @ Isam, S/o. Hydersab, age: - Major, Occupation: Driver of Heavy Truck bearing No. AP-16-TU-9489, R/0. Padmavathinagar, Allapur, Erragadda, Hyderabad,

R-2] BHUPATHI VENKATA SWAMY SAI RAJU, S/o. Not known to the Petitioner, Age: - Major, Occupation: - Driver of Heavy Truck bearing No. AP-16-TU-9489, R/o. Srisainagar, Vijayawada,

Whereas the above named Petitioner has filed a MVOP for compensation for the accident occurred on 26/02/2019 at 19.35 hrs at Siripuram Barrage cross roads in which the vehicle bearing No. AP-16- TU-9489 was parked without taking any precautions.

Though several notices were sent to you on the above said address, the same were returned un-served. Therefore you are hereby summoned to appear before this court on 07/06/2023 at 10.30 AM in person or through a pleader to give reply in the above suit, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //

-Sd-
S. SANJAY KUMAR,
Advocate,
#19-1-103/4,
Markandeya Colony,
Godavarikhani- 505209,
Cell No.9849161321.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు షురూ కానున్నాయి. 2022-23 విద్యా సంవత్సరానికిగాను ప్రాక్టికల్ పరీక్షలకు హజరు కాని విద్యార్థులు, ప్రాక్టికల్ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. హాల్ టికెట్లను సంబంధిత జూనియర్ కాలేజీల లాగిన్‌లో పొందుపర్చినట్టు ఇప్పటికే జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దాసరి ఒడ్డెన్న ప్రకటించిన విషయం తెలిసిందే. అంతేగాక అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందజేయాలని సూచించారు. విద్యార్థులందరూ పరీక్షకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. జిల్లాకు సంబంధించి ఫలక్‌నుమా బాలుర జూనియర్ కళాశాల, ఎం.ఎ.ఎం బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల వైఎంసీఏ తదితర కళాశాలలను పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించారు. ఇదిలావుంటే ఈనెల 12 నుంచి 20వ తేదీ వరకు థియరీ పరీక్షలు జరగనుండగా.. 21న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష, 22న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జరగనుంది.



తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శం

- జవహర్‌నగర్ ఎస్సై అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని, సమాజంలో నెలకొన్న రుగ్మతులకు వెలికితీయడంతో పోలీసుల పాత్ర కీలకమైందని జవహర్ నగర్ ఎస్సై అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేషన్‌లోని నాచారం ఫైర్ విక్టమ్ కాలనీలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'సురక్షా దినోత్సవం' కార్యక్రమాన్ని కాలనీవాసులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం షీటీమ్స్ ఏర్పాటుతో మహిళల్లో మరింత భద్రతా భావం పెరిగిందని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు పెరిగాయని అన్నారు. తెలంగాణలో ఎక్కడ దొంగతనం జరిగినా క్షణాల్లో పట్టే టెక్నాలజీ పెరిగిందని, అధునాతన పోలీస్ స్టేషన్‌లు దేశంలో ఎక్కడా లేవని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తును మార్గనిర్దేశం చేసుకోవాలని సూచించారు.కాలనీ అధ్యక్షుడు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, సభ్యులు దశరథ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అవినాష్రాథోడ్, అర్జున్, పరమేషాచారి, అంజనీకుమార్, నర్సింహ, స్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-సిటీబ్యూరో



చాపకింద నీరులా వ్యాపిస్తున్న వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్సలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చనే లక్ష్యంతో కిమ్స్ సన్‌షైన్, సికింద్రాబాద్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం వెస్ట్‌మారెడ్‌పల్లిలోని పద్మశాలి కళ్యాణ మండ పంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో గ్యాస్ట్రోఎంట్రాలజీ, జనరల్ మెడిసిన్, ఈఎన్‌టి, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, ఫల్మోనాలజీ, ఆప్తమలజీ, డెంటల్, గైనకాలజీ వంటి పది విభాగాల డాక్టర్లు క్యాంప్‌కు వచ్చిన వారిని పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వైద్య సలహాలను సూచించారు. క్యాంపులో బీపీ, షుగర్, బీఎండి, ఈసీజి, ఫల్మోనరీ, న్యూరోపతి (స్క్రీనింగ్) పరీక్షలు నిర్వహించారు. ఇలాంటి మెగా మెడికల్ క్యాంప్‌లను ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని డాక్టర్లు సూచించారు. మెగా మెడిక్ క్యాంప్‌లో 400 మందికి పైగా పాల్గొన్నారని మార్కెటింగ్ జీఎం సంతోష్ తెలిపారు. క్యాంప్‌లో డాక్టర ప్రశాంత్, డాక్టర్ నివేదిత, డాక్టర్ హవ్య, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సుధాంశ్, డాక్టర్ పరిమల, డాక్టర్ హర్ష, డాక్టర్ కీర్తన తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నగర్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా : క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నాలుగో వార్డ్‌లోని లక్ష్మీ నగర్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్ హామీ ఇచ్చారు. లక్ష్మీ నగర్‌లో శనివారం రాత్రి బస్తీ నిద్ర కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా క్రిశాంక్ స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు, స్థానికులు లక్ష్మీనగర్ రూట్‌లో ఆర్టీసీ బస్సు సర్వీసును పున ప్రారంభిం చాలని, బస్తీలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను కొత్త ప్రదేశానికి మార్చాలని, ఇంటి స్థలాలకు పట్టాలు ఇప్పించాలని, వృద్ధులకు పింఛన్లు ఇవ్వాలని కోరారు. క్రిశాంక్ సానుకూ లంగా స్పందించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్, విద్యుత్ శాఖ అధికారులను కలిసి వినతి పత్రం అందజేస్తానని చెప్పారు. కాగా జూన్ 9న మడ్‌ఫోర్ట్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎం. అశోక్, జ్ఞానేశ్వర్, జై కుమార్, భాస్కర్, గంగారాం, సాయి, వినీత్, సతీష్ కిషోర్, రోహిత్, మోని, రఘు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో వేర్వేరు చోట్ల ఇద్దరు పిల్లల కిడ్నాప్

- 2 గంటల్లో ఛేదించిన మహంకాళి పోలీసులు

నవతెలంగాణ-బేగంపేట్



హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం వేరు వేరు చోట్ల ఇద్దరు పిల్లలు కిడ్నాప్‌కు గురికావడం సంచలనం రేపింది. సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ వద్ద ఓ పాపతో పాటు సుల్తాన్ బజార్‌లో ఓ బాబును ఇద్దరు నిందితులు కిడ్నాప్ చేశారు. అయితే ఈ కిడ్నాప్‌లను మహంకాళి పోలీసులు రెండు గంటల వ్యవధిలోనే ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అలాగే ఇద్దరు చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఉత్తర మండలం డీసీపీ చందనా దీప్తి మహంకాళి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ ప్రాంతంలో కాళీ అనే వ్యక్తి 30 ఏండ్లుగా కుటుంబంతో కలిసి వివిధ రకాల వస్తువులు విక్రయిస్తూ ఫుట్‌పాత్‌పై ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఏడుగురు సంతానం. ఐదుగురు బాలికలు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. శనివారం రాత్రి ప్యారడైజ్ ఎదురుగా ఉండే దాదూస్ స్వీట్స్ ముందు ఫుట్‌పాత్‌పై వారు పడుకున్నారు. అయితే ఆదివారం తెల్లవారు జామున 3.40 గంటల సమయంలో ఆటోలో వచ్చిన ఓ పురుషుడు, మరో మహిళ మూడున్నరేండ్ల కాళీ కుమార్తె కరిష్మాను అపహరించుకుని వెళ్లారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి దీన్ని గమనించి కరిష్మా కుటుంబ సభ్యులకు విషయం చెప్పాడు. నిందితులు ఆటోలో ఎంజీరోడ్డు మీదుగా వెళ్లి పోయారు. అనంతరం కాళీ మహంకాళి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే ఉత్తర మండలం డీసీపీ చందన దీప్తి మహంకాళి పోలీసులతో పాటు మార్కెట్ పోలీసులను అలర్ట్ చేశారు.

ఇదిలా ఉండగా బాలికను అపహరించిన నిందితులు నేరుగా అబిడ్స్ వైపు వెళ్లారు. అనంతరం హనుమాన్ టెకీ ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై నివసిస్తూ అబిడ్స్‌లోని గ్రాండ్ హోటల్లో స్వీపర్లుగా పనిచేసే దంపతుల 7 నెలల కుమారుడు శివకుమార్‌ను ఎత్తుకెళ్లారు.



సీసీ కెమెరాల సాయంతో..

కిడ్నాప్ ఫిర్యాదు అందగానే ఉత్తర మండలం డీసీపీ చందనా దీప్తి ఆదేశాల మేరకు మహంకాళి ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాస్, ఎస్సై శ్రీకాంత్, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరావు తదితరులతో పాటు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. ఆటో ప్రయాణించిన మార్గంలో ఉండే సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ మేరకు రెండు గంటల్లోనే ఫలక్‌నుమా ప్రాంతంలోని ప్రధాన నిందితుడి ఇంటి వద్ద ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. రెండు గంటల్లోనే కేసును ఛేదించి ఇద్దరు చిన్నారులను రక్షించడం పట్ల పోలీసులను డీసీపీ అభినందించారు.

పథకం ప్రకారమే కిడ్నాప్...

నిందితులిద్దరూ పథకం ప్రకారమే కిడ్నాప్ చేసినట్టు తెలుస్తోంది. ఫలక్‌నుమాకు చెందిన షేక్ ఇమ్రాన్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నిజామాబాద్ జిల్లా నాగారం దొడ్డి కొమురయ్య కాలనీకి చెందిన సలీం భార్య పర్వీన్ గహిణి. కాగా ఆమె రెండు రోజుల క్రితం ఇంట్లో భర్తతో గొడవపడి హైదరాబాద్‌కు వచ్చింది. శనివారం రాత్రి పర్వీన్ కోటి బస్టాండ్ ప్రాంతంలో ఉండగా ఆటో నడిపిస్తున్న షేక్ ఇమ్రాన్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి పిల్లలను కిడ్నాప్ చేయాలని పథకం వేశారు. ఇద్దరూ మద్యం సేవించి తెల్లవారు జామున ప్యారడైజ్, హనుమాన్ టెకీ ప్రాంతంలో ఇద్దరు పిల్లలను కిడ్నాప్ చేశారు.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACES ETC IN CONNECTION WITH THE DISPUTANTS (Rule 50 of the AP Chit Funds Rules 2008) BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT RR DISTRICT, TELANGANA. PRESENT: SRI G STHITA PRAJNA, MBA, LL.M.

DISPUTE No: 686 of 2022

BETWEEN
M/S KOPPURAVURI CHITFUND PVT LTD, KOTHAPET, Represented by its FOREMAN.
1. Sri Kotha Sandeep, S/o K Kasiviswanatham, Occ: Business, R/o H No 11-110/1, Azad Nagar, Kodada, Suryapet Dist.
2. Sri J Kiran Babu, S/o J Rudraiah, Occ: Govt Teacher, R/o H No 17-95,Lenin Nagar, Huzur Nagar, Nalgonda Dist.,
3. Sri D Venkat Reddy, S/o D Rami Reddy, Occ: Business, R/o H No 2-48, Mellacheruvu (V). Gudimalkapuram, Huzur Nagar, Nalgonda Dist..
4. Sri Ch Venkateswara Rao, S/o Ch Seshadri Rao, Occ: Service R/o H No 17-6/1, Saiprabath Nagar, Huzur Nagar, Nalgonda Dist.,

VERSUS

Whereas the above named petitioner has made an application for reference of the dispute with regard to nonpayment of subscription amount which is required to be examined under the provision of section 64 of the Chit Fund ACT, 1982.
As on date of Filling the Disputed Claim is Rs 6,05,050/-
You are here by directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, R R District at II floor, Sony Complex, Prashanth Nagar, i.e., Kukatpally, Hyderabad-72 in person duly on date 13-06-2023 at 11:00AM. Filling which the case will be disposed on its merits as ex-parte.

// BY ORDER OF THE APPELLATE AUTHORITY //
KOPPURAVURI CHITFUND PVT LTD

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACES ETC IN CONNECTION WITH THE DISPUTANTS (Rule 50 of the AP Chit Funds Rules 2008) BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT RR DISTRICT, TELANGANA. PRESENT: SRI G STHITA PRAJNA, MBA,LL.M.

DISPUTE No:689 of 2022

BETWEEN
MIS KOPPURAVURI CHITFUND PVT LTD, KOTHAPET, Represented by its FOREMAN.
1. Sri Kotha Shankar, S/o K Lakshminarayana, Occ: Business, R/o H No 3-7,Main Road. Boddarai Bazar, Vepalasingaram (V). Huzur Nagar, Nalgonda Dist..
2. SriT Saida Rao, S/o T Venkata Ramaiah, Occ: Service, R/o Near Ramalayam, Machavaram (V), Piduguralla, Guntur Dist.,
3. Sri K Bikshapathi, S/o K Satya narayana, Occ: Business, R/o H No 16-62,Saiprabath Nagar, Huzur Nagar, Nalgonda Dist.,
4. Sri K Sandeep, S/o K Kasiviswa natham, Occ: Business R/o H No 11-110/1,Azad Nagar, Kodada, Suryapet Dist.,

VERSUS

Whereas the above named petitioner has made an application for reference of the dispute with regard to nonpayment of subscription amount which is required to be examined under the provision of section 64 of the Chit Fund ACT, 1982.
As on date of Filling the Disputed Claim is Rs 6,85,654/-
You are here by directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, R R District at II floor, Sony Complex, Prashanth Nagar, i.e., Kukatpally, Hyderabad-72 in person duly on date 13-06-2023 at 11:00AM. Filling which the case will be disposed on its merits as ex-parte,

BY ORDER OF THE APPELLATE AUTHORITY //
KOPPURAVURI CHITFUND PVT LTD

IN THE COURT THE HON'BLE IX ADDL DISTRICT JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR O.S.NO. 845 OF 2022

Between:-
Kavali Balaiah @ Kavali Chinna Balaiah ...Plaintiffs
And
Kavali Satyanarayana & others ...Defendants
To
1. Baddam Chenna Reddy S/o. Baddam Venkat Reddy, aged about 60 years, occ: Agriculture, R/o. PeddaMangalaram Village, Moinabad mandal, R.R.District.
2. Konda Venkat Reddy S/o. Late Pratap Reddy, aged about 48 years, Occ: Agriculture, R/o. Pedda mangalaram Village, Moinabad Mandal, R.R.District.
3. Nanji Patel S/o. Late Jadav ji Patel, aged about 85 years, Occ: Business, R/o. Flat No.105, Pancharatna Apartments, Tilak Road, Abids, Hyderabad.
4. NITI Enterprises Rep.by its Partners, Sri. Rajani Kanth Patel, aged about 61 years, Occ: Business, R/o. H.No.17-1-388/C/1, Vinaynagar Colony, Santhosh Nagar, Hyd-059 and Sri. Suresh Patel S/o. Jivaram Bahi Patel, aged about 45 years, Occ: Business, r/o. Block No.303/304, Kapadia Apartments, Raghunath Bagh, Kandha Swamy lane, Hyderabad.
5. Mohammed Abdul Faisal S/o. Mohammed Abdul Aleem, aged about 35 years, Occ: Business, R/o. H.No.4-8-14, Kisan nagar, MahabooNagar, T.S.
6. Smt. Farzana Begum W/o Mohammed Shafi Ahmed, aged about 45 years, Occ: House wife, R/o. H.No.11-4-641, Mogal Meliorate A.C. Guards, Khairtabad, Hyderabad.
7. Smt. Kavali Ramadevi W/o. Yaddula Balaraju, aged about 33 years, Occ: House hold, R/o. H.No.1-25, Thanda Road, Kothakota, Natavalli, Mahaboob Nagar, T.S. 509 104.
Dear Sir/ Madam
Please take notice that the above petition is posted to 12-06-2023 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 12-06-2023 by 10-30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//

D. Sangappa
B.sc,LLB, Advocate
Plot No.61 & 62, Flat No.102
Saibalaji Residency
N.F.C Colony, Bandlaguda Jagir
Gandipet (M),R.R.Dist- 86
Cell : 9666135775

IN THE COURT THE HON'BLE IX ADDL DISTRICT JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR I.A.NO.1226 OF 2022 IN O.S.NO. 845 OF 2022

Between:-
Kavali Balaiah @ Kavali Chinna Balaiah ....Petitioners/Plaintiffs
And
Kavali Satyanarayana & others ....Respondents/ Defendants
To
1. Baddam Chenna Reddy S/o. Baddam Venkat Reddy, aged about 60 years, occ: Agriculture, R/o. PeddaMangalaram Village, Moinabad mandal, R.R.District.
2. Konda Venkat Reddy S/o. Late Pratap Reddy, aged about 48 years, Occ: Agriculture, R/o. Pedda mangalaram Village, Moinabad Mandal, R.R.District.
3. Nanji Patel S/o. Late Jadav ji Patel, aged about 85 years, Occ: Business, R/o. Flat No.105, Pancharatna Apartments, Tilak Road, Abids, Hyderabad.
4. NITI Enterprises Rep.by its Partners, Sri. Rajani Kanth Patel, aged about 61 years, Occ: Business, R/o. H.No.17-1-388/C/1, Vinaynagar Colony, Santhosh Nagar, Hyd-059 and Sri. Suresh Patel S/o. Jivaram Bahi Patel, aged about 45 years, Occ: Business, r/o. Block No.303/304, Kapadia Apartments, Raghunath Bagh, Kandha Swamy lane, Hyderabad.
5. Mohammed Abdul Faisal S/o. Mohammed Abdul Aleem, aged about 35 years, Occ: Business, R/o. H.No.4-8-14, Kisan nagar, Mahaboo Nagar, T.S.
6. Smt. Farzana Begum W/o Mohammed Shafi Ahmed, aged about 45 years, Occ: House wife, R/o. H.No.11-4-641, Mogal Meliorate A.C. Guards, Khairtabad, Hyderabad.
7. Smt. Kavali Ramadevi W/o. Yaddula Balaraju, aged about 33 years, Occ: House hold, R/o. H.No.1-25, Thanda Road, Kothakota, Natavalli, Mahaboob Nagar, T.S. 509 104.
Dear Sir/ Madam
Please take notice that the above petition is posted to 12-06-2023 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 12-06-2023 by 10-30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//

D. Sangappa
B.sc,LLB, Advocate
Plot No.61 & 62, Flat No.102
Saibalaji Residency
N.F.C Colony, Bandlaguda Jagir
Gandipet (M),R.R.Dist- 86
Cell : 9666135775

సంస్కృత అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయండి : కట్ట శేఖర్

నవతెలంగాణ-ఓయూ:



తెలంగాణ రాష్ట్రంలో సంస్కృత విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలంగాణ ప్రయివేటు లెక్చరర్ సంఘం అధ్యక్షుడు కట్ట శేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో సంస్కృత సబ్జెక్టును తప్పనిసరి లాంగ్వేజ్ సబ్జెక్టుగా చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న సంస్కృత అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్‌కి 12 నెలల వేతనం ఇచ్చేటట్టుగా కళాశాల యాజమాన్యానికి ఇంటర్మీడియట్ అధికారులు సర్క్యులర్ జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసులు అందిస్తున్న సేవలో భాగంగా, సురక్ష దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం జరుపుకున్నారు. అందులో భాగంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, అధికారులతో కలిసి స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ విభాగాల పనితీరును పరిశీలించి, నేరాలు అదుపు చేయటంలో పోలీసుల శ్రమ ఎంతో ఉందని వారిని అభి నందించారు. ఎమ్మెల్యేతో పాటు జీహెచ్ఎంసీ సర్కిల్ 19డిప్యూటీ కమిషనర్ రమేష్, యూసుఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్యరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు మహిళలు ఉద్యమించాలి

• భారత జాతీయ మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు పి.ప్రేమ్‌పావని పిలుపు

నవతెలంగాణ-హిమాయత్ నగర్



దేశ జనాభాలో 50శాతం ఉన్న మహిళలు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం జరిగే వరకు నిరంతరం ఉద్యమించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు పి.ప్రేమ్‌పావని పిలుపునిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డిభవన్ వద్ద మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ) 70వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ హైదరాబాద్ జిల్లా సమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పి.ప్రేమ్ పావని ముఖ్య అతిథిగా పాల్గొని, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..భారత రాజ్యాంగం పురుషులు, మహిళలకు సమాన హక్కులను కల్పించిన ప్రభుత్వాలు వాటిని అమలు పరచకుండా మహిళలను లోతైన లింగ వివక్షకు గురి చేస్తున్నాయని, ఇది మహిళల జీవితాలపై క్రూరమైన నష్టాన్ని కలగజేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లింగ సమానత్వంతో పాటు విద్య, ఉపాధి, ఆరోగ్యం, రాజకీయ సాధికారత, చట్టపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జాతీయ ఉపాధ్యక్షురాలు డా.కె.రజని మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం రాజకీయాల్లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కోరుతుందని, మహిళా సాధికారతకు రాజకీయ భాగస్వామ్యం ప్రధాన మార్గమని తెలిపారు. భేటీ పడావో-భేటి బచావో అంటున్న ప్రధాని మోడీ భేటీ చట్ట సభలకు వెళ్ళండి అని ఎందుకు అనడం లేదని ఆమె ప్రశ్నించారు.చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెడితే బీజేపీ అడ్డుకుందని ఆమె మండిపడ్డారు.సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగే పార్లమెంట్ సమా వేశాల్లో చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆమోదిం చాలని లేకుంటే వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మహిళలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పడాల నళిని మాట్లాడుతూ..ప్రధాని మోడీ పాలనలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని, దేశవ్యాప్తంగా మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఛాయాదేవి మాట్లాడుతూ..మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బీజేపీ ఎంపీ బ్రీజ్ భూషణ్ శరన్‌సింగ్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీ బ్రీజ్ భూషణ్ శరన్‌సింగ్ లాంటి నేరస్తులను బీజేపీ రక్షించుకోవడం సిగ్గు చేటన్నారు.మహిళా మల్లయోధుల నిరసనకు ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ పూర్తి సంఘీభావం తెలుపుతుందని, న్యాయం జరిగే వరకు ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వ హిస్తుందని ఆమె హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు షహనా అంజుమ్, కార్యదర్శి శక్రి భాయి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.కరుణ కుమారి, మహిళా నేతలు శ్రీదేవి, జ్యోతి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ 20 సింపోజియంను ప్రారంభించిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జాతీయ సింపోజియంను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, యూసఫ్ గూడలోని నిమ్స్‌లో ఆదివారం 11 గంటలకు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. దత్తాత్రేయ మాట్లాడుతూ, విశేషంగా భారతీయ మజ్దూర్ సంఘ (బిఎంఎస్)లేబర్20లో భారతీయ భాగస్వామ్యానికి అధ్యక్షత వహించటం సంతోషమన్నారు. ఇది జాతీయ, అంతర్జాతీయ ఫోరంలలో దేశానికి, దేశంలో ఉన్న అసంఘటిత రంఘ కార్మికులకు దోహదపడుతుందన్నారు. దేశంలో అసంఘటిత రంగ కార్మికులకు, సామాజిక భద్రత అవసరమని భావించి, ఈఎస్ఐ, పీఎఫ్ స్కీములకు తాను కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కృషి చేశానని గుర్తు చేశారు. అనంతరం ఢిల్లీ నుంచి హాజరైన భారతీయ మజ్దూర్ సంఘ జాతీయ సంఘటన కార్యదర్శి బి.సురేంద్రన్ బీఎంఎస్ భారతదేశంలోని అన్ని ఇతర సెంట్రల్ ట్రేడ్ యూనియన్లను కలుపుకొని, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో భాగస్వామ్యం వహిస్తూ, భారత అధ్యక్షతన సాధ్యమైనంత స్వతంత్రంగా నిర్వహిస్తున్నదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అసంఘటిత రంఘ కార్మిక సమస్యలపై, విధానపరమైన సిఫార్సులను విశ్లేషించి ఆమోదించటం, అమలు చేయటం ఎల్20 యొక్క లక్ష్యం అన్నారు. సింపోజియంలో పాల్గొన్న వివిధ లేబర్, ఈఎస్ఐ, పిఎఫ్ కమిషనర్‌లు బిఎంఎస్, టిటియుసి, హెచ్ఎంఎస్, హెచ్ఎం కెపి, తో సహా వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు అనేక సమస్యలపై ఎల్20 సింపోజియంలో చర్చించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న జాతీయ సింపోజియం అసంఘటిత కార్మికుల జీవితాలను మెరుగుపరిచే మార్గాలు, తగిన సామాజిక భద్రత కల్పించడం కొరకు దోహదపడుతుందని తెలంగాణ అసంఘటిత కార్మిక సంక్షేమ బోర్డు సభ్యులు న్యాయవాది బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.రవీంద్రరాజు వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈపీఎఫ్ ట్రస్ట్ మల్లేశం, బిఎంఎస్ కేకేఎస్ సభ్యులు వి.సుబ్ర హ్మణ్యం, ఏ రవిశంకర్, కె.వి రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు బి రవీంద్ర రాజు వర్మ, ప్రధాన కార్యదర్శి టి రామిరెడ్డి, కార్యద ర్శులు జయరామ్మోహన్, లక్ష్మీనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

బ్రీజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

కృష్ణకాంత్ పార్క్ వద్ద సీఐటీయూ నిరసన



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేసి జైల్‌కు పంపాలని జూబ్లీహిల్స్ జోన్ సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. వెంగళరావు నగర్ డివిజన్ కృష్ణ కాంత్ పార్క్ వద్ద సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపర్తి అశోక్ మాట్లాడుతూ, మనకు శత్రు వులు పాకిస్తాన్లో, చైనా లో, అని చూపిస్తూ మన దేశానికి బంగారు పతకాలు తెచ్చిన మన అక్కలు, చెల్లెల్లు, కన్నబిడ్డలపై లైంగికదాడులు చేసేవాళ్ళు బీజేపీలోనే, మనదేశంలోనే ఉన్నారని, ఎంపీని వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రారంభం సంద ర్భంగా బాధితులు న్యాయం చేయాలని, పార్లమెంట్ బయట డిమాండ్ చేస్తుంటే, నిందితుడు బ్రీజ్ భూషణ్‌సింగ్ పార్లమెంటులో సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని, భారతమాతకు జై అని భరతమాతలపై లైంగికదాడులు చేస్తారా అని అన్నారు. ప్రధాని మోడీ స్పందించి వెం టనే నిందితున్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాదు, పుల్లయ్య, రమేష్, కృష్ణ, ముత్తయ్య, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు..

• ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ • రూ.80 లక్షలతో నిర్మించిన శ్రీనివాసనగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గం బాగ్అంబర్‌పేట డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్‌లో రూ.80 లక్షల వ్యయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను అంబర్‌పేట ఎమ్మెల్యే, అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణం గా అంబర్ పేట ప్రజలకు అన్ని సదుపాయాలు సౌకర్యాలు కల్పించడమే తన లక్ష్యమని, ఇప్పటికే గతంలో ఎన్నడూ చూడని విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమలు చేస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, త్రాగు నీటి పైపులు ఏర్పాటు చేయడం, విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారించడం, ప్రజా వైద్యం, పార్కుల అభివృద్ధి సుందరీకరణ, పారిశుద్ధ్యం మెరుగుపరచడం వంటి అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, సీని యర్ నాయకులు ఎర్రబోలు నరసింహ రెడ్డి, మహేందర్ రెడ్డి, మన్నే శ్రీనివాస్ యాదవ్, మిరియాల రవీందర్, రమేష్ నాయక్, శారద, శ్రీనివాస వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్.రెడ్డి బర్త్‌డే వేడుకలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొదటిసారి కార్పొరేటర్‌గా పోటీ చేసి, అత్యధిక మెజార్టీతో గెలిచిన రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రహమత్‌నగర్‌లోని తన కార్యా లయంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు వ్యాపారస్తులు, యువకులు, భారీగా పాల్గొని కేకు కటింగ్ చేసి, శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. డివిజన్‌లోని వర్తక అసోసియేషన్ వ్యాపారస్తులు, కుల, మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్ ఎన్నికల్లో రహమత్‌నగర్ డివిజన్ నుంచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, డివిజన్ అభివృద్ధికి తనకు సహకరిస్తున్న నాయకులకు, యువకులకు, సీనియర్ సిటిజనులకు కృతజ్ఞతలు తెలిపారు.

నైజాం అరాచాకాలపై గర్జించిన యోధుడు రావి నారాయణరెడ్డి

• సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం అరాచాకాలపై గర్జించిన వీర యోధుడు రావి నారా యణ రెడ్డి అని సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి తెలిపారు. చరిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి అగ్రభాగాన ఉండి నైజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థ అంతమొందించే వరకు అలుపెరుగని పోరాటాలు చేసాడని గుర్తు చేసారు. ప్రముఖ కమ్యూనిస్టు నేత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రజాస్వామ్యవాది, పద్మవిభూషణ్ రావి నారా యణరెడ్డి 116 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ బంజారా హిల్స్ లోటస్ పాండ్ వద్ద ఉన్న రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి హాజరైన సురవరం సుధాకర్ రెడ్డి తొలుత రావి నారా యణరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హైదరాబాద్ పట్టణంలో గ్రామగ్రామాన రైతాంగ పోరాటాన్ని పెను తుపానులా హెూరెత్తించిన విప్లవ వీరు డు, హైదరాబాదు సంస్థానంలో విధ్వంసకాండతో నరమేధం సృష్టించిన రజాకార్ల ఆకృత్యాలను అరికట్టడ్డడానికి అజ్ఞాతంగాఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటుచేసి రావి నారాయణరెడ్డి చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం కొనియాడారు. 1951-52లో తొలి సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థిగా నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీ చేసి నాటి ప్రధాని నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు సాధించి పార్లమెంటులో తొలి అడుగుపెట్టిన ఘనత రావి నారాయణరెడ్డి సాధించాడని చెప్పారు. రావి నారా యణరెడ్డి ఆశయాలను కొనసాగించాలని సురవరం సుధాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ కార్యదర్శి కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, సభ్యులు రావి ప్రతిభ రెడ్డి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులూ డా. బి.వి. విజయలక్ష్మి, సంఘసేవకులు రావి రిషికేష్ రెడ్డి, అప్ప రావు, కృష్ణ కుమారి, రమేష్, తెలంగాణ ప్రజానాట్య మండలి నేతలు కె. లక్ష్మి నారాయణ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గోడే కబర్‌లో ఉచిత అడ్మిషన్ల జారీ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



గోషామహల్ నియోజక వర్గంలోని పలువురు విద్యార్థులకు పలు కళాశాలలో ఉచిత అడ్మిషన్లను అందిస్తున్నట్లు గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ ఛైర్మెన్, బీఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆది వారం గోషామహల్ నియోజక వర్గంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఇంటర్ డిగ్రీ పీజీ విద్య అందించే ప్రక్రియ మొదలయింది. విద్యార్థులకు అప్లికేషన్స్ జారీ కార్యక్రమం చేప ట్టారు.జాంబాగ్ డివిజన్‌లోని పూసలబస్తీ. గోడికబార్‌లో విద్యార్థులకు అడ్మిషన్లు అందించారు.

నేటి నుంచి ఓయూ పునః ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ :

వేసవికాలం సెలవుల అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని పీజీ తరగతులు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. క్యాంపస్ కళాశాలలతో పాటుగా అనుబంధ కళాశాలాల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి.అధికారులు ముందస్తుగా గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షించారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో అమ్మ వారి కల్యాణం

నవతెలంగాణ-అంబర్‌పేట



రామంతాపూర్‌లోని రాంరెడ్డి నగర్‌లోని రేణుకాఎల్లమ్మ, మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో అమ్మ వారి కల్యాణం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఆర్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సాయి కిరణ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్స వాలకు గాను రూ.11,116/- అందజేసి కల్యాణంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెంట్లవల్లి వెంకన్న, నాగరాజు యాదవ్, సుదర్శన్ రెడ్డి కురుమ సంఘం సభ్యులు బాలయ్య, సిద్ధి నర్సింహా, గుడుగుంట్ల వెంకటేష్, మేస్త్రీ మల్లయ్య, పొట్టేల్ పరమేష్, మల్లేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో తెలంగాణ పోలీసుల సేవలు భేష్

వి.శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్



దేశంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో మొదటి స్థానంలో ఉందని రాం నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.ఎస్టీ.వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిక్కడపల్లి ఏసీబీ యాదగిరి చిక్క డపల్లి, ముషీ రాబాద్, దోమలగూడ ఇన్స్పెక్టర్లు జహంగీర్ యాదవ్, సంజయ్ కుమార్, శ్రీనివాసరెడ్డి, హుస్సేన్‌సాగర్ లేక్ పోలీస్ స్టేషన్ సిఐ బాలగోపాల్‌తోపాటు పోలీస్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి యాదవ్, నేత శ్రీనివాస్, బుజ్జి వెంకటేశ్వర రావు, సిరిగిరి శ్యామ్, కార్తిక్‌యాదవ్, బాలరాజ్‌గౌడ్, సదా, అజయ్ ముదిరాజ్, సత్యనారాయణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రాష్ట్రంలో పోలీస్‌శాఖకు పెద్దపీట

• నేరాల అదుపులో నిఘా నేత్రాలదే ప్రధాన పాత్ర : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పోలీస్‌శాఖకు కెసిఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చిందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఏసిపి ఆకుల శ్రీనివాస్, ఎమ్మార్వో సిహెచ్ లలిత, డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల భద్రత కోసం షీ-టీమ్స్, భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసిందని, రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని పోలీసు శాఖలో విప్లవాత్మక మార్పులు చేపట్టి ప్రజలకు భరోసా కల్పిస్తోందన్నారు. శాంతి భద్రత విషయాలలో కఠిన వైఖరి అలంబిస్తూ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో రాష్ట్ర పోలీస్ శాఖ ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు అశోక్ కుమార్, లక్ష్మణ్‌రాజ్, కార్పొరేటర్లు ఇ.విజయ్ కుమార్‌గౌడ్, పద్మావతివెంకట్‌రెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, నాయకులు డాక్టర్ ఓం ప్రకా ష్ యాదవ్, డాక్టర్ శిరీష యాదవ్, మన్నే శ్రీనివాస్ యాదవ్, సిద్దార్థ ముదిరాజ్, చంద్రమోహన్, రామారావు యాదవ్, నంసింహారెడ్డి, నర్సింగ్ యాదవ్, మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి, వేణుగోపాల్ నాయకులు పాల్గొన్నారు,

పోలీసుల సేవలు మరవలేనివి : ఎడ్ల సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

పోలీసుల సేవలు మరువలేనివని అంబర్‌పేట బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్ రెడి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సురక్ష ఉత్స వాల్లో ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్ పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ డీసీపీ శ్రీనివాస్‌రెడ్డి , కాచిగూడ ఏసిపి ఆకుల శ్రీనివాస్, అంబర్‌పేట ఇన్స్‌పెక్టర్, అశోక్‌కుమార్‌ను సన్మానించారు. వారు మాట్లాడుతూ పోలీసులు చేస్తున్న సేవలు మరువ లేనివని, పోలీస్ అధికారులకు ప్రతి ఒక్కరు సహ కరిం చా లని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేష్ గౌడ్, దేవిరెడ్డి విజిత రెడ్డి, సుశీల రెడ్డి, సులోచన రెడ్డి, మురళి కృష్ణ, జీవన్‌గౌడ్, బీవీ రమణ, కోట్ల రాము, దయానంద్, జనార్దన్, జేడీ రా హూల్, దిలీప్ కుమా ర్,కనకయ్య బాబా గౌస్ పాషా,ప్రకాష్ రెడ్డి,పి.శంకర్, యూసఫ్, ఖలేద్,ఖయ్యుం, మతీన్, నాగ మణి, లక్ష్మి, సూర్యలక్ష్మి, అండాలు, దేవేందర్, పాల్గొన్నారు.

కరాటేలో వరల్డ్ రికార్డ్ సాధించిన అక్కా చెల్లెళ్లు

• అభినందించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



జి.వి.ఆర్. కరాటే అకాడమీలో జి.అమృతరెడ్డి, జి.ఘన సంతోషి అక్కాచెల్లెళ్లు వరల్డ్ రికార్డ్ సాధించారు.ఈ మేరకు ఆదివారం కాచిగూడలోని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో అక్క చెల్లెలు ఇద్దరు కలిశారు. 9 నిమిషాల్లో 81 ఆత్మరక్షణ మెలుకులను ప్రదర్శించ డానికి నిర్ణయించుకున్నా, వారు అనుకున్న సమయం కంటే ముందే 6 నిమిషాల14 సెకండ్లలో రికార్డు పూర్తి చేసి వరల్డ్ రికార్డ్ సాధించిన అక్కాచెల్లెళ్లను కేంద్ర మంత్రి అభినందించారు. ఇద్దరు కలిసి వరల్డ్ రికార్డ్స్‌లో పాల్గొని వండర్‌బుక్ ఆఫ్‌రికార్డ్స్, లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్నారని రాబోవు రోజుల్లో మరిన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రమేష్ యాదవ్, జి.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి, సీనియర్ బ్లాక్ బెల్ట్ రాదేశ్యామ్ తివారీలు పాల్గొన్నారు.

ఉస్మానియా పోలీస్‌స్టేషన్‌కు పెరిగిన 'ఏ'గ్రేడ్ సిబ్బంది



నవతెలంగాణ-ఓయూ :

ఉస్మానియా విశ్వవిద్యాలయం పోలీసుస్టేషన్‌కు "ఏ"గ్రేడ్ హెూదా లభించింది. శాంతిభద్రతలు సమర్థ వం తంగా నిర్వహించటానికి,యూనివర్సిటీలో కార్యాకాపాలు సజావుగా నిర్వహించడానికి ఈ హెూదా ఎంతో పని చేస్తో ందన్నారు. ఈ హెూదాతో ఓయూ పోలీసుస్టేషన్‌కు ఇప్పు డు ఉన్న సిబ్బంది కంటే అద నంగా 25 సిబ్బందితో పాటు గా ఇంకా ముగ్గురు ఎస్ఐలను కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 2 పెట్రోకార్‌తో పాటుగా మరొక పెట్రో కార్ ను కేటాయించారు.మరొకవైపు రానున్న ఎన్నికలను దృష్టిలో ఉం చుకుని ఈ హెూదా లభించిందని సమాచారం. ఇక ఇటీవలే ఈ పీఎస్ ఇన్‌స్పెక్టర్, మరో ముగ్గురు ఎస్ఐలు వారం రోజుల వ్యవధిలోనే బదిలీలపై వెళ్లారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ఎన్నికలు, వెంటనే లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓయూలో విద్యార్థి, ప్రజా సంఘాలు ఓ యూ వేదికగా ఉద్యమిస్తారని పోలీసులు భావిస్తున్నారు. సంవత్సరం పొడవునా శాంతి భద్రతల సంరక్షణ ఇక్కడ కృషి చేయాలని ఆ దిశగా పోలీసు అధికారులు అడుగులు వేస్తున్నారు.

ఆడియో సందేశం పంపి గృహిణి అదృశ్యం..

నిర్ఘాంతపోయి పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



బంధాల బంధం తెంచుకుని బతకాలని ఉంది, నా బతుకు నేను బతుకుతా అంటూ ఆడియో సందేశం పంపి ఫోన్ సిచ్ఆఫ్ చేసి ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన బోరబండ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బోరబండ రాజ్‌నగర్‌కు చెందిన పాల లక్ష్మణకుమార్‌కు ఏడేండ్ల క్రితం అశ్వీని(28)తో వివాహమైంది. ఈ దంపతులకు ఐదేళ్ల పాప ఉంది. అశ్వీని ఓ వస్త్రాల షో రూంలో పనిచేస్తుంది. గత కొంత కాలంగా తనకు స్వతంత్రంగా బతకాలని ఉందని, తాను వెళ్లిపోతా నంటూ భర్తతో అంటూ గొడవపడి పుట్టింటికి వెళ్లి వస్తుండేది. గత నెల 31వ తేదీన యథావిధిగా డ్యూటీకు వెళ్లొస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. రాత్రి అయినా ఇంటికి తిరిగిరాలేదు. పని చేసే చోట వెళ్లి ఆరాతీస్తే నెల రోజులు సెలవు పెట్టిందని చెప్పారు. అశ్వీని తన తండ్రికి ఓ ఆడియో మెసేజ్ పంపించి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. బంధాల, బంధం తెంచుకుని స్వతంత్రంగా బతకాలని ఉందని, నా బతుకు నేను బతుకుతా అంటూ, కూతురు పంపిన ఆడియో సందేశాన్ని అల్లుడు లక్ష్మణ్కుమార్‌కు వినిపించారు. తన భార్య ఆచూకీ కనుగొనాలని కోరుతూ బాధితుడు లక్ష్మణ కుమార్ శుక్రవారం బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామని త్వరలో ఆచూకీ తెలుసుకుంటామని బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలిపారు.

ప్రజా సమస్యలు తెలసుకోవడానికి బస్తీపోరు



• కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అదం సంతోష్

నవతెలంగాణ-ఓయూ

నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరిస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అదం సంతోష్‌కుమార్ అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలో పేతం చేసేందుకు సిద్ధమయినట్లు తెలిపారు. నియోజక వర్గంలో బౌద్ధనగర్ డివిజన్‌లో బస్తీపోరు కార్యక్రమం ద్వారా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. అడ్డగుట్ట డివిజన్ లాలాగుడా ప్రాంతాలలో ప్రజాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదం సంతోష్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీ కర్ పద్మారావు నియోజకవర్గంలో 10వేల డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తానన్నారని.. కానీ ఇప్పటి వరకు 500 కూడా నిర్మాణం పూర్తి చేయలేదని, మాటల గారడితో నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజన్‌ను దత్తత తీసుకున్న ముఖ్య మంత్రి కేసీఆర్ ఏం చేశారన్నారు. అడ్డగుట్ట ఏర్పడి 40 ఏండ్లు గడిచినా డ్రయినేజీ వ్యవస్థలో మార్పు రాలేదని, నాళాల ఆధునీకరణ జరగలేదని, నియోజకవర్గంలో ఇంటర్, డిగ్రీ కాలేజ్‌లు ఏర్పాటు అయినా సొంత భవనాలు కనీస వసతులు లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారనీ ఆవే దన వ్యక్తంచేశారు. ట్రాఫిక్ సమస్య పరిస్కారం కోసం రోడ్ల విస్తరణ జరిగలేదని, మెట్టుగూడ స్మశాన వాటికలో ఆక్రమణలను తొలిగించలేదని, కనీసం మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదని సంతోష్ మండిపడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా సమస్యల సాధనకు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎనిమిదేండ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేసిందేం లేదని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ అధ్యక్షులు సునీత రావు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదం సృజన్ కుమార్, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు కవిత, లీగల్ సెల్ వింగ్ శ్రీనివాస్, అనిల్ కుమార్, జయరాజ్, రాజు సాగర్, అమర్నాథ్ గౌడ్, సందీప్ రాజ్, శబనా బేగం పాల్గొన్నారు.

టీవీఆర్ పాఠశాలల ఉపాధ్యాయుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం

నవతెలంగాణ-కుత్బులపూర్



టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆదివారం స్కూల్స్ చైర్మెన్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కూల్స్ ఉపాధ్యా యుల బృందం రాబోయే విద్యా సంవత్సరం (2023 - 24)నుండి నూతన విద్యా బోధన విధానం ద్వారా విద్యార్థులను చైతన్యవంతులుగా , జ్ఞానవ ంతులుగా ఎలా తయారు చేయాలో సమాజ అవగాహన ఎలా కల్పించాలో, తెలియజేయడం జరిగింది. రాజీవన్ కరాలా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ (ఈఎల్‌టీ) ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ ప్రొఫెషనల్ టీచర్ ట్రైనింగ్ ద్వారా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో సుమారు 142 మంది ఉపాధ్యాయులకు ఉదయం 9 గంటల నుండి 3 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్లభాష ప్రావీణ్యం మెలుకువలు నేటితరం భవిష్యత్తుకై టీచర్స్ ఎలా సిద్ధహస్తులుగా ఉండాలో వివరించారు.

ఎల్‌ఓసీ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన శంభీపూర్ క్రిష్ణ

తెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్‌లోని కార్యాలయంలో ఆదివారం 27 మంది లబ్దిదారులకు రూ.13,52,000/- విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎల్‌ఓసిలను ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సహకారంతో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగింది. ఈ చెక్కులను శంభీపూర్ కార్యాలయంలో లబ్దిదారులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చూడాలి

- ఈనెల 9న సంక్షేమ సంబురాలు, 13న తెలంగాణ మహిళా దినోత్సవం
- కార్యక్రమాలన్నీ అద్భుతంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలి
- అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని, దీనికి ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యా నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, జిల్లా సంక్షేమాధికారిణి పావనితో పాటు జిల్లా ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈనెల 9న, 13న నిర్వహించనున్న తెలంగాణ సంక్షేమ సంబురాలు, మహిళా దినోత్సవం, మహిళా సదస్సులపై జరుగుతున్న ఏర్పాట్లను తెలుసుకొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన తెలంగాణ సంక్షేమ సంబురాలతో పాటు 13వ తేదీన నిర్వహించే కార్యక్రమాలు అత్యంత అద్భుతంగా జరగాలని, అందుకు ఇప్పటి నుంచే సంబంధిత అధికారులు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి నుంచే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమాలను జిల్లాల్లో పండగ వాతావరణంలో కనువిందు చేసేలా వైభవంగా నిర్వహించాలని సూచించారు. దీనిలో ముఖ్యంగా మహిళలను భాగస్వాములను చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని దీనిని ప్రజలకు అర్థమ య్యేలా వివరించాల్సిన ఆవశ్యకత ఉందని, ప్రస్తుతం జరుగుతున్న వేడుకల్లో వీటిని తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా చేపడుతున్న కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయి... ? ఇంకా ఏఏ పనులు చేపట్టాలన్న వివరాలను కలెక్టర్ స్వయంగా సంబంధిత శాఖల అధి కారులు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి పద్మజారాణి, జిల్లా సంక్షేమా ధికారిణి పావనిని అడిగి తెలుసుకొన్నారు. అధి, కారులందరూ ఎప్పటికప్పుడు ఒకరినొకరు సమన్వయం చేసు కుంటూ ఉండాలని తెలిపారు. అలాగే ప్రజాప్రతినిధులను సైతం కలుపు కొని వెళ్లిఆయా రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ముందస్తుగానే వారికి వివరించాలని, వీటికి సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని, అప్పుడే కార్యక్రమాలు విజయవంతమవుతాయని తెలిపారు. ఈనెల 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు, నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం అందించిన ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులతో వెయ్యి మందికి తగ్గకుండా పాల్గొనేలా సభ నిర్వహించాలని సూచించారు. ఆయా నియోజకవర్గంలో ఎంత మంది పింఛన్లు, కల్యాణలక్ష్మి, తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారనే వివరాలను సభలో తెలియజేయాలన్నారు. దీంతో పాటు లబ్ధిదారులు తాము పొందిన లబ్ధి గురించి మాట్లాడించాలని కలెక్టర్ సూచించారు. అలాగే 13న తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ సంబరాల నేపథ్యంలో నియోజకవర్గం కేంద్రంలో మహిళా సదస్సు నిర్వహించాలని ఈ సదస్సులో అంగన్వాడీ టీచర్లు, సెర్ప్ సిబ్బందితో పాటు ఇతరులు కలిసి మొత్తం వెయ్యి మందికి తగ్గకుండా పాల్గొనేలా చూడాల్సిందిగా కలెక్టర్ జిల్లా సంక్షే మాధికారిణిని ఆదేశించారు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సమావేశంలో వివరించాలని.. ఉత్తమ మహిళా ఉద్యో గులను సన్మానించడం వంటి కార్యక్రమాలను చేయాలని వివరి ంచారు. జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా గ్రామీ ణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, జిల్లా సంక్షేమాధికారిణి పావని, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, కీసర ఆర్డీవో రవి,జిల్లాలోని ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలానగర్ జోన్ పోలీసుల సురక్ష దినోత్సవం

- ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్



నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సవాన్ని బాలానగర్ జోన్ పోలీసులు ఘనంగా నిర్వహించారు. పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ దశాబ్ది ఉత్సవాలు ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని, ఈ పదేండ్ల కాలంలో మనం సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియపరిచే విధంగా ఈ దశాబ్ది ఉత్సవాలను జరుపుకు ంటున్నామని తెలియజేశారు. అలాగే శాంతి భద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. హైదరాబాద్ మహానగరంలో ప్రజలు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన జీవనం గడుపు తున్నారని తెలిపారు. ఎవరికైనా ఆపద ఉందని సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే చర్యలు తీసు కుని తగిన పరిష్కారం చూపిస్తున్నారన్నారు. అంతే కాకుండా నిఘా కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షిస్తూ ఎక్కడ ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూస్తున్నారని ఇందుకు వారిని అభినందిస్తున్నానని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డీసీపీ శ్రీనివా సరావు, ఏసీపీ గంగారాం, సీఐ కె. భాస్కర్, కూకట్ పల్లి ఏసీపీ చంద్రశేఖర్, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్, సనత్ నగర్ సీఐ ముత్తు యాదవ్, ఎస్ఐ హరీష్, జీడిమెట్ల సీఐ పవన్ తదితరులు పాల్గొని సురక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నవతెలంగాణ-కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తంగరాజు కాలనీలో నివసించే జయమ్మ(55) అనారోగ్యంతో మరణించడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులను విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరామర్శించారు. డీవీజీ ట్రస్ట్ ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సమ్మారెడ్డి, వెంకటేష్, లింగయ్య, గణేషన్, అర్వరవి, రాము, రవి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- మండలి చైర్మెన్ పి.నారాయణ

నవతెలంగాణ-మేడ్చల్



కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర కనీస వేతనల సలహా మండలి చైర్మెన్ పి.నారాయణ అన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన పి.నారాయణకు ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్టీయూ అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా పి.నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని కారి ్మకులకు కనీస వేతనాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్మికుల శ్రేయస్సు కొరకు నిరం తరం పనిచేస్తానని తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలియ జేశారు. తనను చైర్మెన్‌గా నియమించిన సీఎం కేసీఆర్, నియామకానికి సహకరించిన మంత్రులు కేటీఆర్, మలా రెడ్డి,ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి,రాంబాబు యాదవ్,వేముల మారయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం షీలా ఫామ్, రాణి ఇంజన్ వాల్స్ తదితర పరిశ్రమలకు చెందిన కార్మికులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మణికంఠ గౌడ్, నూతన్ కల్ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్, నాయకులు సంజీవరావు, నర్సింహచారి, నక్క శ్రీనివాస్, విఠల్ రమణారెడ్డి, శ్రీనాథ్, వర్కర్లు, ఆర్పీలు, అంగన్ వాడీ టీచర్లు, ఆటో డ్రైవర్లు, కార్మికులు పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రి హరీశ్‌రావుని ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్సీ పట్నం నరేందర్ రెడ్డి ఆది వారం ఆయన ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

సుల్తాన్ బజార్‌లోని ఆర్య కన్యా విద్యాలయ హైస్కూల్లో 1994-95లో పదోతరగతి చదివిన వారంతా శనివారం కోఠిలోని ఎస్వీఎం గ్రాండ్‌లో కలుసు కున్నారు. పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి తమ ఉపాధ్యా యులు సునీత, ప్రేమ్ వర్మ, నాగేశ్వరి, ఇంద్రలను ఘనంగా సత్కరించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 28 ఏండ్ల క్రితం చదివినవారంతా ఇప్పుడు సమ్మే ళనం నిర్వహించడం అభినందనీయ మన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రభాకర్ రెడ్డి, శ్రీని వాస్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీధర్, సంతోష్, రాజశేఖర్, ఆనంద్, సతీష్, రమేష్, వినయ్, రవికాంత్, శ్యామల, రాధిక, రజిని, వందన, అన్నపూర్ణ, భాగ్య, దుర్గాబాయి, శివలీల, దీపా, కళావతి, గీతా, సుజాత, సరిత తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో యూనివర్సల్ 369 విద్యార్థుల సత్తా



నవతెలంగాణ-మేడ్చల్

కరాటే పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 కరాటే విద్యార్థులు సత్తా చాటారు. ఆది వారం కరీంనగర్ పట్టణంలోని కేఎస్ఎల్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 కరాటే విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఇందులో అండర్ 10ఇయర్స్ కటాస్ విభాగంలో శ్రీతన్ గౌడ్,అర్జున్,నవ్య గోల్డ్ మెడల్ సాధించారు. రోజ్ మేరీ,కృష్ణప్రియ,నిశాంత్ సిల్వర్ మెడల్ లు కైవసం చేసుకున్నారు. ప్రాంజలిసింగ్, శాన్వి ,కృపారాణి, వీరభద్ర, మన్విత్ రెడ్డి బ్రాంచ్ మెడల్ సాధించారు. అండర్ 14 ఇయర్స్ కుమ్మితే విభాగంలో ప్రీతం గోల్డ్ మెడల్,చరణ్ తేజ్ సిల్వర్ మెడల్,గోవింద్ బ్రాంజ్ మెడల్ సాధించడం జరి గిందని నిర్వాహకులు తెలిపారు. వీరందరిని జూలై నెలలో కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపిలో జరిగేటటువంటి అంత ర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక చేయడం జరి గిందని అన్నారు. వీరికి అంతర్జాతీయ స్థాయిలో ట్రైనింగ్ ఇచ్చి మేడ్చల్ పట్టణానికే కాకుండ రాష్ట్రానికి వన్నె తీసు కొస్తామని కోచ్ జి.అక్షయ మంజుల, మున్నాకుమార్, జాహ్నవి, యూనివర్సల్ 369 ఫౌండర్ గడ్డం సాయికుమార్ తెలిపారు.

విజయవంతంగా ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సౌత్ సెంట్రల్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. సికింద్రాబాద్ రైల్ నిలయం సమీపంలోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో గత నెల ఒకటి నుంచి ఈనెల 4 వరకు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో క్రికెట్, చెస్, ఫుట్ బాల్, యోగ, జిమ్నాస్టిక్స్, హాకీ, కబడ్డీ వివిధ క్రీడల్లో కోచింగ్ అందించారు. ఆదివారం ముగింపు వేడుకలో అధ్యక్షులు ఆర్కే సిన్హా, జనరల్ సెక్రెటరీ పీబీఎస్ రాథోర్, ఓఎస్డీ జేజే శోభతో పాటు ప్రముఖ కోచ్ లు తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.





ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని గృహిణి ఆత్మహత్య

నవతెలంగాణ-బాలానగర్



ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం రాజుకాలనీలో నివాసముంటున్న చొప్పదండి పవన్ వెంకటరాజు భార్య చొప్పదండి విజయ లక్ష్మి (38), గృహిణి. ఆమెకు ఇద్దరు సంతానం మానశ్రీ (13), విరాట్ తేజ్ హనుమాన్ (11) . స్థానిక మహిళలతో కూడి శ్రీ విద్యా పొదుపు సంఘం స్థాపించింది. సంఘానికి సంబంధించి నగదు తిరిగి బ్యాంక్‌లో జమచేయలేని క్రమంలో మానసిక ఒత్తిడికి లోనై సమయానికి డబ్బులు సర్దుబాటు కాకపోవడంతో ఆందోళనకు గురైంది. విజయ లక్ష్మి సాయంత్రం తన ఇంటి పై గదిలోకి వెళ్లి చున్నీ సాయంతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. అనంతరం ఆమె కూతురు గది కిటికీలోకి చూడగా అప్పటికే ఆమె ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ప్రయివేటు హాస్పిటల్‌కి తరలించారు. అప్పటికే ఆమె మరణించిందని అక్కడి డ్యూటీ డాక్టర్ ధ్రువీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆడపడుచుల సంక్షేమం, భద్రతపై సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ

- హోం మంత్రి మహమ్మద్ అలీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-అడిక్ మెట్



ఆడపడుచుల సంక్షేమం భద్రతపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించి షీ టీమ్స్ భరోసా కేంద్రాలను తీసుకువచ్చారని రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. షీటీమ్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ట్యాంక్ బండ్ పై మహిళా సురక్షా సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కవిత, మహిళా కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉమెన్ సేఫ్టీవింగ్, షీటీమ్స్ ఇన్‌చార్జి షికాగోయల్, హీరో నాని, క్రీడాకారిని సైనాజైస్వాల్ లు హాజరయ్యారు. తెలంగాణ పోలీస్ మెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ అతిథులతో కలసి కవిత ప్రారంభించారు. హోంమంత్రి మాట్లాడుతూ గతంలో మహిళలు అర్ధరాత్రి రోడ్లపై తిరగాలంటే భయపడేవారని, ఇప్పుడా నిర్భయంగా తిరుగుతున్నారని చెప్పారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా మన పోలీసు వ్యవస్థ ఉండటం గర్వకారనమన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అయితే రౌడీరాజ్యం నక్సలైట్ల రాజ్యం అవుతుందని అపోహలు ఉండేవవన్నారు. నాటి డీజీపీ అనురాగ్ శర్మ, మహేందర్‌రెడ్డి, ఇప్పుడు డీజీపీ అంజనీకుమార్ వరకు ఒక్క రోజు కర్ఫ్యూలేకుండా, కమ్యూనల్ రైడ్ లేకుండా రికార్డు పరిపాలన సాగిస్తున్నారు. హోం సెక్రటరీ మహేష్ భగవత్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు

ఆడుకుంటున్న బాలుడిపై వీధి కుక్క దాడి

నవతెలంగాణ-దుండిగల్




ప్రభుత్వం వీధి కుక్కల దాడుల విషయంలో ఎంత కట్టడి చేస్తున్న ఎక్కడో అక్కడ వరుస సంఘటనలు చేసు కుంటున్నాయనే చెప్పవచ్చు. కుత్బుల్లాపూర్ నియో జకవర్గం సూరారం కాలనీలో వీధి కుక్కల బెడదా తారా స్థాయికి చేరింది. సూరారం శ్రీనగర్ కాలనీలో ఓ ఇంటి ముందు ఆడుకుంటున్న చరిత్ అనే విద్యార్థిపై ఆదివారం వీధి కుక్క దాడి చేసి గాయ పరిచింది. తన కుమారుడిని పై కుక్క దాడి చేస్తుంటే వెంటనే అప్రమత్తమైన బాలుడి తండ్రి రవి కుక్కను బెదిరించి బాలు డిని కాపాడారు. అప్పటికే తీవ్రంగా గాయపడిన బాలుడు చరిత్‌ను స్థాని కంగా ఉండే ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందించారు. వేసవి కాలంలో ఇటీవల కుక్కలు దాడి చేస్తున్న తీరుపై మున్సిపల్ అధికారులు సిబ్బంది చర్యలు తీసు కుంటున్నా కుక్కల దాడి మాత్రం ఆగడం లేదు. అధికారులు మరింత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసి పాలిటీ బౌరంపేట ఇందిరమ్మ కాలనీలో 20వ వార్డు ప్రెసిడెంట్ కామేష్ కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియో జకవర్గ, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణని నియో జకవర్గ పరిధిలోని ప్రజలు ఆదివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.


నవతెలంగాణ-దుండిగల్

నవచిత్రం


చిరంజీవి

మాస్ బీట్‌తో భోళా మానియా

చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'భోళా శంకర్'. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు.తాజాగా మేకర్స్ మ్యూజికల్ జర్నీని బ్లాక్ బస్టర్ నోట్‌తో ప్రారంభించారు. లేటెస్ట్‌గా విడుదలైన మొదటి పాట 'భోళా మానియా' మాస్‌ని ఆకట్టుకునే బీట్‌లతో హైలీ ఎనర్జిటిక్ నెంబర్. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ పాటను మహతి స్వర సాగర్ ఆకట్టుకునేలా స్వరపరిచారు. రేవంత్ ఎల్వీ పాటని ఎనర్జిటిక్‌గా ఆలపించారు. చిరంజీవి గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ కన్నుల పండుగలా ఉన్నాయి. ఈ పాటలో చిరంజీవి స్టైలిష్‌గా, యంగ్‌గా కనిపించారు. చిరంజీవి తనయ సుస్మిత కొణిదెల ఈ చిత్రానికి స్టైలింగ్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. అనిల్ సుంకర (ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్) నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో భావోద్వేగాలు, ఇతర అంశాలు సమపాళ్లలో ఉండబోతున్నాయి. తమన్నా కథానాయికగా నటిస్తుండగా, చిరంజీవి సిస్టర్‌గా కీర్తిసురేష్ కనిపించనుంది. సుశాంత్ ఈ సినిమాలో లవర్ బాయ్ పాత్రను పోషించారు. ఆగస్టు 11న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి డీవోపీ: డట్లీ, ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్.



మూడు ముళ్ళతో ఒక్కటయ్యారు..

హీరో శర్వానంద్, రక్షితల వివాహ మహోత్సవం జైపూర్‌లోని లీలా ప్యాలెస్‌లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్ చరణ్, సిద్ధార్థ్, అదితి రావు హైదరీ, యువి క్రియేషన్స్ వంశీ, విక్రమ్, ఆశిష్, హర్షిత్, హన్షిత తదితరులతోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ మహోత్సవానికి రెండు రోజుల ముందు మెహందీ, సంగీత్, హల్దీ ఈవెంట్స్‌తో పాటు 'పెళ్లికొడుకు' వేడుక వైభవంగా జరిగింది. ఈనెల 9వ తేదీన హైదరాబాద్‌లో శర్వానంద్, రక్షిత మ్యారేజ్ రిసెప్షన్‌ను గ్రాండ్‌గా నిర్వహించనున్నారు.

ఈ వేసవిలోనే విడుదలకు సిద్ధం

బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్ పతాకం పై త్వరలో విడుదల కాబోతున్న చిత్రం 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో'- ఇచ్చట అందమైన ఫోటోస్ తీయబడును అనేది క్యాప్షన్. చెందు ముద్దు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో చైతన్య రావు హీరోగా నటించగా, లావణ్య హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఈ సినిమా నుంచి నాలుగవ పాటను యువ హీరో విశ్వక్ సేన్ విడుదల చేశారు.


చైతన్య రావు, లావణ్య

'ఓ ముద్దుగుమ్మ' అంటూ సాగే ఈ పాట చాలా బాగుంది. ఇదొక రొమాంటిక్ పాట. శ్రేష్ఠ అందించిన లిరిక్స్ చాలా అర్థవంతంగా ఉన్నాయి. ప్రిన్స్ హెన్రీ అందించిన మ్యూజిక్ కూడా వినసొంపుగా ఉంది. మ్యూజిక్‌తో పాటు తన వాయిస్‌తో కూడా హెన్రీ బాగా మెప్పించారు. ముఖ్యంగా లిప్సిక గొంతు పాటకి బాగా సూట్ అయ్యింది. సినిమా పీరియడ్ బ్యాక్ డ్రాప్‌లో సాగనుంది. సాంగ్ వీడియోలో చూపించిన విజువల్స్ కూడా చాలా బాగున్నాయి. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ,'చైతన్య సినిమా పాటని లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. సాంగ్ అదిరిపోయింది. పాట చాలా బాగుంది. వింటున్నప్పుడే నేను కూడా హమ్ చేస్తున్నాను. ఈ సినిమాతో చైతన్య మరొక సర్ప్రైజ్ ఇస్తాడు' అని తెలిపారు. ఈ వేసవిలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

పిల్లలకూ 'విమానం' చూపించండి

'చిన్నప్పుడు పిల్లల్లో ఓ మంచి ఎమోషన్‌ను నింపితే వాళ్లు పెద్దై ఏదైనా సాధించగలరు అని చెప్పటానికి 'విమానం' సినిమా ఒక ఉదాహరణ' అని అన్నారు దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు. శివ ప్రసాద్ యానాల దర్శకత్వంలో జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి (కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్) ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను వీక్షించిన దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా బాగా వచ్చింది. దర్శకుడు శివ ప్రసాద్ తండ్రీ కొడుకుల మధ్య ఉండే ఎమోషన్ గురించి చెబుతుంటే బాగా టచింగ్‌గా అనిపించింది. కళ్లలో నీళ్లు వచ్చాయి. తల్లిదండ్రులు 'విమానం' సినిమాను చూడటమే కాకుండా.. వాళ్ల పిల్లలకు కూడా సినిమాను చూపించాలి. అప్పుడే ఇందులో పిల్లల కోసం తల్లిదండ్రులు పడే తపన ఎలా ఉంటుందనేది తెలుస్తుంది. అలాగే సినిమాలో మిగిలిన క్యారెక్టర్స్ ఎంతో అద్భుతంగా పండాయి' అని తెలిపారు. ఈ చిత్రంలో వీరయ్య అనే అంగ వైకల్యం ఉన్న తండ్రి పాత్రలో సముద్ర ఖని, కొడుకు పాత్రలో మాస్టర్ ధ్రువన్ నటిస్తుండగా, సుమతి పాత్రలో అనసూయ భరద్వాజ్, రాజేంద్రన్ పాత్రలో రాజేంద్రన్, డేనియల్ పాత్రలో ధన్‌రాజ్, కోటి పాత్రలో రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో మెప్పించబోతున్నారు. నటి మీరా జాస్మిన్ అతిథి పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని ఈనెల 9న తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.


రాఘవేంద్రరావుతో 'విమానం' చిత్ర బృందం

ఆ.. మ్యాజిక్ జరిగింది


తిరువీర్

తిరువీర్ ప్రధాన పాత్రలో రూపక్ రోనాల్డ్‌సన్ దర్శకత్వం వహించిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'పరేషాన్. సిద్ధార్థ్ రాళ్లపల్లి ఈ చిత్రాన్ని నిర్మించారు. హీరో రానా సమర్పణలో ఈనెల 2న ఈ చిత్రం విడుదలై, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ,"కేరాఫ్ కంచరపాలెం, సినిమా బండి, బలగం' చిత్రాలు చూసినప్పుడు ఎలాంటి ఫీలింగ్ కలిగిందో అలాంటి ఫీలింగే ఈ సినిమా చూసినప్పుడు కలిగింది. సినిమా చూసినప్పుడు మనల్ని మనం మర్చిపోతే అదే మ్యాజిక్. అలాంటి మ్యాజిక్ ఈ సినిమాకీ జరిగింది' అని తెలిపారు. "లగాన్' లాంటి టీం కలిసి చేసిన సినిమా ఇది. నేర్చుకుంటూనే సినిమా చేశాం. గెలవాలంటే లాస్ట్ బాల్‌కి సిక్స్ కొట్టాలి. మా అదృష్టం.. రానా వచ్చి సిక్స్ కొట్టించారు. ప్రేక్షకుల కోసం తీసిన సినిమా ఇది. సినిమా చూసిన అందరూ హ్యాపీగా ఫీలవుతున్నారు' అని హీరో తిరువీర్ చెప్పారు.

ఇప్పుడే పరిచయమే..


శివ కందుకూరి హీరోగా తెరకెక్కిన యూనిక్ ఇంటెన్స్ లవ్ స్టోరీ 'మను చరిత్ర'. మేఘా ఆకాష్, ప్రగతి శ్రీవాస్తవ్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంతో భరత్ పెదగాని దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రొద్దుటూరు టాకీస్ పతాకంపై ఎన్ శ్రీనివాస రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి 'ఇప్పుడే పరిచయమే..' పాటని హీరోయిన్ సంయుక్త మీనన్ లాంచ్ చేశారు. గోపిసుందర్ ఈ పాటని లవ్లీ అండ్ మెస్మరైజింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ అందించిన సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అర్మాన్ మాలిక్ పాడిన ఈ పాట మళ్ళీ మళ్ళీ వినాలపించేలా ఉంది. ఈ పాటలో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. ఈనెల 23న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.


శివ కందుకూరి, మేఘా ఆకాష్

రాజుగారి కోడిపులావ్

ఏఎమ్ఎఫ్, కోన సినిమా బ్యానర్లపై అనిల్ మోదుగ, శివ కోన సంయుక్తంగా నిర్మిస్తూ, శివా కోన దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'రాజు గారి కోడిపులావ్' కుటుంబ కథా 'వి'చిత్రం అనేది శీర్షిక. ఈ సినిమాలోని క్యారెక్టర్లను పరిచయం చేస్తూ, అలాగే సినిమా అవుట్ లైన్ కూడా తెలిపే ఒక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. నిర్మాతగా, దర్శకుడిగా బాధ్యతలు వహిస్తూనే శివ కోన ఈ చిత్రంలో డ్యాని పాత్రలో నటించారు. అలాగే అందరికి సుపరిచితుడు అయిన బుల్లితెర నటుడు ఈటీవీ ప్రభాకర్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. అలాగే ఈ చిత్రంలో మిగిలిన క్యారెక్టర్లను కూడా ఈ వీడియోలో పరిచయం చేసారు. నేహా దేశ్ పాండే ఈ చిత్రంలో ఆకాంక్షగా నటించగా, బద్రిగా కునాల్ కౌశల్, క్యాండీగా ప్రాచీ కెథర్, ఈషాగా రమ్య దేష్, ఫరూక్‌గా అభిలాష్ బండారి తదితరులు నటించారు. రీయూనియన్‌తో కలిసిన ఆరుగురు స్నేహితులు రిఫ్రెష్ నెస్ కోసం సరదాగా గడపడానికి ఒక డెస్టినేషన్ (అడవిలో ఒక ప్రాంతానికి) ఎంచుకొని అక్కడికి వెళ్తారు. అక్కడ ఊహించని సంఘటనలు ఎదురౌవుతాయి.

ఆ సంఘటనల నుంచి తమ ప్రాణాలు కాపాడుకోవడానికి వాళ్ళు చేసే పోరాటమే ఈ సినిమా. ఇదొక క్రైమ్ థ్రిల్లర్‌గానే కాకుండా అందమైన లవ్ స్టోరీని కూడా ప్రేక్షకులకు మేకర్స్ చూపించబోతున్నారు.


ప్రభాకర్

మెస్సీ దారెటు?!

- పిఎస్‌జితో ముగిసిన బంధం
- ఆఖరు మ్యాచ్‌లో ఫ్యాన్స్ హేళన



లియోనల్ మెస్సి. ప్రపంచ ఫుట్‌బాల్ సూపర్ స్టార్. మైదానంలో మెస్సి మ్యాజిక్ చూసేందుకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఎదురుచూస్తారు. పారిస్ సెయింట్ జర్మైన్ (పిఎస్‌జి) క్లబ్‌తో రెండేండ్ల బంధానికి తెరదించిన లియోనల్ మెస్సి పట్ల ఆ క్లబ్ అభిమానులు అనుచితంగా ప్రవర్తించారు. శనివారం పిఎస్‌జి తరఫున ఆఖరు మ్యాచ్ ఆడిన మెస్సి దురభిమానుల ఎగతాళి చవిచూసినా.. చిరునవ్వుతో మైదానాన్ని, పిఎస్‌జినీ వీడాడు.

పారిస్ (ఫ్రాన్స్)

లియోనల్ మెస్సి (35) పారిస్ సెయింట్ జర్మైన్ (పిఎస్‌జి)తో ఒప్పందానికి తెరదించాడు. రెండేండ్లు ఫ్రెంచ్ ఫుట్‌బాల్ క్లబ్‌తో కొనసాగుతున్న లియోనల్ మెస్సి.. కాంట్రాక్టును మరో ఏడాది కొనసాగిస్తాడనే అంచనాలు కనిపించాయి. కానీ, గత రెండు నెలల్లో జరిగిన అనూహ్య సంఘటనలతో పిఎస్‌జితో లియోనల్ మెస్సి బంధానికి తెరపడింది. 35 ఏండ్ల లియోనల్ మెస్సి శనివారం ఫ్రెంచ్ లీగ్‌లో పిఎస్‌జి తరఫున ఆఖరు ఆట ఆడాడు. సొంత మైదానంలో శనివారం జరిగిన చివరి మ్యాచ్‌లో క్లర్‌మోంట్ చేతిలో 2-3తో పిఎస్‌జి పరాయం పాలైంది. చివరి మ్యాచ్‌లో గోల్ కోసం ప్రయత్నించినా.. లియోనల్ మెస్సి గోల్ కొట్టలేకపోయాడు.

చిరునవ్వుతోనే..! :

శనివారం నాటి మ్యాచ్ ముందు అనౌన్సర్ లియోనల్ మెస్సి పేరు ప్రకటించగానే పిఎస్‌జి దురభిమానులు పెద్ద ఎత్తున హేళన చేశారు. కాసేపటికి తన ముగ్గురు కుమారులతో కలిసి మైదానంలోకి అడుగుపెట్టిన లియోనల్ మెస్సి చిరునవ్వుతోనే అభిమానులను పలకరించాడు. మ్యాచ్ చివర్లో కిలియన్ ఎంబపె అందించిన పాస్‌ను గోల్ పోస్ట్‌లోకి పంపించటంలో లియోనల్ మెస్సి తడబాటుకు గురయ్యాడు. దీంతో దురభిమానుల ఎగతాళి తారాస్థాయికి చేరుకుంది. ' పిఎస్‌జి క్లబ్, అభిమానులు, పారిస్ నగరానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పిఎస్‌జికి ఆల్ ది బెస్ట్' అని లియోనల్ మెస్సి వీడ్కోలు వ్యాఖ్యలు చేశాడు. పిఎస్‌జి తరఫున రెండు సీజన్లలో 75 మ్యాచులు ఆడిన లియోనల్ మెస్సి.. 32 గోల్స్ కొట్టాడు. 35 గోల్స్‌కు అవకాశాలు సృష్టించాడు. పిఎస్‌జి తరఫున రెండేండ్లలో రెండు ఫ్రెంచ్ లీగ్ టైటిళ్లు, ఓ ఫ్రెంచ్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను మెస్సి ముద్దాడాడు. నిజానికి, ఈ ఏడాది మార్చి వరకు పిఎస్‌జి, మెస్సి బంధం బాగానే కనిపించింది. ' పిఎస్‌జిలో చాలా కంఫర్ట్‌గా ఉన్నాను. తొలి సీజన్‌లో పరిస్థితులకు అలవాటు పడేందుకు కాస్త సమయం పట్టింది. కానీ ఈ సీజన్ భిన్నంగా మొదలైంది. క్లబ్, సిటీతో ఎంతో మెరుగైన బంధం ఏర్పడింది. ఈ సీజన్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నాను' అని మెస్సి ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. కానీ చాంపియన్స్ లీగ్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లో పరాజయం.. సమీకరణాలను మార్చివేసింది.

లియోనల్ మెస్సి రాకతో చాంపియన్స్ లీగ్ టైటిల్ లోటు తీర్చుకోవాలని ఎదురుచూసిన పిఎస్‌జి.. నిష్క్రమణతో నిరాశచెందింది. అర్జెంటీనా తరహాలో రైట్, లెఫ్ట్ వింగ్స్‌లో మెస్సి సరైన సహకారం పిఎస్‌జిలో లభించలేదు. ఇక ఫిఫా ప్రపంచకప్ విజయం అనంతరం లియోనల్ మెస్సి మైదానంలో రిస్క్ తీసుకోవటం లేదని అభిమానులు ఎగతాళి చేయటం మొదలెట్టారు. దీనికి తోడు గత నెలలో రెండు రోజుల పర్యటన నిమిత్తం లియోనల్ మెస్సి కుటుంబంతో కలిసి సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లగా.. పిఎస్‌జి యాజమాన్యం అత్యంత కఠినంగా వ్యవహరించింది. మెస్సిని సస్పెండ్ చేసి, ప్రాక్టీస్ సెషన్‌కు సైతం రావొద్దని ఆదేశించింది. ఈ సంఘటనతో పిఎస్‌జితో మెస్సి బంధం పూర్తిగా చెడింది. అయినా, ఆఖరు మ్యాచ్ అనంతరం చిరునవ్వుతోనే మెస్సి మైదానాన్ని, క్లబ్‌ను వీడాడు.



నెక్స్ ఏంటీ?! :

లియోనల్ మెస్సి పిఎస్‌జితో ఆఖరు మ్యాచ్ ఆడేశాడు. సౌదీ అరేబియా క్లబ్ నుంచి మెస్సి నిరాకరించలేని ఆఫర్ వచ్చినట్టు సమాచారం. క్రిస్టియానో రొనాల్డోకు మించిన కాంట్రాక్టును సౌదీ క్లబ్ మెస్సి ముందుంచినట్టు వార్తలు వస్తున్నాయి. ఇక ప్రీమియర్ లీగ్‌లో చెల్సియా, న్యూక్యాసిల్ యునైటెడ్‌లు మెస్సి కోసం ఆఫర్ సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. సౌదీ క్లబ్ అల్ హిలాల్, ఇంటర్ మియామితో పాటు మెస్సి పాత క్లబ్ బార్సిలోనా ఎఫ్‌సీ సైతం అర్జెంటీనా సూపర్‌స్టార్ కోసం పరితపిస్తున్నట్టు కనిపిస్తుంది. లియోనల్ మెస్సి నుంచి తదుపరి గమ్యంపై ఎటువంటి ప్రకటన రాలేదు. సౌదీ క్లబ్ అల్ హిలాల్‌కు మెస్సి ఆడే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. లేదంటే, మళ్లీ బార్సిలోనా ఎఫ్‌సీతోనే కెరీర్‌ను ముగించేందుకు మెస్సి మొగ్గుచూపిస్తాడేమో చూడాలి.

ఆటలు



వరుణుడు కరుణిస్తేనే..!

- లండన్‌లో అనిశ్చితి వాతావరణం
- ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్

నవతెలంగాణ-లండన్

2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ పోరు కోసం ఇటు భారత జట్టు అభిమానులు, ఇటు ఆస్ట్రేలియా క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జూన్ 7-11న ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు లండన్‌లోని ది ఓవల్ మైదానం వేదికగా నిలువనుంది. అగ్రజట్ల సమరంలో తుది ఫలితంతో పాటు రానున్న అరుదైన రికార్డు కోసం ఇరు జట్ల అభిమానులు ఉత్సుకత చూపిస్తున్నారు. భారత్, ఆస్ట్రేలియాలు ఐసీసీ మూడు ప్రధాన టోర్నీల్లో చాంపియన్లుగా నిలిచాయి. వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్ సహా చాంపియన్స్ ట్రోఫీలను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు ఈ రెండు జట్లను ఊరిస్తున్న ఏకైక ఐసీసీ ట్రోఫీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ గద. ది ఓవల్‌లో ఐసీసీ టెస్టు గద నెగ్గిన జట్టు.. ఐసీసీ నాలుగు టైటిళ్లు నెగ్గిన జట్టుగా చరిత్ర సృష్టించనుంది. అయితే.. ఈ ఉత్సాహంపై వరుణుడు నీళ్లు చల్లే ప్రమాదం లేకపోలేదు. లండన్‌లో అనిశ్చితి వాతావరణం ఇప్పుడు ఇరు జట్ల అభిమానులకు ఫీవర్ తెప్పిస్తోంది!.

సూచనలు క్లియర్! :

సాధారణంగా ఇంగ్లాండ్‌లో వేసవి జూన్ నెలతో ఆరంభం అవుతుంది. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు 18-21 మధ్య నమోదవుతాయి. ఈ వాతావరణంలో స్పిన్నర్లకు మాయ చేసేందుకు మెరుగైన అవకాశం చిక్కుతుంది. జూన్ 7-11న వాతావరణ సూచన ప్రకారం.. నాలుగు రోజులు ఎటువంటి వర్షం సూచనలు లేవు. బుధ, గురు, శుక్ర వారాలు సాధారణ వాతావరణం ఉండనుంది. శనివారం మాత్రం వర్షం కురిసేందుకు అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ చెబుతుంది. ఇక ఆదివారం సైతం ఎటువంటి వర్షం సూచనలు లేవు. ఒకవేళ ఐదు రోజుల ఆటలో వర్షం కారణంగా ఏ రోజు ఆట సాధ్యపడకపోయినా.. జూన్ 12 రిజర్వ్ డేను వాడుకునేందుకు అవకాశం ఉంది. వాతావరణ సూచనల ప్రకారం ఐదు రోజుల ఆటలో ఒక్క రోజు వరుణుడు ఆటంకం కలిగిస్తే పెద్ద ప్రమాదం లేదు. 90 ఓవర్ల ఆట నష్టపోయినా.. రిజర్వ్ డేను ఉపయోగించుకోవచ్చు. కానీ లండన్‌ది అనిశ్చితి వాతావరణం. ముంబయి తరహాలో ఎప్పుడు వర్షం కురుస్తుంది, ఎప్పుడు ఎండ కాస్తుందో చెప్పటం కష్టం! ఇదే అభిమానులను టెన్షన్‌కు గురిచేస్తుంది.

ఓవల్‌లో ప్రాక్టీస్ :

అరుండెల్ క్యాసిల్ క్రికెట్ క్లబ్ నుంచి శనివారం లండన్‌కు చేరుకున్న భారత క్రికెటర్లు.. ఆదివారం ది ఓవల్ మైదానంలో సాధన చేశారు. మేఘావృతమైన ఆహ్లాదకర వాతావరణంలో బ్యాటర్లు, బౌలర్లు ప్రాక్టీస్ చేయటం కనిపించింది.

హాజిల్‌వుడ్ ఔట్

- మైకల్ నెసర్ ఇన్



లండన్ : ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు ముందు ఆసీస్‌కు ఎదురుదెబ్బ. ఐపీఎల్‌లో గాయపడిన జోశ్ హాజిల్‌వుడ్ ఫైనల్ పోరు సమయానికి పూర్తి ఫిట్‌నెస్ సాధించే అవకాశం కనిపించటం లేదు. దీంతో హాజిల్‌వుడ్ స్థానంలో ఆస్ట్రేలియా మైకల్ నెసర్‌ను ఎంపిక చేసింది. తుది జట్టులో చోటు కోసం స్కాట్ బొలాండ్‌తో నెసర్ పోటీపడాల్సి ఉంటుంది. కౌంటీ క్రికెట్‌లో జోరుగా వికెట్ల వేట సాగించిన మైకల్ నెసర్.. విదేశీ గడ్డపై టెస్టు అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో యాషెస్ సిరీస్‌కు జోశ్ హాజిల్‌వుడ్ అందుబాటులో ఉంటాడని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. జూన్ 16న బర్మింగ్‌హామ్ టెస్టుతో యాషెస్ సమరం ఆరంభం కానుంది.

జకో..17వ సారి

- ప్రీ క్వార్టర్స్‌లో సెర్బియా స్టార్
- ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



పారిస్ (ఫ్రాన్స్) : సెర్బియా యోధుడు, మూడో సీడ్ నొవాక్ జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 17వ సారి ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. ఆదివారం జరిగిన మెన్స్ సింగిల్స్ నాల్గో రౌండ్లో నొవాక్ జకోవిచ్ 6-3, 6-2, 6-2తో వరుస సెట్లలో జువాన్ పాబ్లో వారిలాస్ (పెరు)పై అలవోక విజయం సాధించాడు. ఏడు ఏస్‌లతో మెరిసిన జకోవిచ్.. మూడు డబుల్ ఫాల్ట్స్‌కు పాల్పడినా ప్రత్యర్థికి ఒక్క సెట్ కోల్పోలేదు.

టేబుల్ టెన్నిస్ టోర్నీ షురూ



హైదరాబాద్ : జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నీ ఆదివారం ప్రారంభమైంది. మోయినాబాద్‌లోని ఫైర్‌ఫాక్స్ స్పోర్ట్స్ అండ్ రిసార్ట్స్ వేదికగా ఈ టోర్నీ మొదలైంది. తెలంగాణ అమ్మాయి అపర్ణ వెల్లూరి ముందంజ వేసింది. 11-7, 11-6, 9-11, 11-9తో బెంగాల్ అమ్మాయిపై అపర్ణ గెలుపొందింది. ఏపీ అమ్మాయి మానస్వి సీలం సైతం రెండో రౌండ్లో అడుగుపెట్టింది. ఉత్తరప్రదేశ్ అమ్మాయిపై 3-2తో ఐదు సెట్ల మ్యాచ్‌లో గెలుపొంది టోర్నీలో ముందంజ వేసింది. ఆరు రోజుల జాతీయ ర్యాంకింగ్ టోర్నీలో దేశవ్యాప్తంగా 1900 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.